సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018

అబిడ్స్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

అబిడ్స్:	97053 48171
అఫ్జల్‌గంజ్:	97040 97897
నాంపల్లి:	97053 47216
సుల్తాన్‌బజార్:	90101 21388
జియాగూడ:	72071 58183
గన్‌ఫౌండ్రీ:	90005 35830
కలెక్టరేట్:	90005 35830



రెండోరోజు సృజన జాతీయ నృత్యోత్సవాలు



నృత్యోత్సవాల్లో కళాకారుల ప్రదర్శనలు



నాంపల్లి: సృజన జాతీయ నృత్యోత్సవాలు రెండో రోజు కూడా కొనసాగాయి. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కళామందిరంలో బుధవారం సాయంత్రం ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రెండోరోజు గురువారం పలు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. హరి మంగళంపల్లిచే భరతనాట్యం, నితీష్ బృందంచేత గర్బా, మృ ధుల దాంపురిచే సింహనందిని, ఆర్తి గ్రూప్‌చేత లవణి, కిషోర్ గ్రూప్‌చే బాంగ్రా, సుష్మా మహంతిచే గొల్ల కలాపం, బెబోశ్రీ చేత ఒడిస్సీ నృత్యం ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా టీటీడీపీ అధ్యక్షులు ఎల్. రమణ హాజరై కళాకారులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

డ్రైనేజీ పనులు పూర్తయ్యేనా?





అర్థాంతరంగా నిలిచిపోయిన డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనులు

నాంపల్లి: మల్లేపల్లిలో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం పనుల కు గ్రహణం పట్టుకుంది. అభివృద్ధి పేరుతో రోడ్లను త వ్వేశారు. డ్రైనేజీ పైపుల కోసం తవ్విన రోడ్లను పూడ్చ కుండా వదిలేశారు. నిర్మాణం పనులు పూర్తికాక పోవడంతో ఈ వీధుల్లో నడక నరకాన్ని తలపిస్తోంది. వృద్ధులు, పిల్లలు నడవాలంటే గగనమైపోయింది. మల్లేపల్లి డివిజన్ సీతారామ్‌భాగ్‌లో ఈ దుస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం, నాయకుల అలస త్వంతో ఈ పనులకు గ్రహణం పట్టుకుంది. గుత్తేదారు తనకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

పనులకు ఆటంకం ఎవరు?

నెల రోజుల క్రితం సీతారామ్ భాగ్‌లో డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను జీహెచ్‌ఎంసీ చేప ట్టింది. ఇళ్లలోని మురుగునీరు సాఫీగా బయటకు వెళ్లేం దుకు ఇక్కడ డ్రైనేజీ పైపులైన్లు వేశారు. గల్లీ మొత్తం ప నులు చేశారు. తవ్వేసి పైపులైన్లు వేశారు. యుద్ధ ప్రాతి పదికన జరగాల్సిన పనులను ఉన్న పళంగా ఆపేశారు. పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో స్థానికులు లబోదిబో అంటున్నారు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే స్థానిక నివాసితులు భయపడుతున్నారు. రోజూ జీహెచ్‌ఎంసీ అధికారులకు, స్థానిక ప్రజాప్రతి నిధులకు శాపనార్థాలు పెడుతున్నారు. పనులు ప్రారం భించి నిలిపివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులను పూర్తి చేయాల్సిన గుత్తేదారు కనిపించక పోవడంతో స్థానికులు జీహెచ్‌ఎంసీ ఏఈని సంప్ర దించారు. పనుల్లో జాప్యం జరగడానికి గల కారణాలేమిటో చెప్పకుండా చేస్తామంటూ సమాధానం ఇస్తున్నారే తప్ప పనులు త్వరితగతిన పూర్తి కావడానికి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఎంట్రెన్స్ రాసి నేరుగా వి ధుల్లోకి వచ్చిన అతను విధులంటే ఏమిటో తెలియక, స్థా నిక రాజకీయాలపై అవగాహన లేక, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల స్పందన లేక తికమక పడుతున్నట్లు తె లుస్తోంది. విధులపై పట్టు, చాతుర్యంలేని అధికారి అనే అపఖ్యాతిని తెచ్చుకున్నారు. ఈ పనులు ఎందుకు ఆగిపోయాయో స్థానికులకు కూడా అర్థం కావడం లేదు. గుత్తేదారుకు బిల్లుల చెల్లింపులో ఏమైనా ఆలస్యం జరు గుతోందా.? లేక కమీషన్ల కోసం ఎవరైనా ముందుకు సా గనివ్వడం లేదా? అనే మీమాంస ప్రజల్లో నెలకొంది.

ఏ పనిచేసినా నెలలు పట్టాల్సిందే..

నియోజకవర్గంలో జీహెచ్‌ఎంసీ ఏ పనిచేపట్టినా నెలల సమయం పడుతోంది. నాణ్యతా ప్రమాణాల మాటేమో కానీ చిన్న పాటి పనులకు కూడా నాన్చుతున్నారు. ప్ర జలకు విసుగు వచ్చే వరకు పనులను పూర్తి చేయడం లే దు. పనులు జరగడం లేదంటూ, ఈ సమస్య పట్టి పీ డిస్తోందంటూ స్థానికులు జీహెచ్‌ఎంసీ అధికారుల కా ర్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పో యింది. ఫోన్ ద్వారా సమాచారం అడిగి తె లుసుకుందామని ప్రయత్నించినా అందుబాటులోకి రా వడం లేదు. కార్యాలయాలకు వెళ్లినా కనిపించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా బ జార్ ఘాట్‌లో పనిచేసే అసిస్టెంట్ ఇంజినీర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల ప ర్యటన లేకపోవడం, పనులపై సమీక్షలు నిర్వహించ కపోవడం, నాణ్యతా ప్రమాణాల పరిశీలన జరుగక పోవడంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉ న్నతాధికారులు స్పందించి స్థానిక సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది.

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించరు:



సీతారామ్ భాగ్‌లో వేసిన డ్రై నేజీ పైపులైన్ నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఈ పనులు పూర్తి కావాలంటే మరో ప్రభుత్వం రావాల్సిందేనా. స్థా నికులు ఇబ్బందులు పడకుండా పనులు వెంటనే పూర్తి చేయాలని కోరినా అధికారులు స్పందించడం లేదు. పని చేయని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.

వెంకటేష్ , కాంగ్రెస్ నేత

పనులు ఎన్నటికి పూర్తయ్యేనో..?



సీతారామ్‌భాగ్‌లో రెండు నెలలుగా డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పూర్తి చేయడానికి గుత్తే దారులకు, జీహెచ్‌ఎంసీ అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు పట్టడం లేదు. ఇండ్ల ముందు రోడ్డు దయ నీయంగా తయారైంది. నడవాలంటేనే కష్టమైపోయింది. వద్ధులు, పిల్లలు రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా ఉంది. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

దశరథ్, స్థానికుడు

పేదల బస్తీలంటే చులకన:



జీహెచ్‌ఎంసీ అధికారులకు పేదల బస్తీలంటే చాలా చుల కన. పేదలకు ఎంత చేసినా వీరి బతుకులు ఇంతే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఏ పనిచేపట్టినా ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి వెళ్లేటట్టు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వచ్చినా చూద్దాం.. చేద్దామనే విధానంలో పనిచేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఇలాంటి పనులపై శ్రద్ధ కనబరచడం లేదు. బస్తీల్లో పర్యటించిన దాఖలాలు లేవు. ప్రతిష్ట కో సం రాజకీయాల్లోకి వచ్చామంటూ కార్లలోనే తిరుగుతూ తమ పనులను చక్కబెట్టుకుంటున్నారు. అధికారులు సైతం కార్యాలయాలకే పరిమితం అయ్యారు. ఫలితంగా బస్తీల్లో సమస్యలు పేరుకుని పోతున్నాయి.

పూజారీలాల్, టీఆర్‌ఎస్ నేత

న్యూస్ బాక్స్

టీఆర్‌టీ హిందీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

గన్‌ఫౌండ్రీ: ఎన్‌సిటీఈ నిబంధనల పేరిట విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి తెలియజేశారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎన్‌సిటీఈ సెక్షన్ 14,15ల సవరణల ద్వారా దేశవ్యాప్తంగా వివిధ సంస్థల్లో రకరకాల అర్హతల ద్వారా టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసిన అభ్యర్థులను అర్హులుగా అవకాశం కల్పించాలని కేంద్ర మానవ వనరుల శాఖ చట్టం చేసినా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి అధికారికంగా విడుదల చేసినటువంటి ఎన్‌సిటీఈ బిల్ ఆఫ్ 2017ను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. దీని ప్రకారం వివిధ అర్హతలతో దేశవ్యాప్తంగా టీచర్ ట్రైనింగ్ పూర్తిచేసిన అభ్యర్థులందరూ అర్హులవుతారని పేర్కొన్నారు. ఈ బిల్లులోని నిబంధనలపై అవగాహన పెంచుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీఆర్‌టీ హిందీ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ నెల 7న టీఆర్‌టీ దరఖాస్తులు పొడిగించినందున ఈ విషయంలో విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి జోక్యం చేసుకొని హిందీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హిందీ డిగ్రీ కోర్సులను రద్దు చేయడం తగదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల మంది హిందీ పండిట్ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులు అనర్హులవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

దొంగల ముఠా గుట్టురట్టు

సుల్తాన్‌బజార్: వివిధ రాష్ట్రాల్లో రద్దీ ప్రాంతాలే టార్గెట్‌గా ఓ దొంగల ముఠా ప్రయాణికులుగా నటిస్తూ బంగారు ఆభరణాలు, నగదును చోరీలకు పాల్ప డుతున్న ముఠా గుట్టును సుల్తాన్‌బజార్ పోలీసులు రట్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 3.5లక్షల విలువైన బంగారు ఆభరణాలతో పాటు రూ. 25 వేల నగదును స్వాధీనం చేసుకుని ముఠా సభ్యుల్లో ముగ్గురు సభ్యులను రిమాం డ్‌కు తరలించారు. ఈ మేరకు గురువారం సుల్తాన్‌బజార్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ సి. శశిధర్‌రాజు, అదనపు డీసీపీ గోవింద్‌రెడ్డి, సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రావు, డీఐ వంశీకృష్ణారావులతో కలిసి వివరాలు వెల్లడించారు. కర్నూల్ జిల్లా, ఆత్మకూ ర్ మండలం, సిద్దాపురం గ్రామానికి చెందిన బత్తుల భాస్కర్ (25) బుధవా రం కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న అతని సుల్తాన్‌బజార్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అతని గ్యాంగ్ గుట్టుర ట్టయింది. అదే ప్రాంతానికి చెందిన గుంజా గిడ్డన్న(29), అగిరమ్మ(22), రాన్నమ్మ(60), రమణమ్మ(22), దవడగల్ల కోటయ్య(22), లక్ష్మీదేవి(30), నాగలక్ష్మి, గోగుల మల్లి(35)లు కలిసి ముఠాగా ఏర్పడి హైదరాబాద్, కర్నూలు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రయాణికులుగా నటిస్తూ రద్దీగా ఉన్న ప్రాంతాల్లో బస్సులలో ప్రయాణం చేస్తూ ప్రయాణికుల హ్యాండ్ బ్యాగుల్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలను దొంగిలిస్తుంటారు. ఈ ముఠాపై కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో కేసులు నమోదై ఉన్నాయి. సుల్తా న్‌బజార్ పోలీసుస్టేషన్‌లో సైతం బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు రద్దీ ప్రాంతాల్లో నిఘా ముమ్మరం చేసి గుంజా గిడ్డన్న, దండగల కోటయ్య అలియాస్ కోటిలను అరెస్ట్ చేసి తమదైన శైలిలో విచారించడంతో వారు ముఠా చేసే దొంగతనాలపై నోరు విప్పారు. వారిపై కేసు నమోదు చేసి వారిని రెండు నెలల క్రితం రిమాండ్‌కు తరలించారు. వీరు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం బత్తుల భాస్క ర్‌ను అరెస్ట్ చేసి రూ. 3.75 లక్షల విలువైన బంగారు ఆభరణాల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ముఠాలో ముగ్గురిని రిమాండ్ చేయగా, ఆరుగురు పరారీలో ఉన్నారు. సమావేశంలో సుల్తాన్‌బజార్ క్రైం టీమ్ పాల్గొంది.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ శశిధర్‌రాజు, అదనపు డీసీపీ గోవింద్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శివశంకర్, డీఐ వంశీకృష్ణరావు

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు



నాంపల్లి: రాష్ట్ర గవర్నర్ దంపతులను ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఫర్ ఎంఎస్‌ఎంఈ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీ లక్ష్మీవాణి గురువారం కలిశారు. ఇరువురిని రాజ్‌భవన్‌లో కలిసి నూతన సంవత్సరాది శుభాకాంక్షలను తెలియజేశారు.

శుభాకాంక్షలు



మంత్రి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న సంఘం నాయకులు సాయిరెడ్డి

సుల్తాన్‌బజార్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. సాయిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డిని కలిసి పుష్పాగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు ఎల్. రూప్‌సింగ్, సత్యనారాయణ, సంజీవరావు, శంకర్, పురేందర్ ఉన్నారు.



పుష్పగుచ్ఛం అందజేసి సత్కరిస్తున్న సామ్యుయేల్ పాల్

నాంపల్లిలో.. ఆర్టీఏ టీఏ స్టీఓ యూనిట్ నే తలు గురువారం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం. హుస్సేన్, కా ర్యదర్శి ప్రభాకర్‌లను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'గౌడకంఠం'క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్వామిగౌడ్,సిద్ధయ్యగౌడ్

అబిడ్స్: శాసన మండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ గౌడకంఠం మాసపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గురువారం శాసన మండ లి ఆవరణలో గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్,గౌడకంఠం పత్రిక ఎడిటర్ నోముల సిద్ధయ్యగౌడ్, నోముల మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మోదీ పథకాలపై అవగాహన



బంగారు సుధీర్‌కుమార్‌ను సత్కరిస్తున్న శ్రీకాంత్, ముఖేష్

అబిడ్స్: ప్రధాని నరేంద్రమోదీ పథకాలు అర్హులైనవారందరికీ అందించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు బంగారు సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. గతంలో ఏ ప్ర ధాని చేపట్టని విధంగా మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత వందలాది సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గో షామహల్‌లో బంగారు సుధీర్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనం గా జరిగాయి. హిందీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌నాయకులు శ్రీకాంత్, ముఖేష్, కిషన్, రఘు తదితరులు బంగారు సుధీర్‌కుమార్‌ను ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ సంక్షేమ పథకాలపై యువతకు, ప్రజల్లో అవగాహన కలిగేలా వారిని చైతన్యవంతులను చేస్తున్నట్లు తెలిపారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మోడీ సంక్షేమ పథకాలు ప్రజలకు క్లుప్తంగా వివరిస్తున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వ ప్రగతి, అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని ఆయన అన్నారు.

రహదారులను మింగేస్తున్న కబ్జాదారులు



ఇంటి నిర్మాణం చేపట్టి ఇంట్లోకి కలుపుకున్న విద్యుత్ స్తంభం

జియాగూడ: ఇంటి నిర్మాణం పనులు చేపట్టే ముందు అనుమతి పొందకపోగా ప్రభుత్వ రహదారి స్థలాలను ఆక్రమించి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇందులో రోడ్డు మీద ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను సైతం సంబంధించిన స్థలాన్ని కూడా తమ ఇంటిలోకి క లుపుకుంటున్నారు. దీంతో ప్రమాదపుటంచున ఇళ్ల ని ర్మాణాలు చేపట్టినవారు ఉన్నా ఎలాంటి ఆందోళన చెంద డంలేదు. కాగా జీహెచ్ ఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించే సందర్భంలోనే పలుమార్లు సందర్శించి తదుపరి పట్టించుకోవడం మానేస్తారు. దీంతో రహదారిలో ఉన్నటువంటి స్థలాలను సైతం స్వా. దీనం చే సుకొని మూడేసి ఫీట్ల స్థలాన్ని తమ ఇళ్లల్లోకి క లుపుకుంటున్నారు. జియాగూడలోని పలు ప్రాంతాల్లో రహదారులను ఏకంగా స్వాధీనం చేసుకుంటున్నా టౌన్‌ప్లానింగ్ విభాగం పూర్తిగా నిద్రావస్థలో తూగుతోంది. జి యాగూడలోని రంగనాథ్‌నగర్‌లో ఓ ఇంటి నిర్వా సితుడు ఏకంగా విద్యుత్ స్తంభాన్ని, దానికి సంబంధించిన స్థలాన్ని పూర్తిగా తన ఇంటిలోకి కలిపేసుకున్నాడు. నూ తనంగా ఇళ్లు నిర్మించేవారు కనెక్షన్ తీసుకోవాలన్నా ఇ బ్బందే. జీహెచ్ఎంసీ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని బస్తీల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభానికి సంబంధించిన స్థలాన్ని లోపలికి తీసుకుని వా రు ఆ ప్రాంతాల్లో బాల్కనీలు నిర్మించుకుంటున్నారు. సంబంధిత జీహెచ్ఎంసీ ఇప్పటికై నా కళ్లు తెరిచి రహదారులను కబ్జాచేసి అరుగులు, కట్టలు నిర్మిస్తున్న ప్రాంతాలను వెంటనే కూల్చివేయడంతో పాటు విద్యుత్ స్తంభాల స్థలాలను స్వాధీన పరుచుకొని ఇళ్ల నిర్మాణాలు కొనసాగిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు బస్తీలవాసులు కోరుతున్నారు.

రేపు వడ్డెర్ల లక్ష్యసాధన కార్యాలయం ప్రారంభం



మాట్లాడుతున్న బొంత శ్రీనివాస్

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర వడ్డెర్ల లక్ష్యసాధన రాష్ట్ర కార్యాలయం ఈ నెల 6న ప్రారంభం కానుంది. బషీ ర్‌బాగ్‌లోని గుప్తా ఎస్టేట్‌లో ఈ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంత శ్రీనివాస్ తెలి పారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఎంపీ కె. ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ వడ్డెర్ల లక్ష్యసాధన కన్వీనర్ జె. రాములు హాజరవుతున్నట్లు వివరించారు.

'మాలిక్'కు హైరేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్



రికార్డ్‌ను అందజేస్తున్న పల్లె సుమన్

నాంపల్లి: శామీర్‌పేట మాలిక్ స్కూల్‌లో కీర్తి ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన షూ తొడిగే పోటీల్లో ఏకకాలంలో(2 నిమిషాలు) 300 మంది విద్యార్థులు షూ తొడిగినందుకు హైరేంజ్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ అవార్డు వరించింది. హైరేంజ్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ సీఈఓ పల్లె సుమన్ చేతుల మీదుగా మాలిక్ స్కూల్ ప్రిన్సిపల్ మాలిక్‌కు రికార్డ్‌ను అందజేశారు. కీర్తి ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లిమ్మా బిందు, సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ పాల్గొన్నారు.

శబరిమలకు నిత్యావసర సరుకుల లారీ



రూ.50 వేల చెక్కును అందజేస్తున్న తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అడ్వైజర్ దేవర రాజేశ్వర్

అఫ్జల్‌గంజ్: భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితికి చెందిన నిత్యావసర సరు కుల లారీని గురువారం సేవా సమితి నిర్వాహకులు శబరిమలైకు తర లించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన లక్షలాది మంది అయ్యప్ప భక్తులు, స్వాములు యేటా శబరిమలైకు తరలివెళ్తున్నారు. వీరికి అన్నదాన ఏర్పాటు కోసం హైదరాబాద్‌కు చెందిన అయ్యప్ప సేవా సమితి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం రెండు లారీల నిత్యావసర సరుకులను పంపిస్తున్నారు. కాలికెట్టి ఆశ్రమం(పెద్దపాదం) వద్ద ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 9 ఏళ్లుగా నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ల క్షలాది మంది అయ్యప్ప భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వీక రిస్తున్నారు. ఈ సంవత్సరం సైతం ఈ నెల 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు 8 రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, సెక్రెటరీ శెనిశెట్టి వెంకటేష్‌గుప్తా, కోశాధికారి దేవతా ఓంకార్‌గుప్తాలు పాల్గొన్నారు.

బాస్ అనాధాశ్రమానికి చేయూత...

న్యూ ఉస్మాన్‌గంజ్‌లో కొనసాగుతున్న బాస్ అనాధాశ్రమానికి తెలంగాణ చాం బర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అడ్వైజర్, రాష్ట్ర కురుమ సంఘం ట్రస్ట్ బోర్డ్ వైస్ చైర్మన్ దేవర రాజేశ్వర్ చేయూతను అందించారు. ఆశ్రమంలోని 22 మంది పేద అనాద విద్యార్థుల కోసం విద్య, భోజనం, వసతి సౌకర్యాల కల్పన కోసం తనవంతుగా రూ.50వేల నగదును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయినవారిని బాస్ అనాథాశ్రమం చేరదీయడం అభినందనీయమన్నారు. సొంత పిల్లలనే పట్టించుకోని నేటిరోజుల్లో అనాధాశ్రమ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ 22 మంది విద్యార్థులను చేరదీసి వారికి అన్నీ తానై ఉండి పోషించడం హర్షించదగ్గవిషయమన్నారు. ఈ సందర్భంగా దేవర రాజేశ్వర్‌ను క్యాతం రాధాకృష్ణ సన్మానించారు. అలాగే పవన్ ఆయిల్ ఇండస్ట్రీస్ యజమాని పవన్‌కు కూడా శాలువాతో సన్మానించారు.

సందడిగా నుమాయిష్



గన్‌ఫౌండ్రీ: ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహిస్తున్న 78వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) సందర్శకులతో సందడిగా కొనసాగుతోంది. గురువారం పలు ఎమ్యూజ్‌మెంట్, గృహోపకరణ స్టాల్స్, తిను బండారాల స్టాల్స్ వంటివి ప్రారంభం కావడంతో సందర్శకుల సంఖ్య పెరిగింది. దాదాపు 7వేల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. మరో రెండు మూడు రోజుల్లో మరిన్ని స్టాల్స్ అందుబాటులోకి రానున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6

అంబర్‌పేట

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

అంబర్‌పేట: 97053 47217
నల్లకుంట: 97053 47211
కాచిగూడ: 90102 21211



'దుర్గాబాయి' సేవలు స్ఫూర్తిదాయకం

అంబర్‌పేట: దుర్గాబాయి దేశ్‌ముఖ్ దేశానికి చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని డీడీ కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహం ఏర్పాటుకు గురువారం శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ కె.పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలు చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ పేరిట ఉన్న ఈ కాలనీ అంబర్‌పేట నియోజకవర్గానికి ఆదర్శంగా ఉంటుందన్నారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో గౌరవం అని ఆయన అభిప్రాయపడ్డారు. దుర్గాబాయ్ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు నేటికీ పేదలకు అందుబాటులో ఉన్నాయన్నా రు. కాలనీలో మెరుగైన వసతులకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కెప్టెన్ లక్ష్మీకాంతరెడ్డి, సలహాదారు జీవీ నారాయణ రాజు, ప్రధా న కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, సంయుక్త కార్యదర్శి పి.గోవర్ధన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడు వీణా డిగ్గీకర్, కె.సుభాష్ రెడ్డి, టి. పాండు, రంగయ్య, జగదీశ్వర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, చల్మారెడ్డి, బీజేపీ నాయకులు చుక్కా జగన్, సి.కృష్ణ గౌడ్, బాల్‌రాజు, నీలకంఠం రాజు, అచ్చిని రమేష్, మల్లారెడ్డి, రఘునందన్, శివారావు, ఆంజనేయులు, దత్తు, ఎన్.గిరి, దత్తు, గోవింద్ అర్జున్, మిర్యాల శ్రీను తదితరులు ఉన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఆకాశ వీధిలో పతంగుల కళ

- సంక్రాంతి సందర్భంగా జోరుగా పతంగుల విక్రయాలు
- వివిధ రూపాల్లో ఆలరిస్తున్న గాలిపటాలు

కాచిగూడ: నగరానికి సంక్రాంతి కళ వచ్చేసింది... పండక్కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే పతంగులు ఆకాశంలో అపుడే విహరిస్తున్నాయి. గాలిపటాన్ని ఎగురవేయడం ఒక కళ అయితే... అందులో నైపుణ్యత కూడా అవసరం... రంధ్రాలు చేయడం నుంచి ఎగురవేయడం... 'మాంజా' ధారంతో ఢీ కొట్టడం... ఇవన్నీ పిల్లలకే కాదండోయ్... పెద్దలకు కూడా సరదానే.. ప్రస్తుతం నగరంలో ఎక్కడ చూసినా పక్షులకు బదులు గాలిపటాలే ఆకాశంలో దర్శనమిస్తున్నాయి. పిల్లలు, యువతీ యువకులు, పెద్దలు వీటిని ఎగురవేయడంలో నిమగ్నమవుతున్నారు.

మార్కెట్లో కొలువుదీరిన పతంగులు..

రంగు రంగులతో ఆకర్షణీయమైన గాలిపటాలు మార్కెట్‌లో కొలువుదీరాయి. అంబర్‌పేట నియోజకవర్గంలోని చెప్పల్‌బజార్, లింగంపల్లి, నింబోలిఅడ్డ, శాస్త్రీనగర్, రత్నానగర్, గోల్నాక చౌరస్తా, పటేల్‌నగర్, ఆలీకేఫ్, తిలక్‌నగర్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, కాచిగూడ, బర్కత్‌పుర తదితర ప్రాంతాల్లో రంగురంగుల విభిన్నమైన రీతిలో ఉన్న పతంగులను విక్రయానికి ఉంచారు. ధారం, మాంజా, అలాగే చర్కా వంటి సామగ్రిని కూడా విక్రయానికి ఉంచారు.



మార్కెట్‌లో అమ్ముతున్న వివిధ రకాల పతంగులు



రాకెట్, స్పైడర్‌మ్యాన్, బాహుబలి, చోటాభీమ్, డోరమన్, పులి, సినిమా నటులు, క్రికెట్, టెన్నిస్ క్రీడాకారులు, పలువురి సెలబ్రిటీల ఫొటోలతో రూపొందించిన పతంగులు పిల్లలను అమితంగా ఆకర్షిస్తున్నాయి.

పెరిగిన ధరలు...

గతేడాది కన్నా ఈ సారి పతంగులు, మాంజాల ధరలు పెరిగినా కొనుగోళ్లు తగ్గలేదు. గాలిపటానికి ధారమే (మాంజా) ఆధారం, మరో గాలిపటంతో పోటీ పడాలంటే మాంజా అవసరం. 300 మీటర్లు ఉండే గుజరాత్, హైద రాబాద్, బరేలీ, అహ్మదాబాద్ మాంజా రూ. 50కు లభిస్తోంది. నాణ్యతను బట్టి ఎక్కువ ధరకు లభించేవి కూడా ఉన్నాయి. ఇవి ఉత్తరప్రదేశ్, గుజరాత్, బరోడా, జైపూర్, కాన్పూర్, ముంబై, ఢిల్లీ, నుంచి దిగుమతి చేసుకుంటామని లింగంపల్లిలోని శ్రీ గణేష్ కైట్ సెంటర్ యజమాని ఎస్.గణేష్‌కుమార్ (గన్నీ బాయ్) తెలిపారు. 35సంవత్సరాల నుంచి ఈ వ్యాపారం చేస్తున్నామనన్నారు. ధారం చుట్టేందుకు ఉపయోగించే చర్కాలు కూడా తక్కువ ధరకే లభిస్తున్నాయి. ఒక్కో గాలిపటం రూ.20ల నుంచి మొదలుకుని రూ.200 వరకు లభిస్తున్నాయి. ఒక ఇంచు గాలి పటాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

ఈ జాగ్రత్తలు అవసరం...

- పతంగులు ఎగుర వేసేముందు వాటికి కట్టే మాంజా చైనా మాంజా కాకుండా క్వాలిటీవి వాడాలి.
- పార్కులు, మైదానాలు, ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగురవేయాలి
- మాంజా ధారాలు సున్నితంగా ఉండి చేయి తెగే ప్రమాదం ఉంది కాబట్టి చేతికి గ్లౌజులు తొడుక్కోడవాలి.
- చిన్న పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు వారిని పెద్దలు ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన సూచనలు చేయాలి
- అపార్టుమెంట్ గోడలు, ఇళ్లపై గోడలు, పిట్టగోడలు లేని మిద్దెలపై గాలిపటాలు ఎగురవేయడం ప్రమాదకరం.
- విద్యుత్ తీగలకు దగ్గరగా పతంగులు ఎగురవేయరాదు. విద్యుత్ తీగలకు తాకిన పతంగులను కర్రలు, సీకులతో తీయడం అత్యంత ప్రమాదకరం.

న్యూస్ బాక్స్

కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: డాటా ప్రో సంస్థ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీఎస్టీ కోర్సుతో పాటు కొత్తగా మరో రెండు కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నియోకర్సర్ ప్రాజెక్ట్ మేనేజర్ రానా ప్రతాప్ తెలిపారు. డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ఫీల్డ్ టెక్నీషియన్, కంప్యూటింగ్ పెరిఫెరల్‌పై ఉచిత శిక్షణ ఈనెల మొదటి వారంలో ప్రారంభం అవుతుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 94948 60022, 94948 67070 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆదర్శ డివిజన్‌గా గోల్నాక...

కాచిగూడ: గోల్నాక డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు చేస్తున్న ప్రయత్నాలకు అధికారులు, వార్డు సభ్యులు, ప్రజలు సహకరించాలని కార్పొరేటర్ కాలేరు పద్మ కోరారు. గురువారం గోల్నాక వార్డు కమిటీ సమావేశం నెహ్రూనగర్‌లోని వార్డు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ముఖ్యంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కృష్ణానగర్‌లో గార్బేజీ కాంపోస్టింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్ 16 అంబర్‌పేట డీఎంసీ బాలయ్య, ఏఎంఓహెచ్ డాక్టర్ హేమలత, మాజీ కార్పొరేటర్ కాలేరు వెంకటేశ్, వార్డు కార్యదర్శి ప్రేరణ, వార్డు సభ్యులు డోర్నాల భరత్‌రాజ్ పాల్గొన్నారు.

బెయిల్ నిరాకరణపై హర్షం

నల్లకుంట: లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో గజల్ శ్రీనివాస్‌కు కోర్టు బెయిల్ నిరాకరించడంపై ఆనంద లహరి సాంస్కృతిక సంస్థ కన్వీనర్, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మల్లం రమేశ్ గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితుడి నుంచి బాధితురాలికి ప్రాణహాని ఉందని ప్రభుత్వం, పోలీసులు స్పందించి ఆమెకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

డివిజన్ అభివృద్ధికి తోడ్పాటు అందించండి

అంబర్‌పేట: అంబర్‌పేట డివిజన్‌లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు తోడ్పాటు అందించాలని కార్పొరేట ర్ పులిజగన్ నగర మేయర్ బొంతు రామ్మోహన్‌ను కోరారు. కార్పొరేటర్ గురువారం మేయర్‌ను కలిసి డివిజన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించారు. అలీకేఫ్ చౌరస్తా వద్ద సీసీరోడ్డు, ప్రేమ్‌నగర్, న్యూపటేల్‌నగర్, అహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేయర్ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



మేయర్‌ను కలిసిన కార్పొరేటర్ పులి జగన్

జీహెచ్‌ఎంసీలో ఉద్యోగాల పేరిట టోకరా..

కాచిగూడ: జీహెచ్‌ఎసీలో ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి పలువురి వద్ద డబ్బు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ఓ వ్యక్తిపై కాచిగూడ ఠాణాలో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ కథనం ప్రకారం.. గోల్నాక నివాసి శివ ఉద్యోగాలు ఇప్పిస్తానని గడ్డం హరీష్ వద్ద రూ.25 వేలు, రాకేష్ వద్ద రూ.60 వేలు, సందీప్ వద్ద రూ.1.20 లక్షలు, అక్షయ్ వద్ద రూ.40 వేలు, అఖిలేష్ వద్ద రూ.60 వేలు వసూలు చేశాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకుండా శివ తప్పించుకు తిరుగుతున్నాడు. ఇళ్లు ఖాళీ చేసి గోల్నాక నుంచి వెళ్లిపోయాడు. దీంతో మోసపోయామని గ్రహించిన గడ్డం హరీష్ గురువారం కాచిగూడ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత

అంబర్‌పేట: పారిశుధ్యంపై ప్రతి పౌరుడు బాధ్యతతో ఉండాలని గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మ సూచించారు. గురువారం డివిజన్‌లోని జిందా తిలస్మాత్ రోడ్డులో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా చెత్త కుండీ వద్ద పరిసరాలను శుభ్రం చేసి అక్కడ ముగ్గులు వేయించారు. స్థానికులకు అవగాహన కలగడానికి పారిశుధ్య కార్మికులతో ఆమె అక్కడే చెస్ ఆడారు. పలువురు వార్డుకమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



చెత్త కుండీ వద్ద చెస్ ఆడుతున్న కార్పొరేటర్ కాలేరు పద్మ

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా అచ్చిని రమేష్

అంబర్‌పేట: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బాగ్‌అంబర్‌పేటకు చెందిన సీనియర్ నాయకుడు అచ్చిని రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ శాసనసభాపక్ష నాయకుడు కిషన్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నట్లు రమేష్ గురువారం తెలిపారు. గతంలో తాను డివిజన్ అధ్యక్షుడిగా, నగర కార్యవర్గ సభ్యుడిగా, వార్డుకమిటీ సభ్యుడిగా పలు పదవులు నిర్వహించానన్నారు. కౌన్సిల్ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, నగర అధ్యక్షుడు సి.రాంచందర్‌రావు, నగర మాజీ అధ్యక్షుడు బి.వెంకట్‌రెడ్డిలకు రమేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



నియామకపత్రం అందుకుంటున్న అచ్చిని రమేష్

‘స్వచ్ఛ సర్వేక్షణ్’పై వినూత్న అవగాహన





కార్టూన్ బొమ్మలతో ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ వాల్ రైటింగ్స్

కాచిగూడ: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తడి పొడి చెత్తను వేరుచేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై పిల్లల్లో అవగాహన కల్పించేందుకు కాచిగూడ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో వినూత్న రీతిలో కార్టూన్ బొమ్మలతో ఏర్పాటు చేసిన వాల్ రైటింగ్స్ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గురువారం కాచిగూడలో కార్టూన్ బొమ్మలు డోరామన్, నోబిత, టామ్ అండ్ జెర్రీ ఫొటోలతో ఏర్పాటు చేసిన వాల్ రైటింగ్స్ వద్ద స్కూల్ పిల్లలు, దారిన వెళ్లేవారు ఆగి చూసి గోడపై స్వచ్ఛ సర్వేక్షణపై రాసిన రాతలను చదువుతూ అవగాహన పెంపొందించుకున్నారు. టీవీల్లో చూసే కార్టున్ బొమ్మలు వేస్తే పిల్లలను ఆకర్షించవచ్చనే ఆలోచనలో నగరంలోనే తొలి సారిగా కాచిగూడ డివిజన్‌లో వాల్‌రైటింగ్స్ చేపట్టినట్లు కార్పొరేటర్ ఎక్కాల చైతన్య తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంఓహెచ్ హేమలత, కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం సుమన్ నాయక్, టీఆర్ఎస్ నేతలు ఎక్కాల కన్నా, శేషు, కిట్టు, చంద్రకళ, సంధ్య, జాస్మిత్ పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బుల దొంగల అరెస్ట్

కాచిగూడ: విద్యుత్ స్తంభాలకు అమర్చే ఎల్ఈడీ బల్బులను దొంగిలించిన ఇద్దరు యువకులను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. డీఐ ఆర్.శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం... అంబర్‌పేట పటేల్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ షాయాజ్ ఆలీఖాన్ (22), బాపూనగర్‌కు చెందిన వంటమనిషి బత్తి శంకర్ (26), నెహ్రూనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భద్రపర్చిన నాలుగు ఎల్ఈడీ బల్బులను చోరీ చేశారు. ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ మన్సూర్ అహ్మద్ ఫిర్యాదు మేరకు డీఎస్సై శ్రీను కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గురువారం షాయాజ్ ఆలీఖాన్, బత్తి శంకర్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.17 వేల విలువ చేసే నాలుగు ఎల్ఈడీ బల్బులను స్వాధీనం చేసుకున్నారు.

జర్నలిస్టు శ్రీనివాస్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు సోమయ్య తదితరులు

కాచిగూడ: మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ ‘సాక్షి’ విలేకరి కె.శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. గురువారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, శంభాజీ తదితరులు శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ఉన్న శ్రీనివాస్ గుండెపోటుతో చనిపోవడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి

నల్లకుంట: డివిన్‌లోని అన్ని బస్తీల్లోనూ ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి అక్కడ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తున్నట్టు నల్లకుంట కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి చెప్పారు. జీహెచ్ఎంసీ నుంచి మంజూరు చేయించిన రూ.19 లక్షలతో డివిజన్‌లోని గాంధీనగర్ (లంక బస్తీ)లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను బస్తీ వాసులతో కలిసి ఆమె గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... యుద్ధ ప్రాతిపదిక పనులు పూర్తి చేయించి త్వరలోనే కమ్యూనిటీ హాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గరిగంటి రమేశ్, వార్డు కమిటీ సభ్యుడు కె.శ్యామ్, లంక బస్తీ అధ్యక్షుడు బాబు, కిట్టు, శ్రీను, లత, లక్ష్మి, గాయత్రి, లావణ్య, అమీష్, ఇందిర, కాశమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఏటీఎం కేంద్రాల ప్రారంభం



తాగునీటి ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్

అంబర్‌పేట: డివిజన్‌లో పేదలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి తనవంతు చర్యలు తీసుకుంటున్నట్లు గోల్నాక డివిజన్ కార్పొరేటర్ కాలేరు పద్మ అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్‌లోని ఐదు ప్రాంతా ల్లో తాగునీటి ఏటీఎం కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని గురువారం కార్పొరేటర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ కేంద్రాలు పేదల సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ కాలేరు వెంకటేశ్, నీటి ఏటీఎం ఏర్పాటు సంస్థ ప్రతినిధులు జయరాజ్ రెడ్డి, మనోహార్, స్థానిక నాయకులు భరద్వాజ్, నరేష్, జనార్దన్, ఉమాదేవి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, పల్లవి, లక్ష్మి, ఆర్‌కే బాబు, లింగంగౌడ్, బుచ్చిరెడ్డి, దడిగె జగన్ యాదవ్, వెంకులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్స్‌లో సత్తా చాటాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

అంబర్‌పేట: రాబోయే ఒలింపిక్స్ పోటీలే లక్ష్యంగా క్రీడాకారులు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం బాగ్‌అంబర్‌పేటలో నేషనల్ యువ కో ఆపరేటీవ్ సొసైటీ (ఎన్‌వైసీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 9న సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రన్నింగ్ కాంపిటేషన్ ‘జర్నీఫర్ గ్లోరీ వాల్’ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఒలంపిక్స్ కోసం క్రీడాకారులను సిద్ధం చేయడం కోసం దేశవ్యాప్తంగా ఆయా క్రీడల్లో శిక్షణ ఇస్తున్న ఎన్‌వైసీఎస్ సేవలు అభినందనీయమన్నారు. ఎన్‌వైసీఎస్ నేషనల్ కో ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ కొండేరు రాకేష్ మాట్లాడుతూ... ఈ నెల 9న సరూర్‌నగర్ మైదానంలో నిర్వహిస్తున్న పోటీల్లో 11 నుంచి 17 ఏళ్ల మధ్య బాలబాలికలకు రన్నింగ్‌లో ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారికి దేశ, విదేశాల్లో నైపుణ్య శిక్షణ ఇప్పించి ఒలింపిక్స్ పోటీలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో గౌతమ్‌రావు, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులు రాజ్యాధికారం అందుకోవాలి: పీఎస్‌పీ



ప్రజాస్వరాజ్ పార్టీలో చేరిన విద్యార్థులతో గోపాలకృష్ణ

నల్లకుంట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బహుజనులు రాజ్యాధికారాన్ని అందుకోవాలని ప్రజాస్వరాజ్ పార్టీ (పీఎస్‌పీ) జాతీయ అధ్యక్షుడు కస్తూరి గోపాల కృష్ణ అన్నారు. తెలంగాణలో 7 శాతం జనాభా మాత్రమే ఉన్న అగ్రవర్ణాలకు 119 అసెంబ్లీ స్థానాల్లో 69 ఎమ్మెల్యేలు ఉంటం ఎక్కడి న్యాయమని, ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. గురువారం నల్లకుంట తిలక్‌నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పీఎస్పీ సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెల సుభాష్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)కి చెందిన విద్యార్థి సంఘాల నేతలు వై.మణికుమార్, నరేష్, క్రాంతి, సతీష్, సుమన్, శివ, శ్రీనివాస్, సంతోష్, మనోజ్, సంపత్, శివ, సందీప్, ఆనంద్, లక్ష్మణ్, సుజిత్, నాగరాజు, హాస్య, కర్ణాకర్, శ్యాంసుందర్ ప్రజాస్వరాజ్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు గోపాలకృష్ణ విద్యార్థి సంఘాల నేతలకు కండువాలు కప్పి పీఎస్పీలో చేర్చుకుని మాట్లాడారు.

పార్టీ అభివృద్ధికి నాయకులు పాటుపడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

అంబర్‌పేట: బీజేపీలో బాధ్యతలు తీసుకున్న ప్రతి నాయకుడు శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సూచించారు. డివిజన్‌లోని ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటానన్నారు. గురువారం రాత్రి డివిజన్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో పార్టీ డివిజన్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీతో పాటు ఇతర అనుబంధ విభాగాల నాయకులు సైతం పోలింగ్ బూత్‌ల వారీగా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలోబీజేపీ డివిజన్ అధ్యక్షుడు చుక్కా జగన్, నాయకులు సి.నర్సింగ్‌రావు, సి.కృష్ణగౌడ్, ఎన్.గౌతమ్‌రావు, పి.గోవర్ధన్‌రెడ్డి, నీల కంఠం రాజు, పద్మా వెంకట్‌రెడ్డి, కన్నె రమేష్‌యాదవ్, సల్లా నరేందర్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సాక్షి హైదరాబాద్ 6
శుక్రవారం | జనవరి | 5 | 2018
చార్మినార్



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
చార్మినార్: 97053 48168
చాంద్రాయణగుట్ట: 95055 07579
బహదూర్‌పురా: 95336 34927
యాకుత్‌పురా: 94415 10402
దూద్‌బౌలి: 94409 69183
శాలిబండ: 90002 62795
డబీర్‌పురా: 92930 57491
సంతోష్‌నగర్: 97006 37617

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

లబ్ధిదారులకు రూ.2.09 కోట్ల చెక్కుల పంపిణీ

దూద్‌బౌలి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బహదూర్‌పురా ఎమ్మెల్యే మోజం అలీ ఖాన్ అన్నారు. గురువారం నవాబ్‌సాబ్‌కుంటలో జరిగిన కార్యక్రమంలో ఆయన షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకంలోని 344 మంది లబ్ధిదారులకు రూ.2,09,11,936 ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాతబస్తీలోని అర్హులైన పేద ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, వితంతువు, వృద్ధాప్య, ఒంటరి మహిళ, వికలాంగుల, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్‌లోని సబ్సిడీకి చెందిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలో పాతబస్తీలోని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వారికి ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హుస్సేనీ పాషా, బహదూర్‌పురా మండల డిప్యూటీ తహసీల్దార్ చాంద్, వీఆర్‌ఓలు విజయ్, చంద్రయ్య, చిరంజీవి పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న బహదూర్‌పురా ఎమ్మెల్యే మోజం అలీ ఖాన్

రూటే సపరేటు

- బస్టాపుల్లో ఆగని బస్సులు
- ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

చార్మినార్: పాతబస్తీలోని ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ బస్సు డ్రైవర్ల తీరు మారడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. చాలా ప్రాంతాల్లోని బస్టాపుల వద్ద ఆర్టీసీ బస్సులను నిలుపకుండా వెనుకాముందు రోడ్లపై నిలిపివేస్తుండటంతో ఇతర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ట్రాఫిక్ పోలీసులు పాతబస్తీలోని కీలకమైన అన్ని ప్రాంతాల్లో బస్సు బేలను ఏర్పాటు చేసినప్పటికీ..కొంతమంది ఆర్టీసీ డ్రైవర్లు పట్టించుకోవడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. చార్మినార్ బస్ టెర్మినల్ దగ్గరలోని మొఘల్‌పురా పోలీసు ఔట్‌పోస్టు ప్రధాన రోడ్డులో బస్సు బేను ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ బస్సులను నిలుపడం లేదు. ఈ బస్టాపులో పూర్తిగా ఆటోలే తిష్ట వేస్తున్నాయి. శాలిబండ చౌరస్తా, అలియాబాద్ చౌరస్తా, షంషీర్‌గంజ్, సంతోష్‌నగర్, ఐ.ఎస్.సదన్, మిధాని చౌరస్తా, దారుషిఫా చౌరస్తా, పురానిహవేలి చౌరస్తా, పురానాపూల్, బహదూర్‌పురా తదితర ప్రధాన ఆర్టీసీ బస్టాపుల్లో ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను నిలుపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

బస్టాపులకు దూరంగా...

బస్టాపులకు దూరంగా బస్సులను నిలిపివేస్తుండటంతో అప్పుడప్పుడు అక్కడక్కడ స్వల్ప ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఆర్టీసీ డ్రైవర్లను ఇదేమని ప్రశ్నిస్తే..ఆటో డ్రైవర్లు ఆయా బస్టాపుల్లో తమ ఆటోలను పార్కింగ్ చేస్తుండటంతో తాము గత్యంతరం లేని పరిస్థితుల్లో బస్సులను బస్టాపులకు దూరంగా ఆపాల్సిన వస్తుందంటున్నారు. అక్రమంగా ఆర్టీసీ బస్టాపులను ఆటోస్టాండ్‌లుగా మార్చిన ఆటోడ్రైవర్లపై సంబంధిత ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డ్రైవర్లు కోరుతున్నారు.

ఆటో స్టాండ్‌లు లేకపోవడమే..

పాతబస్తీలోని చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట తదితర నియోజకవర్గాల్లోని ప్రధాన రోడ్లలో అవసరం మేరకు ఆటో స్టాండ్‌లు అందుబాటులో లేకపోవడంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో సంబంధిత ట్రాఫిక్ పోలీసులు జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కొన్ని ప్రాంతాలను ఆటో స్టాండ్‌ల కోసం గుర్తించి కేటాయించారు. అయితే ఈ ఆటోస్టాండ్‌లు ప్రయాణికులకు అనుకూలంగా లేకపోవడంతో ప్రయాణికులతో పాటు ఆటోడ్రైవర్లు గతంలో కేటాయించిన ఆటోస్టాండ్‌లను వినియోగించుకోలేకపోతున్నారు. దీంతో రద్దీ ఎక్కువగా ఉండే ఆర్టీసీ బస్టాండ్‌లను ఆశ్రయిస్తున్నారు. ప్రయాణికులు అందుబాటులో దొరుకుతున్నందున ఆటోడ్రైవర్లు తమ ఆటోలతో ఆర్టీసీ బస్టాండ్‌ల వద్ద తిష్ట వేస్తున్నారు. గిరాకీ కావాలంటే ఆర్టీసీ బస్టాండ్‌లే మేలంటూ భావిస్తున్న కొంతమంది ఆటో డ్రైవర్లు గత్యంతరం లేని పరిస్థితుల్లో రద్దీ గల ఆర్టీసీ బస్టాండ్‌లను ఆశ్రయిస్తున్నారు.



ఆర్టీసీ బస్సు, ఆటోరిక్షా ఒకే చోట నిలపడంతో ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు

బస్టాపుల్లో ఆపాలి



ఆర్టీసీ బస్సులను తప్పనిసరిగా ఆర్టీసీ బస్టాండ్‌ల్లోనే ఆపాలి. బస్టాపులకు దూరంగా నిలిపితే మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పుడప్పుడు చిన్న చిన్న ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిర్దేశించిన స్థలాల్లోనే బస్సులను ఆపితే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి.

– ప్రవీణ్ కుమార్, వ్యాపారి

పర్యవేక్షణ అవసరం



ఉదయం, సాయంత్రం వేళల్లో కాలేజీలు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు, ఆటోరిక్షాలు సమస్యలుగా మారుతున్నాయి. బస్టాండుల్లోనే ఆటోరిక్షాలను నిలిపివేస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయి. కాలేజీకి వెళ్లే సమయంలో ఆర్టీసీ బస్సుల పక్కనే ఆటోరిక్షాలను నిలిపివేస్తుండటంతో అసౌకర్యాలకు గురవుతున్నాం. ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది తప్పనిసరిగా పర్యవేక్షణ చేస్తే సమస్యలు ఉత్పన్నం కావు.

– సీహెచ్. సాయిరాం గౌడ్, బీటెక్ విద్యార్థి

న్యూస్ బాక్స్

నేడు బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం ప్రారంభం

యాకుత్‌పురా: ఈ నెల 5న జీహెచ్‌ఎంసీ దక్షిణ మండలం సర్కిల్ 6 పరిధిలోని ముసారాంబాగ్ డివిజన్ సిరిపురం కాలనీలో నూతనంగా నిర్మించిన బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంను మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారని జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డిల పర్యవేక్షణలో ఉదయం 10.15 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, పశుసంవర్ధక శాఖ తలసాని, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావులు గౌరవ అతిథులుగా, ప్రత్యేక ఆహ్వానితులుగా రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు, ఎం.ఎ.ఖాన్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, ముసారాంబాగ్ కార్పొరేటర్ సునరీతా రెడ్డిలు పాల్గొంటారన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చాంద్రాయణగుట్ట: సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని లలితాబాగ్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ అలీ ఆజం షరీఫ్ అన్నారు. లలితాబాగ్ డివిజన్‌లోని కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు గురువారం ఆయన చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..లలితాబాగ్ డివిజన్‌లో పేద ప్రజలే అధిక సంఖ్యలో నివాసం ఉంటున్నారన్నారు. డివిజన్ నుంచి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా రెవెన్యూ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బండ్లగూడ మండల స్పెషల్ ఆర్.ఐ సాయి కిరణ్, వార్డు కమిటీ సభ్యులు విజయలక్ష్మి అశోక్ కుమార్, అక్రం, ఏరియా కమిటీ సభ్యుడు కలీం, నాయకులు గజ్జల జంగయ్య, కొండల్‌రెడ్డి, విక్రంరెడ్డి, ధీరజ్ పాల్గొన్నారు.

సోనియా, రాహుల్ దిష్టిబొమ్మలు దహనం



దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు

చార్మినార్: ముస్లిం మైనార్టీ మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ట్రిపుల్ తలాక్ బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం సరైంది కాదని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది మహ్మద్ కవి అబ్బాసీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గురువారం రాజ్యసభలో ట్రిపుల్ తలాక్ బిల్లును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఎంపీ సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ దిష్టి బొమ్మలను శాలిబండలోని పాతబస్తీ బీజేపీ మైనార్టీ మోర్చా కార్యాలయం వద్ద ఆయన దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముస్లిం మైనార్టీలకు ఎంతో చేశామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు ట్రిపుల్ తలాక్ బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద రాజనీతికి నిదర్శనమన్నారు. మానసికంగా కుంగిపోతున్న మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పీఎం నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ట్రిపుల్ తలాక్ బిల్లు ఎంతో మంది ముస్లిం మైనార్టీ మహిళలకు అన్ని విధాల మేలు చేస్తుందన్నారు. బీజేపీ మైనార్టీ మోర్చ నగర కార్యదర్శులు మహ్మద్ హాజీ, సయ్యద్ సఫీ పటేల్, నాయకులు అస్లం, మహ్మద్ ఫైజల్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలి

చార్మినార్: ఎస్సీ వర్గీకరణ కోసం ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేసి జైలుకు తరలించడం సరైంది కాదని... ఆయనను బేషరతుగా విడుదల చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెన్సార్ బోర్డు సభ్యులు బోసుపల్లి ప్రతాప్ డిమాండ్ చేశారు. ఆయనతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు జి. బాలకృష్ణ, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి బంగారు శృతి, ఎస్సీ మోర్చా నగర కార్యదర్శి ఎం.కుమార్, అధికార ప్రతినిధి కొడి మహేందర్, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జగదీష్, చాంద్రాయణగుట్ట బీజేపీ కన్వీనర్ చిరంజీవి, ఎస్సీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి రామస్వామి గురువారం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న మందకృష్ణ మాదిగను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ..గత రెండు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఆందోళన కొనసాగిస్తున్న మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం దురదృష్టకరమన్నారు.



పరామర్శ అనంతరం చంచల్‌గూడ జైలు వద్ద నాయకులు

తాగునీటి సరఫరా వేళలను మార్చండి

బహదూర్‌పురా: తాడ్‌బన్ మోచీకాలనీలో సరఫరా అవుతున్న తాగునీటి సమయ వేళలు అర్ధరాత్రి ఉండటంతో బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గతంలో ఉన్న నీటి వాల్‌ను మోచీ కాలనీలో నుంచి తొలగించడంతో మూడు నెలలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మోచీ సంఘం నాయకులు పెరుగుల రమేష్, మురళి విలేకర్లతో వాపోయారు. తాగునీటి సమయ వేళలను మార్చి లో ప్రెషర్ సమస్యను పరిష్కరించాలని చందులాల్ బారాదరి జలమండలి మేనేజర్ రాజ్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. త్వరలో వాల్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తానని జలమండలి మేనేజర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు.

చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు రివార్డు


రివార్డు అందుకుంటున్న మహ్మద్ సాధిక్ అలీ

చార్మినార్: చార్మినార్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ సాధిక్ అలీ అందజేసిన ఉత్తమ సేవలకుగాను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2014–17 వరకు నిజామాబాద్ జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా పని చేసిన సమయంలో నార్కోటిక్ డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా అడ్డుకున్నందుకుగాను ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రశంస పత్రంతో పాటు నగదు రివార్డును ప్రకటించింది. దీనిని గురువారం నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో అకున్ సబర్వాల్ ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ సాధిక్ అలీ మాట్లాడుతూ..2009లో ఎస్సైగా విధుల్లో చేరిన తాను పదోన్నతి పొంది నాలుగేళ్ల పాటు నిజామాబాద్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పని చేశానన్నారు. ప్రస్తుతం అకున్ సబర్వాల్ చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రంతో పాటు నగదు రివార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఫిర్యాదులు అందితే ఎస్‌ఎఫ్‌ఏలపై చర్యలు


సిబ్బందితో ఆరా తీస్తున్న డీసీ

యాకుత్‌పురా: పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడ చెత్త సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ దక్షిణ మండలం సర్కిల్ 7 డిప్యూటీ కమిషనర్ రవీందర్ కుమార్ అన్నారు. సర్కిల్ పరిధిలోని రెయిన్‌బజార్, తలాబ్ కట్టా, జాఫర్ రోడ్డు, గౌలిపురా, సరస్వతీనగర్, లలితాబాగ్ రైల్వే బ్రిడ్జి రోడ్డు తదితర ప్రాంతాల్లో గురువారం ఆయన ఆకస్మిక పర్యటన నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించి అందుబాటులో లేని సిబ్బందిపై ఎస్‌ఎఫ్‌ఏలతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ నగరాన్ని చెత్త రహిత నగరంగా మార్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ప్రజలు సహకరించాలన్నారు. తాము నియమించిన సిబ్బంది ఇంటికీ వెళ్లి ప్రజలకు చెత్త సమస్యలపై వివరిస్తారన్నారు. పారిశుద్ధ్య సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఎస్‌ఎఫ్‌ఏలపై చర్యలు తీసుకుంటామన్నారు.

మందకృష్ణ అరెస్టు అప్రజాస్వామికం


నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

చాంద్రాయణగుట్ట: శాంతియుతంగా దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను అరెస్టు చేసి జైలుకు పంపించడం సరైంది కాదని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరీ శంకర్, నగర ఉపాధ్యక్షుడు గడ్డం మహేందర్ మండి పడ్డారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు గురువారం చంచల్‌గూడ జైలు గేట్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం ఏళ్ల తరబడిగా పోరాటం చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు అనంతరం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో ప్రకటన చేసిన ముఖ్యమంత్రి వెంటనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నగర కార్యదర్శి పండరీనాథ్, నాయకులు సతీష్, నరేందర్ రాజు, సురేష్, రామస్వామి పాల్గొన్నారు.

ఘనంగా లూయీ బ్రెయిలీ జయంతి



మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్. రాములు

యాకుత్‌పురా: అంధులు మనో నేత్రంతో ప్రపంచాన్ని జయించి ధైర్యంతో జీవించడం ఆదర్శనీయమని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్. రాములు అన్నారు. అంధుల పితామహుడు లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా గురు వారం సాయంత్రం దారుషిఫాలోని ప్రభుత్వం అంధుల పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణంలోని లూయీ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంధుల పితామహుడు లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. సహనం కోల్పోకుండా అంధుల లిపితో విద్యాభ్యాసం చేసి అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు. రిజర్వేషన్ల ప్రకారంగా అంధులకు ఉన్న 3 శాతాన్ని పూర్తి స్థాయిలో వారికి అందించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అంధుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రమాదకరంగా మారిన పాఠశాల పక్కనున్న భారీ ప్రహరీని వెంటనే నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ వాసుదేవరెడ్డి, హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ కె. నిఖిలా, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ రావు, లయన్స్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు సురేఖ, బహదూర్‌పురా మండల డిప్యూటీ ఐఓఎస్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురునానక్ హై స్కూల్ వార్షికోత్సవం


వార్షికోత్సవాలను ప్రారంభిస్తున్న హర్‌ప్రీత్ సింగ్

బహదూర్‌పురా: గురునానక్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లోని హరిహరకళా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఐఏఎస్ హర్‌ప్రీత్ సింగ్, సాలార్‌జంగ్ మ్యూజియం యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేందర్‌రెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గురునానక్ స్కూల్ ద్వారా విద్యార్థులకు తక్కువ ఫీజుతో విద్యనందిస్తూ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు సిక్ ఎడ్యూకేషన్ సొసైటీ చేస్తున్న కృషి అమోఘమన్నారు. సువిశాలమైన ఆట స్థలాలతో పాటు నాణ్యమైన విద్యనందిస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును సిక్ ఎడ్యూకేషన్ కల్పిస్తుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు హిందు, ముస్లిం, సిక్కులు, క్రిస్టియన్, బుద్దిస్ట్ ఐక్యతను చాటే ప్రదర్శన పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. దీంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. సిక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు సర్దార్ ప్రీథమ్ సింగ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ఫీజులతో సిక్ ఎడ్యుకేషన్ సొసైటీగా గురు నానక్ పాఠశాలల్లో ఉన్నత విద్యనందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిక్ ఎడ్యుకేషన్ ఉపాధ్యక్షుడు బాదర్ సింగ్, కా ర్యదర్శి దర్శన్ సింగ్, మోతీ సింగ్, ఇక్బాల్ సింగ్, గురునానక్ స్కూల్ కరస్పాంటెండెంట్ దర్శన్ సింగ్, కో ఆర్డినేటర్ మారీనా యు, సజ్జన్ సింగ్, ప్రధానోపాధ్యాయులు సుందర్ భాయ్ పాల్గొన్నారు.

కార్మికులకు రూ.18 వేల వేతనం అమలు చేయాలి


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్

చాంద్రాయణగుట్ట: మునిసిపల్ ఉద్యోగ, కార్మికులెదుర్కొంటున్న డిమాండ్ల సాధనకై నిర్దిష్టంగా ప్రణాళికలు రూపొందించేందుకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 6,7 తేదీలలో నిర్వహించనున్న సీఐటీయూ 2వ మహా సభలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ కోరారు. రాజన్నబావి వద్ద కార్మికులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికులందరికీ రూ.18 వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డుల సాధన, ఇఎస్ఐ, పీఎఫ్ అమలులో అవకతవకల నివారణ, 2015 సమ్మె సందర్భంగా జీహెచ్ఎంసీలో 1600 మందికి నిలిపివేసిన నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. బోడుప్పల్, పీర్జాదీగూడ తదితర మున్సిపాలిటీలలో తగ్గించిన వేతనాలను తిరిగి పెంచాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో మున్సిపాలిటీ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల హక్కుల రక్షణ–స్థానిక సంస్థల పరిరక్షణ నినాదంపై పోరాడుతూ సీఐటీయూ అనేక విజయాలు సాధించిందని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కిషన్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణా నాయక్, మున్సిపాలిటీ కార్మికులు భారతి, లక్ష్మి, బుజ్జి, జంగయ్య, సాలి, ఎస్.లక్ష్మి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు, నగదు చోరీ

యాకుత్‌పురా: ఓ ఇంట్లో దొంగలు పడి రెండు సెల్‌ఫోన్లు, రూ.50 వేల నగదు ఎత్తుకెళ్లిన సంఘటన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం..తలాబ్‌కట్టా మురాద్‌మహల్‌కు చెందిన సయిదా నేహా (27) నివాసముంటుంది. భర్త దుబాయ్‌లో ఉండటంతో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటుంది. గత నెల 25న తెల్లవారుజామున 5 గంటల సమయంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో అందరూ నిద్రిస్తుండగా మొదటి అంతస్తులో ఉన్న బెడ్‌రూంలో దొంగలు పడ్డారు. గదిలో ఉన్న రెండు సామ్‌సంగ్ జె–7 సెల్‌ఫోన్లు, రూ.50 వేల నగదును ఎత్తుకెళ్లారు. జరిగిన చోరీపై బాధితురాలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గాజుల వ్యాపారి అరెస్టు

యాకుత్‌పురా: చిన్నారులతో వెట్టి చాకిరి చేయిస్తున్న బిహార్‌కు చెందిన గాజుల వ్యాపారిని మొఘల్‌పురా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం ఎస్సై బాబు తెలిపిన వివరాల ప్రకారం..బిహార్ రాష్ట్రంలోని గాయా జిల్లాకు చెందిన మహ్మద్ ముస్తాకిమ్ (40) కొన్ని నెలల క్రితం నగరానికి వచ్చాడు. మొఘల్‌పురా ఓల్టా హోటల్ సమీపంలో నివాసముంటూ గాజుల తయారీ ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నాడు. గుట్టు చప్పుడు కాకుండా బిహార్‌కు చెందిన మైనర్ బాలుల(15, 16 ఏళ్ల)తో వెట్టి చాకిరి చేయిస్తున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న మొఘల్‌పురా పోలీసులు బుధవారం సాయంత్రం ఫ్యాక్టరీపై దాడి చేసి చిన్నారులకు విముక్తి కల్పించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిర్వాహకుడు మహ్మద్ ముస్తాకిమ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిన్నారులకు కౌన్సెలింగ్ నిర్వహించి సైదాబాద్‌లోని జువైనల్ హోమ్‌కు తరలించారు.

వృద్ధురాలి అదృశ్యం

సంతోష్‌నగర్: బ్యాంకులో ఆసరా పింఛన్ డబ్బులు తీసుకోవడానికి ఇంట్లో బయ టికి వెళ్లిన ఓ వృద్ధురాలు కనిపించకుండా పోయిన సంఘటన గురువారం కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ప్రమోద్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... సరూర్‌నగర్ మీర్‌పేట్‌కు చెందిన మంద సంజన్ భార్య మంద బుద్దమ్మ (65) ఈ నెల 2న ఉదయం 10.30 గంటలకు డీఆర్‌డీఎల్ ఎక్స్ రోడ్డు సాయిబాబా దేవాలయం సమీపంలోని ఆంధ్ర బ్యాంకుకు ఆసరా పింఛన్ డబ్బుల కోసం వెళ్లింది. అనంతరం తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో తన తల్లి కనిపించడం లేదని కుమారుడు కృష్ణ గురువారం కంచన్‌బాగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కంటోన్మెంట్	90100 66754
మారేడుపల్లి	98496 08147
రసూల్‌పురా	90105 01031
బొల్లారం	94400 03908



ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

మారేడుపల్లి: టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో క్యాడర్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నాలుగు నెలల పాటు కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్‌లలో ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మోండాడివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుని 18–25 ఏళ్ల లోపు ఉన్న వారు ఉచిత శిక్షణకు అర్హులన్నారు. ఈనెల 6వ తేదీ వరకు సికింద్రాబాద్ స్మార్ట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



ఉచిత శిక్షణపై అవగాహన కల్పిస్తున్న క్యాడర్ సంస్థ సభ్యులు

పతంగుల సందడి షురూ

జనవరి మాసం వస్తున్నది అంటే అందరికి ఠక్కున గుర్తుకొచ్చేది ఒకటి న్యూ ఇయర్ మరొకటి సంక్రాంతి పండగ. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పతంగులు ఎగురవేయడానికి ఆసక్తి చూపిస్తారు. గత కొన్నేళ్లుగా మన దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కైట్ ఫెస్టివల్స్ నిర్వహించడం సంప్రదాయంగా మారింది. ఇప్పటికే పతంగుల దుకాణాల దగ్గర సందడి పెరిగిపోయింది. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా సినిమా నటులు, రాజకీయ నేతల ఫొటోలతో పతంగులను తయారు చేస్తున్నారు. చైనా మాంజాలను నిషేధించడంతో పతంగ్ దుకాణాల నిర్వాహకులు మాంజాల తయారీలో నిమగ్నమయ్యారు.



దుకాణంలో ఉంచిన వివిధ రకాల పతంగులు







రసూల్‌పురా: నానాటికి మారుతున్న కాలనుగుణంగా గాలిపటాల్లో సైతం మార్పులు వస్తున్నాయి. దసరా పర్వదినం నుంచే పతంగుల తయారీకి నగరంతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వివిధ ఆకారాల్లో పతంగులను తయారు చేసే పరిశ్రమలు ప్రారంభమవుతాయి. గత కొన్నేళ్లుగా గాలిపటాల్లో కొవ్వొత్తులను ఏర్పాటు చేసి వాటిని వెలిగించి ఆకాశంలోకి పంపించడం మనం చూస్తూనే ఉన్నాం. ఆనాదిగా గాలిపటాల్లో పట్టిదార్, జీబియా, చార్ కండా, డప్పన్, లంగోట్, జోరండి, వడ్డి లంగోట్, బ్యాజ్ లంగోట్ వంటి డిజైన్లలో పంతంగులు అమ్ముతున్నారు. రకరకాల బొమ్మలతో పాటు విమానం, గద్ద, త్రికోణం, చతురాస్రకారం, గబ్బీలం తదితర ఆకారాల్లో ముద్రించి రూ.5 నుంచి రూ.500 వరకు మార్కెట్లో వివిధ రకాల పంతంగుల అమ్మకాలు జరుగుతున్నాయి.

అందుబాటు ధరల్లో మాంజాలు

పతంగులను ఎగురవేయడానికి ముఖ్యమైన దారాలకు జతగా మాంజాలను తయారు చేసి అమ్ముతున్నారు. మాంజాలో ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ మంజా, తంగూస్‌మంజా, బరేలీ మాంజాతో పాటు సాధరణ మాంజాలు అమ్ముతున్నారు. గీటి మాంజా ధర రూ.5 నుంచి రూ.150 వరకు పలుకుతోంది. సాది(తెల్లని దారం) గన్ గొట్టా, కృష్ణ గొట్టా, శంకర్ మార్క్, విష్ణు, షోలే మార్క్ దారాలు మార్కెట్లో లభిస్తున్నాయి. అదే విధంగా చెక్కతో చేసిన చరాఖ్‌లకు ప్రత్యేకమైన డిమాండ్ ఉండటంతో వీటి ధరలు పెంచేశారు. అదే విధంగా తక్కువ ధరకు ప్లాస్టిక్ చరాఖ్‌లు మార్కెట్లో లభిస్తున్నాయి.

ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దుతాం



వాసవీనగర్‌లో సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్న బోర్డు ఉపాధ్యక్షుడు

మారేడుపల్లి: కంటోన్మెంట్ 5వ వార్డులోని పలు కాలనీల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న సూచిక బోర్డులతో కాలనీకి వెన్నె తీసుకువస్తుందన్నారు. గురువారం వాసవీనగర్‌లో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ బోర్డుల ఏర్పాటుతో కాలనీలోని వివిధ గృహాల అడ్రస్‌లు తేలికగా తెలుసుకోవచ్చన్నారు. సమస్యలను అధిగమించి కాలనీలను ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శంకర్, కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

జేబు దొంగల అరెస్టు

రూ.1.77 లక్షలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ

రాంగోపాల్‌పేట్: ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న ఓ ప్రయాణికుడి నుంచి రూ.2లక్షల నగదు కాజేసిన ఇద్దరు పాత నేరస్తులను మహంకాళి పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ.1.77లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఉత్తర మండలం డీసీపీ సుమతి వివరాలు వెల్లడించారు. మోండా సాంబమూర్తినగర్‌కు చెందిన అబ్దుల్ ఖదీర్ బేగంపేట్ మెట్రో రైల్వే స్టేషన్ వద్ద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. గతంలో అతను రద్దీగా ఉండే బస్సులో జేబులు కొట్టేసే పాత నేరస్తుడు. అతనిపై 2010 సంవత్సరం 3 కేసులు నమోదయ్యాయి. అతని స్నేహితుడైన మౌలిలి తిరుమలనగర్‌కు చెందిన పువ్వుల వ్యాపారం చేసే మహ్మద్ సాదిక్ (29)తో కలిసి గత నెల 28వ తేదీ బాటా వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న కృష్ణారెడ్డి అనే వ్యక్తి జేబులో నుంచి రూ.2లక్షల నగదును కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మహంకాళి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పాతనేరస్తుడైన ఖదీర్ గురించి వాకబు చేయగా బేగంపేట్ మెట్రో స్టేషన్లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించగా మహ్మద్ సాధిక్‌తో కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి నుంచి రూ.1.77లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో మహంకాళి ఏసీపీ వినోద్‌కుమార్, డీఐ ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

8 నుంచి తెలంగాణ మాదిగ జేఏసీ నిరసన దీక్షలు

లాలాపేట: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అంశంపై ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 8, 9, 10 తేదీలలో తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు తెలంగాణ మాదిగ జేఏసీ గౌరవాధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి రవి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, 9న ఆర్డీఓ కార్యాలయాల వద్ద, 10 నియోజక వర్గాలలో ఈ నిరసన దీక్షలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగలు ఈ దీక్షల్లో పాల్గొని కేంద్రానికి వర్గీకరణ ప్రాముఖ్యతను తెలియజేయాలని పిలుపునిచ్చారు.

ఆర్ఎంపీకి ఓయూ డాక్టరేట్

ఉస్మానియాయూనివర్సిటీ: రామాంతపూర్‌లో 14 సంవత్సరాలుగా ఆర్ఎంపీగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చించెట్టి యాదగిరికి ఓయూ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రొ.సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో ఆచార్య రవ్వా శ్రీహరి 'తెలుగు రచనలు–సమగ్ర పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లపూర్ మండలం సింగొట్టం గ్రామానికి చెందిన యాదగిరి గతంలో ఐదు పీజీ కోర్సులు పూర్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగం రాకపోవడంతో ఆర్ఎంపీగా రామంతపూర్‌లో స్థిరపడ్డారు. పీహెచ్‌డీ పూర్తి చేసినా విద్యాదాహం తీరక ఆయన ప్రస్తుతం తెలుగు వర్సిటీలో ఎంఏ సంస్కృతం చదవుతున్నారు. యాదగిరిని పలువురు అభినందించారు.

నియామకం

అడ్డగుట్ట: బీజేపీ యువమోర్చా నగర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా అడ్డగుట్టకు చెందిన శివాజీ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రాంచందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం శివాజీ మాట్లాడుతు, పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషిచేస్తానన్నారు. ప్రధాని మోడీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా లూయీ బ్రెయిలీ జయంతి



బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న వికలాంగ సమితి నాయకులు

మల్కాజిగిరి: లూయీ బ్రెయిలీ జయంతిని పట్టణ వికలాంగ సమాఖ్య ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అధ్యక్షుడు సుల్తాన్ రమేష్ మాట్లాడుతూ అంధులు చదువుకోవడానికి, వ్రాయడానికి సులభమైన లిపిని అందించి ఎంతో మందికి జీవితాన్ని ఇచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. కార్యక్రమంలో గణేష్, శ్రీనివాస్, పాండు, అలి, మోసెస్, నాగరాజు, రాజరమణ, ఈశ్వరయ్య, రేవతి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు బెడ్‌షీట్ల వితరణ

చిలకలగూడ: నలభై రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్ష చేపట్టి శబరిమల కొండకు తరలివెళ్లేందుకు సిద్ధమైన మాలధారులకు బెడ్‌షీట్లను వితరణగా అందించారు నాగులూరి నర్సింహ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు నాగులూరి సాయిబాబా. చిలకలగూడలో గురువారం జరిగిన కార్యక్రమంలో సుమారు 50 మంది స్వాములకు బెడ్‌షీట్లను అందించారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆకుల రూప

రాంగోపాల్‌పేట్: మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్‌లో రూ.45లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ ఆకుల రూప గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గురుద్వార నుంచి గోల్డెన్ టీహోటల్ వరకు చేపట్టనున్న పైప్‌లైన్ నిర్మాణాలతో రెజిమెంటల్‌బజార్‌లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. 31బస్టాప్ ప్రాంతంలో చేపట్టిన నాలా పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, రఘు, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి



శ్రీనిధి అనాథాశ్రమంలోని పిల్లలతో వాసవీక్లబ్ సభ్యులు

మారేడుపల్లి: వాసవీ క్లబ్ సభ్యులు నిరుపేదలను ఆదుకునేందుకు చురుగ్గా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్స్ సికింద్రాబాద్ అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్ సూచించారు. వాసవీక్లబ్ సీనియర్ సిటిజన్స్, వాసవీక్లబ్ వనిత సౌభాగ్యం ఆధ్వర్యంలో గురువారం పలు అనాథాశ్రమాల్లో సేవా కార్యక్రమాలను చేపట్టారు. కంటోన్మెంట్ 5వ వార్డులోని గృహలక్ష్మి కాలనీలో ఉన్న సర్వనిధి, జ్యూపిటర్‌కాలనీలో ఉన్న ఫ్రీడం ఫౌండేషన్‌లో ఉన్న అనాథ పిల్లలకు పుస్తకాలు, సబ్బులు, బియ్యం అందజేశారు. ఆశ్రమంలోని ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకుని ప్రతినెల వెయ్యి రూపాయలు అందించేందుకు క్లబ్ సభ్యులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్ సీనియర్ సిటిజన్స్ సికింద్రాబాద్ అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్ మాట్లాడుతూ... తనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గౌరీశంకర్, సెక్రటరీ అమర్‌నాథ్, వనితా సౌభాగ్యం అధ్యక్షురాలు ఉమారాణి, సెక్రటరీ వరలక్ష్మి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తాం



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు

మారేడుపల్లి: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని చేపట్టిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ గురువారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎర్రోళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ నాయకులు బొట్టు ప్రభాకర్, పెద్దాల నర్సింహ, పెంట శ్రీహరి, షర్విన్ పలువురు ఉన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



కలాసీగూడలో పనులు ప్రారంభిస్తున్న బోర్డు సభ్యులు లోకనాథ్

బొల్లారం: కలాసిగూడలోని భవాని కాలనీలో రూ.10 లక్షలతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను గురువారం బోర్డు సభ్యులు లోకనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కలాసిగూడలో యూజీడీ పనులతో పాటు వాటర్ పైప్‌లైన్ పనులు పూర్తి చేశామన్నారు. అదే విధంగా ప్రతి కాలనీలో బీటీ రోడ్డుల పనులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే కాలనీ బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రవికుమార్, హెచ్.ఎన్.శ్రీనివాస్, మురళీ, మధుసూదన్, రాజేష్, శివ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ విద్యార్థుల ఆందోళన



ఓయూ వీసీ నివాసం ఎదుట ధర్నా చేస్తున్న వ్యాయామ విద్యార్థులు

ఉస్మానియాయూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) విద్యార్థులు క్యాంపస్‌లోని వీసీ నివాసం ప్రవేశ ద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. గురువారం ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య డిగ్రీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి క్యాంపస్‌కు చేరుకున్నారు. క్యాంపస్‌లోని పాలనా భవనంలో వీసీ ప్రొ.రాంచంద్రం లేకపోవడంతో నివాసం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. సకాలంలో తరగతులు, పరీక్షలు జరగడం లేదని, దీంతో ఫలితాల్లో జాప్యం జరిగి ఉద్యోగాలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నిర్ణీత సమయంలో ప్రవేశాలు కల్పించి తరగతుల నిర్వహణ, పరీక్షలు, ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఏబీవీపీ ఓయూ అధ్యక్షుడు శ్రీశైలంగౌడ్ తదితరులు సంఘీభావం తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జాతీయ యాదవ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీవీ ఆనంద్

మారేడుపల్లి: యాదవ కులంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించాలని పశుసంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను జాతీయ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌యాదవ్ కోరారు. గురువారం తలసాని నివాసం వద్ద జాతీయ యాదవ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను తలసాని చేతుల మీదుగా సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ... యాదవుల కోసం 10 ఎకరాల స్థలంలో భవనం నిర్మించడం, రూ.10 కోట్లు కేటాయించడం ఎంతో అభినందనీయమన్నారు. మంత్రి తలసాని సహాయ సహకారాలతోనే యాదవులకు మేలు జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయాదవ్, యాదవ సంఘం నేతలు అల్లం అంజయ్యయాదవ్, ఉమాయాదవ్, స్వామి, శంకర్, ధరం తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పౌరసరఫరాల సమన్వయ శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. గురువారం వినియోగదారుల హక్కుల సంస్థ గ్రేటర్ హైదరాబాద్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ... గత కొంతకాలంగా తమ సంస్థ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. మోసపోయిన వినియోగదారులు తమ సంస్థను ఆశ్రయిస్తే న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటరీ ఇన్‌చార్జి మహవీర్‌జైన్, వైస్ ప్రెసిడెంట్ చంద్ర, రవియాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అధ్యక్షుడు ఎస్ఎస్ మూర్తి పలువురు పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6
ఇబ్రహీంపట్నం



టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్: గొల్లకుర్మల సంక్షేమానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పోచారం గ్రామానికి చెందిన గొల్ల, కుర్మ యాదవ సంఘాలకు చెందిన సభ్యులు గురువారం గ్రామ సర్పంచ్ కందికంటి ప్రభాకర్‌గౌడ్, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గౌరిగే కృష్ణ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్, టీడీపీ పార్టీలకు చెందిన 45 మంది సభ్యులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపడుతుందన్నారు. చేపల పెంపకం, కూరగాయల తోటలు వంటి చర్యలు చేపట్టి ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. కుల వృత్తులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తుమ్మటి బాలయ్య, నర్సింహ, పెద్దయ్య, లచ్చయ్య, కిష్టయ్య, మల్లయ్య, చీరయ్య, బాలమల్లేష్, ఐలయ్య, జంగయ్య, పకీర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నత్తే నయం

- రెండేళ్లుగా కొనసాగుతున్న జెడ్పీ అతిథి గృహ నిర్మాణ పనులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



యాచారం: ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపమా... అధికారుల నిర్లక్ష్యమా తెలియదు కానీ... మండల కేంద్రంలో నిర్మిస్తున్న జెడ్పీ అతిథి గృహ నిర్మాణ పనులకు శాపంగా మారింది. రెండేళ్లుగా నిర్మాణ పనులు కొనసాగుతున్నా..పట్టించుకునే వారు కరువయ్యారు. గత రెండేళ్ల కింద యాచారం ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి సరైన సౌకర్యాలు లేకపోవడంతో అసంతృప్తికి గురయ్యారు. అనంతరం అన్ని సౌకర్యాలతో కూడిన అతిథి గృహ నిర్మాణం చేపట్టాలని, రూ.25 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కొద్ది రోజులకే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి ఆమె నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నేటికీ నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. నిత్యం ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే వందలాది మంది ప్రజలు ఎప్పుడు పూర్తవుతోందనని చర్చించుకుంటున్నారు.

సమావేశపు హాల్ పనులూ అంతే....

ఎంపీడీఓ కార్యాలయానికి పడమర దిక్కున, సాగర్‌రోడ్డు పక్కన రూ.20 లక్షలకు పైగా నిధులతో సమావేశపు హాల్ నిర్మాణం, కింద దుకాణ సముదాయాలు నిర్మించే విధంగా నిర్ణయించారు. ఈ నిర్మాణ పనులను ప్రారంభించి రెండేళ్లు కావస్తున్నా.. నేటికీ పిల్లర్లకే పరిమితమయ్యింది. ఏళ్ల కింద నిర్మించిన సమావేశపు హాల్ చిన్నదిగా ఉండడంతో ఏదైనా సమావేశాలు జరిగితే అధికారులు, ప్రజాప్రతినిధులతో హాల్ కిక్కిరిసిపోతోంది. దీంతో మంచి నిర్ణయం తీసుకుని జెడ్పీ, మండల పరిషత్ నిధులతో సమావేశపు హాల్‌ను నిర్మించే విధంగా నిర్ణయించినప్పటికీ పనుల్లో మాత్రం కదలిక కనిపించడం లేదు. ఈ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే సమావేశాలకు విశాలమైన హాల్, దుకాణ భవనాలతో మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. నిరుద్యోగులకు సైతం ఉపాది పొందే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పిల్లర్లకే పరిమితమైన సమావేశపు హాల్

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే..



జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అతిథి గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు.

– కర్నాటి రమేష్‌గౌడ్,జెడ్పీటీసీ సభ్యుడు యాచారం

అన్నదాతల అభివృద్ధికి పాటుపడాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం : అన్నదాతల అభివృద్ధికి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాటుపడాలని స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. క్యాలెండర్‌ను పాలకవర్గంతో కలిసి ఆయన గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ డి. రవి, డైరెక్టర్లు మచ్చ లక్ష్మణ్, జంగయ్య, అనసూయ, జహీర్, బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, చంద్రయ్య, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాటి, ఈతచెట్లు నరికిన ఇద్దరిపై కేసు

పెద్దఅంబర్‌పేట: నిబంధనలకు విరుద్ధంగా తాటి, ఈత చెట్లను నరికివేసిన ఇద్దరిపై ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు. హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ అనుబంధ తిమ్మాయిగూడ రెవెన్యూ పరిధిలో సురేష్, మేకల జంగారెడ్డి తాటి, ఈత చెట్లను నరికివేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ మల్లిఖార్జున్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈమేరకు సురేష్, జంగారెడ్డిపై కేసు నమోదు చేశారు.

రైతుల సంక్షేమమే పీఏసీఎస్ లక్ష్యం

పీఏసీఎస్ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సుదర్శన్‌రెడ్డి తదితరులు

యాచారం: రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు యాచారం పీఏసీఎస్ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ భవనంలో గురువారం డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్‌లో రూ.25 కోట్లకు పైగా నిధుల లావాదేవీలు జరుపుతున్నామన్నారు. వ్యవసాయ భూమి ఉన్న రైతులకు పంట రుణాలు, అర్హత కలిగిన రైతులకు పౌల్ట్రీ, డెయిరీ ఫాంల కోసం రూ. లక్షలాది రుణాలిచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా రైతుల ఆర్థికాభివృద్ధికి అధిక రుణాలు ఇచ్చిన ఘనత మాదేనన్నారు. రైతులకు కావాల్సిన రుణాలు అందించే విషయంలో డీసీసీబీ చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి సహకారం ఎంతో ఉందని తెలిపారు. బంగారు నగలపై రుణాలను విరివిగా పెంచుతామని అన్నారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ నాగరాజు, డైరెక్టర్లు కాశమల్ల రవీందర్, బాల్‌రెడ్డి, దానయ్య, రైతులు కిష్టయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ నిర్మించాలి : టీమాస్



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న టీమాస్ నాయకులు

ఇబ్రహీంపట్నం : సెప్టిక్ ట్యాంకును నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని టీ–మాస్ నేతలు నగర పంచాయతీ కమిషనర్ అరుణకుమారిచరణ్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీమాస్ నాయకులు శేఖరాచారి, పురుషోత్తం మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో విసర్జించిన మలం డైరెక్ట్‌గా మురికికాల్వల్లో కలుస్తుందన్నారు. పైకప్పు సైతం మురికికాల్వకు లేకపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం నేతలు పి. నాగేశ్, అమీర్, ఎల్లేష్, చంద్రకాంత్, షాహెద్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తా

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఎమ్మెల్యేని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

యాచారం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ముదిరాజ్‌ల సంక్షేమం– అభివృద్ధి విషయంలో అధిక ప్రాధాన్యత నిస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. యాచారం మండల ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు సింగారాపు వెంకటేష్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు గురువారం ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన కులాల్లో ముదిరాజ్ కులం ఒకటన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు, పెద్దమ్మ దేవాలయాల నిర్మాణం కోసం రూ. కోటికి పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సింగారాపు వెంకటేష్, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

ఇబ్రహీంపట్నం : నగరపంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని 6వ తేదిన నిర్వహించనున్న చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను సీఐటీయూ నాయకులు గురువారం ఇబ్రహీంపట్నంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వారి సమస్యలు పరిష్కారమౌతాయని భావిస్తే అందుకు భిన్నంగా ప్రభుత్వ వ్యవహారశైలి వుందన్నారు. జీహెచ్ఎంసీ కార్మికులకు వేతనాలు పెంచి మున్సిపల్, నగరపంచాయతీ కార్మికులకు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చింతపట్ల ఎల్లేష్, యాదగిరి, సంతోష్, రమాదేవి, మైసమ్మ, కళమ్మ, అండాలు పాల్గొన్నారు.

బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి




మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతినాయక్

యాచారం: మండల కేంద్రంలోని దివ్యాంగుల భవనంలో గురువారం లూయిస్ బ్రెయిలీ పుట్టిన రోజును ఘనంగా జరిపారు. ఎంపీపీ రమావత్ జ్యోతినాయక్ ముఖ్య అతిథిగా హాజరై బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తమ సమస్యలపై పోరాటాలు చేయడం కాదు, రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కుల సాధించుకోవడం కోసం కృషి చేయాలని సూచించారు. బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉష, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు జంగయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనువాస్, మండల అధ్యక్షుడు బాల్‌రాజ్, ప్రచార కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో కేర్ టేకర్ పోస్టుకు దరఖాస్తులు

మంచాల: మండల పరిధిలోని ఆరుట్ల ఆదర్శ పాఠశాలలోని బాలికల హాస్టల్ కేర్ టేకర్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణ్ చక్రవర్తి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బీఈడీ చేసిన మహిళలు అర్హులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వేతనం రూ.6వేల700 ఉంటుందన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తా



మాట్లాడుతున్న స్వరూప వెంకట్‌రెడ్డి

తుర్కయంజాల్: గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని రాగన్నగూడ ఇన్‌చార్జి సర్పంచ్ బద్దం స్వరూప వెంకట్‌రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రాగన్నగూడ గ్రామసభను గురువారం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి తేజ్‌సింగ్‌నాయక్ ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రఘునాథ్‌గౌడ్, శ్రీశైలం, వార్డు సభ్యులు, కార్యదర్శి తేజ్ సింగ్‌నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ

మంచాల: మండల పరిధిలోని కాగజ్‌ఘట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం నవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ కార్యదర్శి మదుపు వేణుగోపాల్ రావు దక్షిణ మధ్య రైల్వే అడ్వైజర్ కమిటీ సభ్యుడు కేవీ.రమేష్ రాజ్, నవ్య ఫౌండేషన్ ప్రతినిధులు మహేందర్, వెంకటాచారి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ మచ్చ చిన్నజంగయ్య ప్రధానోపాధ్యాయురాలు అండాలు పాల్గొన్నారు.

సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రైతు సేవా సహకార సంఘం సభ్యులు

పెద్దఅంబర్‌పేట: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం సంఘం కార్యాలయంలో చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి, ఎండీ ముకుంద డైరెక్టర్లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాయిబోని లక్ష్మీనారాయణయాదవ్, డైరెక్టర్లు వడ్డేపల్లి విజయేందర్‌రెడ్డి, కొత్తపల్లి మోహన్‌రెడ్డి, మూల అంజయ్యగౌడ్, పోచంపల్లి సుధాకర్‌రెడ్డి, బిజిలి బాలనర్సింహ, పద్మ, అహల్య, మేనేజర్ ఐలేష్‌యాదవ్, రాకేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

ఫార్మా, మైనింగ్‌జోన్ ఏర్పాటు చేయొద్దు

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చీరాల రమేష్



మాట్లాడుతున్న చీరాల రమేష్

యాచారం: ప్రజల అంగీకారం లేకుండా ఈ ప్రాంతంలో ఫార్మాసిటీ, మైనింగ్ జోన్ ఏర్పాటు చేయవద్దని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చీరాల రమేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం వద్ద గురువారం ఆయన టీడీపీ మండల అధ్యక్షుడు గౌర నర్సింహ, ప్రధాన కార్యదర్శి జోగు కృష్ణలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. స్థానికులు, రైతాంగం అంగీకారం లేకుండా ఫార్మాసిటీ, మైనింగ్ జోన్‌ను ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన, ఉద్యమాలు చేస్తామన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి

వైస్ ఎంపీపీ దన్నె భాషయ్య

మంచాల: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని వైస్ ఎంపీపీ దన్నె భాషయ్య అన్నారు. మండల పరిధిలోని తాళ్లపల్లి గూడ గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల యాదయ్య, మాజీ సర్పంచులు కుకుడాల అంజిరెడ్డి, గొగిరెడ్డి లచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విఠల్ పాల్గొన్నారు.

మత్స్యకార మహాగర్జన సభను విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న మత్స్య కార్మిక సంఘం నాయకులు

మంచాల: ఈనెల 5న శంషాబాద్‌లో నిర్వహించే మత్స్యకార మహాగర్జన సభకు గ్రామాల్లో మత్స్యకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల నాయకుడు తలారి సతీష్ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆరుట్ల గ్రామంలో చలో శంషాబాద్ ' వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు తమ హక్కుల కోసం గళమెత్తి పోరాటం చేయాలన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్టీయూ సర్వసభ్య సమావేశాని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటయ్య(యూపీఎస్, ఇబ్రహీంపట్నం), ప్రధాన కార్యదర్శిగా యాదగిరి(పీఎస్, రాంరెడ్డిగూడ), ఆర్థిక కార్యదర్శిగా శ్రీకాంత్‌కుమార్(యూపీఎస్, కప్పపాహాడ్) జిల్లా కౌన్సిలర్లుగా పి. లక్ష్మణ్(జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం.శేరిగూడ), వి. మహేందర్‌రెడ్డి, (జెడ్పీహెచ్ఎస్, పోల్కంపల్లి), నరసింహారావు(హెచ్ఎం, పోల్కంపల్లి), ఉషారాణి(జెడ్పీహెచ్ఎస్, ఇబ్రహీంపట్నం)లను నియమించారు.

ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది

టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగయ్య

యాచారం: ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు జి. నాగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం టీ మాస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కృషి చేయడం లేదన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మస్కు నర్సింహ, సామెల్, మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జోగు కృష్ణ, నాయకులు బ్రహ్మయ్య, అంజయ్య, పెద్దయ్య, మల్లేష్, చందునాయక్, తావునాయక్, వినోద్‌కుమార్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018

జూబ్లీహిల్స్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

జూబ్లీహిల్స్: 97053 47234
వెంగళరావునగర్: 99498 58727
శ్రీనగర్ కాలనీ, ఎర్రగడ్డ: 9885308081
రహమత్‌నగర్: 97012 96625



గీతాగౌడ్‌కు సావిత్రిబాయి స్మారక అవార్డు

జూబ్లీహిల్స్: సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని యూసుఫ్‌గూడకు చెందిన సామాజిక కార్యకర్త గీతాగౌడ్‌కు సావిత్రిబాయి ఉత్తమ సేవకురాలు అవార్డును అందజేయడం సంతోషంగా ఉందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అన్నారు. గురువారం యూసుఫ్‌గూడ విక్టరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ సంజయ్‌గౌడ్‌తో కలిసి ఆయన అవార్డు అందజేశారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ...

అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో యూసుఫ్‌గూడ డివిజన్‌కు చెందిన 13మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్స్, ఏరియా సభ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గీతాగౌడ్‌కు సావిత్రిబాయి పూలే స్మారక అవార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి, కార్పొరేటర్ సంజయ్

వామ్మో పాము..

- పేదల బస్తీల్లో పాముల భయం
- వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రం

రహమత్‌నగర్: బుసకొట్టే పాములు.. అసాంఘిక కార్యకలాపాలతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఈ ప్రాంతవాసులు బిక్కు బిక్కుమంటూ జీవిస్తుంటారు. వివరాల్లోకి వెళితే రహమత్ నగర్ డివిజన్ ఎస్.పి.ఆర్ హిల్స్ ప్రాంతంలోని కమలానగర్, బాపూజీ నగర్, ఆశయ్యనగర్ బస్తీలను అనుకొని పోలీసు క్వార్టర్స్ ఉన్నాయి. క్వార్టర్లకు అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏపుగా చెట్లు పెరిగి అడవిని తలపిస్తుంది. ఈ ప్రాంతం నుండి పాములు, విష కీటకాలు పక్కనే అనుకొని ఉన్న ఆశయ్యనగర్, బాపూజీ నగర్, కమలా నగర్ బస్తీల్లోని తరుచూ వస్తుంటాయి. దీంతో రాత్రి వేళల్లో బస్తీవాసులు బయటికి రావాలంటేనే భయపడుతుంటారు. ముఖ్యంగా వర్షాకాలంలో వీరి పరిస్థితి మరి దారుణంగా ఉంటుంది. ఎప్పుడు ఏ పాము ఎవరి ఇంట్లోకి వస్తుందోనని బస్తీ వాసుల ఆందోళన చెందుతుంటారు. పోలీసు క్వార్టర్లకు చెందిన స్థలం కావడంతో చేసేది లేక ఆయా బస్తీల వాసులు కిమ్మనకుండా ఉండిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



తరుచూ ఇళ్లల్లోకి పాములు



పోలీసు క్వార్టర్ల ప్రాంతం నుండి తరుచూ పాములు మా ఇళ్లల్లోకి వస్తుంటాయి. పలుమార్లు పెద్ద పెద్ద విష సర్పాలు మా ఇళ్లల్లోకి దూరాయి. పిల్లల్ని బయటకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు.

– బాలయ్య, స్థానికుడు

బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నాం



పోలీసు క్వార్టర్ ప్రాంతంలోని చెట్లను తొలగించి శుభ్రం చేయాలి. ఈ ప్రాంతం వల్ల మేము బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నాం. గతంలో సమస్యను పలుమార్లు పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించాం. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలి.

– బంటు నర్సింగరావు, స్థానికుడు

పోలీసు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా



బస్తీలకు, క్వార్టర్ స్థలానికి మధ్య ఏపుగా పెరిగిన చెట్లతో కూడుకున్న మైదానంలో అసాంఘీక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దీంతో పాటు పాముల సమస్య స్థానికులను కలవరపెడుతోంది. సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా.

– షఫీ, కార్పొరేటర్

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

వెంగళరావునగర్: నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ వృత్తి విద్యాకోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు నోబుల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ సొసైటీ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ విజయలక్ష్మి తెలిపారు. యువతకు డేటా ఎంట్రీ ఆపరేటర్, బెడ్‌సైడ్ పేషెంట్ అసిస్టెంట్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ వివిధ రకాల కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పదవ తరగతి పాస్, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిలై 18 నుంచి 27 ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కూడా కలిపిస్తున్నామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 8–4–369/కె, అర్జున్ ఆర్కేడ్, బోరబండ చిరునామాలో లేదా 80742 34349, 88863 02244, 87904 78042 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

డివిజన్‌కు 10 మినీ మాస్ట్‌లైట్లు మంజూరు

జూబ్లీహిల్స్: డివిజన్‌కు 10 మినీ మాస్ట్ లైట్లు మంజూరయ్యాయని, అవసరమైన ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేస్తున్నట్లు యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం కృష్ణానగర్‌లో బిగించిన లైట్లను ఆయన పరిశీలించారు. లైట్లు కావాల్సిన ప్రాంతాల వారు తనను సంప్రదించాలని కోరారు. ఆయన వెంట వార్డు మెంబర్స్ ఆదిలక్ష్మి, సత్యనారాయణ, కైసర్‌జహాన్, కునాల్ తదితరులు పాల్గొన్నారు.



వీధిదీపాల ఏర్పాటును పరిశీలిస్తున్న కార్పొరేటర్

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి



భరత్‌నగర్‌లో వాటర్, డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ బాబా



శానిటేషన్ సిబ్బంది, వార్డుమెంబర్లతో సమావేశమైన డిప్యూటీ మేయర్ బాబా

వెంగళరావునగర్: పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్‌ఎంసీ నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ చెప్పారు. బోరబండ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న మంచినీరు, డ్రైనేజీ పైపులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జలమండలి అధికారులు, కాంట్రాక్టలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలులేదన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే అధికారులు, కాంట్రాక్టర్లపై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, వార్డుకమిటీ మెంబర్లు సిహెచ్.కవిత, కె.సుకన్య, పద్మ, విజయ్ కుమార్, టీఆర్‌ఎస్ సీనియర్ నేతలు షర్మిలా జాదవ్, విజయలక్ష్మి, దేవమణి, కృష్ణవేణి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విస్తృత ప్రచారం చేయాలి

మహా నగరాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ చెప్పారు. బోరబండ డివిజన్ పరిధిలోని ఎన్‌ఆర్‌ఆర్‌పురం సైట్–1లో ఉన్న డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో గురువారం జీహెచ్ఎంసీ ఎస్‌ఎఫ్‌ఏలు, వార్డుకమిటీ మెంబర్లతో శానిటేషన్‌పై చర్చించారు. నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి జీహెచ్ఎంసీ సూచించిన పది అంశాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ మేరకు వార్డు మెంబర్లు, ఎస్‌ఎఫ్ఏలు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతిరోజు సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులను నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డుకమిటీ మెంబర్లు సిహెచ్.కవిత, జి.సుకన్య, ఎం.పద్మ, విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, పలువురు ఎస్‌ఎఫ్ఏలు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఎరగ్రడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ: టమాట కిలో రూ.11, నల్ల వంకాయ రూ.15, పొడుగు వంకాయ రూ.23, బెండకాయలు రూ.31, పచ్చిమిర్చి రూ.31, క్యాప్సికమ్ రూ.44, కాకరకాయ రూ.31, బీరకాయ రూ. 31, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.46, దొండకాయ రూ.23, గుండు బీన్స్ రూ.28, చిక్కుడు రూ.38, గోకరకాయ రూ.31, కీర రూ.11, దోసకాయ రూ. 20, బీట్‌రూట్ రూ.19, ఉల్లిగడ్డ రూ.40, ఆలు రూ.16, చామగడ్డ రూ.41, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.13, ఉల్లిపొర రూ.31, మునగకాయ రూ.3–4

ఈ ధరలు ఉదయం 9–30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

దొంగలు పడ్డారు...



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వీధి దీపాల ఇంజనీర్లు

బంజారాహిల్స్: శ్రీకృష్ణానగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దొంగలు పడి వీధి దీపాలు ఎత్తుకెళ్లారంటూ డీఈతో పాటు ఏఈ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల కొత్త ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేయగా పాత వాటిని ఈ కమ్యూనిటీ హాల్లో భద్రపరిచామని అందులోఉన్న 500 బల్బులు ఎత్తుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత బైక్ నంబర్‌ను కూడా పోలీసులకు అందజేశారు.

వీనుల విందుగా బుర్రకథ



బంజారాహిల్స్: ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం జూబ్లీహిల్స్‌లోని బీవీబీపీ విద్యాశ్రమంలో బుర్రకథ వీనుల విందుగా సాగింది. అంతరించిపోతున్న కళలను నేటి తరానికి పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు తీసుకొచ్చారు. వీరాంజనేయ యుద్ధాన్ని కళాకారులు కళ్లకు కట్టారు.

టార్గెట్ 10కి పది

- పోటీపడుతున్న ప్రభుత్వ పాఠశాలల చిన్నారులు
- ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్న ఉపాధ్యాయులు

వెంగళరావునగర్: ఫస్ట్ క్లాసు రావడం, పదికి పది పాయింట్లు సాధించడం ఒకనాడు ప్రైవేటు పాఠశాలలు పోటీ పడేవి. ఇప్పుడు కాలం మారిపోయింది, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ర్యాంకుల్లో పోటీ పడుతున్నారు. తమ సత్తా చాటుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలతో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ముందుకు వెళుతున్నారు. ప్రతి ఏడాది తమ పాఠశాలల్లో ఫలితాల శాతాన్ని పెంచుకుంటూ వెళ్ళాలనేది లక్ష్యంగా చేసుకుని తర్ఫీదు ఇస్తున్నారు. ఇందు కోసం పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకుంటూ చిన్నారుల ప్రతిభకు మరింత పదును పెడుతున్నారు. గత ఏడాది నవంబరు నెలలోనే పదో తరగతి పరీక్షల ప్రకటన జారీ అయింది మొదలు ఖైరతాబాద్ విద్యాశాఖ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో హడావుడి మొదలైంది. గత రెండేళ్ళుగా ఖైరతాబాద్, షేక్‌పేట విద్యాశాఖ మండలాల పరిధిల్లో పదో తరగతి పరీక్షల్లో 80 లోపు ఉత్తీర్ణత శాతం వస్తుంది. అయితే ఈ ఏడాది మాత్రం దానిని 90 శాతానికి అవసరమైతే 100 శాతం వచ్చే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాల టీచర్లు కసరత్తు చేస్తున్నారు. ఈ రెండు మండలాల పరిధిలో 17 ప్రభుత్వ పాఠశాలలు, 89 ప్రైవేటు పాఠశాలలు ఉండగా దాదాపు 840 మంది వరకు విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. ఇటీవల కాలంలో ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తీర్ణతా శాతం పెరుగుతూ వస్తుంది, దాంతో అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపడానికే మొగ్గు చూపారు.


ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న జవహర్‌నగర్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులు

ఆరు నెలలుగా ప్రత్యేక తరగతులు...

రెండేళ్ళుగా పదిలో మెరుగైన ఫలితాలు వస్తుండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో గత ఆరు నెలలుగా స్పెషల్ క్లాసులపై దృష్టి సారిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు నెల ప్రారంభం నుంచే అటు సాధారణ క్లాసులతో పాటు స్కూల్ ప్రారంభానికి ముందు గంట, స్కూల్ అనంతరం మరో గంట అదనంగా పది పిల్లలకు క్లాసులు తీసుకుంటున్నారు. చదువులో వెనుకబడిన వారిని దృష్టిలో పెట్టుకుని ఈ స్పెషల్ క్లాసులు తీసుకుంటున్నట్లు జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎంపి శ్రీనాథ్ తెలియజేశారు. ముఖ్యంగా లెక్కలు, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో పూర్తిస్థాయిలో మార్కులు సాధించే అవకాశం ఉన్నందున వాటిపై మరింత దృష్టి సారిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే పబ్లిక్ పరీక్షల తరహాలో ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా పరీక్షల్లో ఏ మాత్రం మార్కులు తక్కువ వచ్చినా అలాంటి విద్యార్థులకు సైతం పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు రావాలని ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు...

సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇప్పటి వరకు కేవలం ఎర్రమంజిల్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. మిగిలినవి ఆచరణకు నోచుకోలేదు. అయితే ఈ ఏడాది పరీక్షల నిర్వహణ లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో (పరీక్షా కేంద్రాల్లో) సీసీకెమెరాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చెబుతున్నారు. కాగా రెండు విద్యాశాఖ మండలాల పరిధిల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం పబ్లిక్ పరీక్షలు రాసే కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలనే నిబంధన మాత్రం పాటిస్తున్నట్టు విద్యాశాఖ అధికారుల ద్వారా తెలిసింది.

అభినందనలు


ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అభినందిస్తున్న ఎర్రగడ్డ టీఆర్‌ఎస్ నేతలు

శ్రీనగర్‌కాలనీ: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం ఎర్రగడ్డ సీనియర్ కాంగ్రెస్ నేతలు దినేష్‌చౌదరి, అల్లువెంకటరెడ్డిలు అభినందించారు. కార్యక్రమంలో నేతలు అరవింద్, సాయికిరణ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఫకంజాలో వర్క్‌షాప్

బంజారాహిల్స్: ముఫకంజా ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా 'బిగ్ డాటా ఎనలటిక్స్ అండ్ డీప్ లెర్నింగ్'అనే అంశంపై ఏర్పాటు చేసిన వారం రోజుల వర్క్‌షాప్‌ను ఐఈఈఈ టీసీఎస్ చైర్మన్ డాక్టర్ పి. బాలప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

నియామకం


రూపకు నియామక పత్రాన్ని అందజేస్తున్న గురుదేవ్

వెంగళరావునగర్: శ్రీమహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు బి.రూపను నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఉమెన్స్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయం కోసం జాతీయ వేదిక నేషనల్ ప్రెసిడెంట్ ఎన్.గురుదేవ్ జీ ఆమెకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో రూప మాట్లాడుతూ సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి, సామాజిక న్యాయం జరిపించడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచిన జాతీయ, రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వేదిక జాతీయ అధ్యక్షులు గురుదేవ్ జీతో పాటు రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి చారి, గౌరవ అధ్యక్షులు చీమల శంకర్, బీసీ చైతన్య వేదిక వ్యవస్థాపకులు వీరవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం


పార్కులో సమస్యలు తెలుసుకుంటున్న కిలారి

వెంగళరావునగర్: డివిజన్‌లో ఉన్న అని పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కార్పొరేటర్ కిలారి మనోహర్ చెప్పారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. ఇందులో భాగంగా కాలనీ అసోసియేషన్ నేతలు ఆయనకు పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాలనీలో ఉన్న ప్రధాన పార్కులో వాకర్స్ ట్రాక్ దెబ్బతిందని తెలిపారు. దాంతో పాటుగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కుర్చీలు, బల్లాలు, గ్రిల్స్ విరిగిపోయినట్టు ఆయన దృష్టికి తెచ్చారు. పరికరాలు విరిగిపోవడం, వాకర్స్ ట్రాక్ పాడైపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వాటికి మరమ్మతులు చేయించాలని కార్పొరేటర్‌ను కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ కిలారి సాధ్యమైనంత త్వరలోనే అన్ని ఆట సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈఈ రవూఫ్, ఏఈ జమీల్, వార్డుకమిటీ మెంబర్లు శంకర్ ముదిరాజ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ షఫీ

రహమత్‌నగర్: డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కార్పొరేటర్ షఫీ ప్రత్యేక దృష్టి సారించారు. పలు బస్తీల్లో కొనసాగుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఆయన స్వయంగా పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలోనే హబీబ్‌ఫాతిమానగర్ లో జరుగుతున్న సీఆర్‌ఎస్ మెట్ల పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందని స్థానికుల నుండి వస్తున్న ఫిర్యాదు మేరకు తాను ఆకస్మిక పరిశీలించడం జరుగిందన్నారు. పర్యటనలో డివిజన్ టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎక్బాల్, నేతలు ముబీన్, అబ్దుల్ సమద్, ఫయాజ్, హబీబ్ ఆలాం తదితరులు పాల్గొన్నారు.

విభేదాలు సృష్టిస్తున్న వారిపై చర్యలు


కార్పొరేటర్ షఫీకి సమస్యను వివరిస్తున్న బస్తీ నేతలు

రహమత్‌నగర్: ఐకమత్యంగా నివసిస్తున్న తమ బస్తీలో ఎన్నికల పేరిట కొంత మంది వ్యక్తులు విభేదాలు సృష్టిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని టీఅంజయ్యనగర్ బస్తీ నేతలు కార్పొరేటర్ షఫీకి విన్నవించారు. శ్రీరాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం బస్తీ వ్యవస్థాపక అధ్యక్షురాలు లక్ష్మమ్మ, జీహెచ్‌ఎంసీ వార్డు కమిటీ సభ్యురాలు శివలక్ష్మీ, బస్తీ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ముబీన్‌లు కార్పొరేటర్ షఫీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా షఫీ మాట్లాడుతు బస్తీ సర్వతోముఖాభివృద్ధి కోసం బస్తీ వాసులు నిర్ణయం మేరకు ముందుకెళ్లాలని సూచించారు. త్వరలోనే బస్తీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాన్ని తీసుకుని ఎన్నికలు నిర్వహించాలా? వద్దా అని నిర్ణయిస్తామన్నారు. బస్తీ వాసులను తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తులపై చర్య తీసుకోవాలని పోలీసులు ఫిర్యాదు చేయనున్నట్లు షఫీ హామీ ఇచ్చారు.

కుట్టుమిషన్ల అందజేత



పంజగుట్ట: మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన వ్యక్తిగత డబ్బులతో కొనిచ్చిన కుట్టుమిషన్లను వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవిత గురువారం గౌరీశంకర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు అందజేశారు. ఎవరైనా సరే ఇక్కడ కుట్టు నేర్చుకోవచ్చని సూచించారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6
ఖైరతాబాద్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

బంజారాహిల్స్:	95055 07523
పంజగుట్ట:	98482 74231
ఖైరతాబాద్:	96525 66828
సోమాజిగూడ:	97053 47234
హిమాయత్‌నగర్:	9505590393



ముఫకంజాలో వర్క్‌షాప్ ప్రారంభం



వర్క్‌షాప్‌లో పాల్గొన్న డాక్టర్ బాలప్రసాద్ తదితరులు

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 3లోని ముఫకంజా ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా 'బిగ్ డాటా ఎనలటిక్స్ అండ్ డీప్ లెర్నింగ్' అంశంపై ఏర్పాటు చేసిన వారం రోజుల వర్క్‌షాప్‌ను ఐఈఈఈ టీసీఎస్ చైర్మన్ డాక్టర్ పి. బాలప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్‌లో నూతనంగా వస్తున్న మార్పులను సవివరంగా తెలియజేశారు. వీటి వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులతో పాటు అధ్యాపకుల మేథో మథనానికి పెంచడానికి దోహదపడతాయని నిర్వాహకులు ముఫకంజా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఖాన్ లతీఫ్ ఖాన్, గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్, డైరెక్టర్ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక వెనుక ద్వారాలు బంద్

- దోభీఘాట్ బస్తీకి వచ్చే దారిని విస్తరిస్తాం
- అత్యవసర వాహనాలకు వెనుక నుంచి అనుమతి
- పంజగుట్ట శ్మశాన వాటికలో మేయర్ పర్యటన


పంజగుట్ట శ్మశాన వాటికను పరిశీలిస్తున్న మేయర్ బొంతు రామోహన్

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 3లోని పంజగుట్ట హిందూ శ్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను గ్రేటర్ హైదరాబాద్ మేయర్ బొంతు రాంమోహన్ పరిశీలించారు. గురువారం ఆయన వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవిత, జీహెచ్ఎంసీ సర్కిల్-10(బి) డీఎంసీ సత్యనారాయణ, ఈఈ చిన్నారెడ్డి, ఫినిక్స్ బృందంతో కలిసి శ్మశాన వాటికలో జరుగుతున్న పనులు, నెలకొన్న సమస్యలపై బస్తీవాసులు, పోలీసులతో సమీక్షించారు.

గస్తీకి 18 మంది సెక్యూరిటీ గార్డులు...

శ్మశాన వాటికలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే దిశలో షిఫ్టుకు ఆరు మంది చొప్పున 18 మంది సెక్యూరిటీ గార్డులను వెంటనే నియమించాలని మేయర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. పోలీసులు సెక్యూరిటీ గార్డులతో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు గస్తీ నిర్వహించాలని సూచించారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 3 చట్నీస్ ఎదురుగా ఉన్న ప్రధాన ద్వారాన్ని మాత్రమే తెరిచి దేవరకొండ బస్తీవైపు ఉన్న గేటును, దోభీఘాట్ బస్తీ వైపు నూతనంగా గేటును నిర్మించాలని ఆదేశించారు. అయితే తమ రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని దోభీఘాట్ బస్తీవాసులు మేయర్ దృష్టికి తీసుకురాగా నాగార్జున సర్కిల్ వైపు నుంచి ఉన్న రోడ్డును విస్తరిస్తామని పక్కనే ఉన్న సురేందర్ లునియా స్థలంలో నుంచి కొంత స్థలాన్ని రోడ్డు కోసం తీసుకుంటామని అప్పుడు వాటర్ ట్యాంకర్లు, అంబులెన్స్‌లు సులువుగా లోపలికి వస్తాయన్నారు. కేవలం వాటర్ ట్యాంకర్లు, అంబులెన్స్‌లు మాత్రమే కొద్ది రోజుల వరకు ఈ గేటు నుంచి అనుమతిస్తామని అప్పటి వరకు అంతా నాగార్జున సర్కిల్ వైపు ఉన్న రోడ్డు నుంచి మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని సూచించారు. ఎక్కడైనా కూడా శ్మశాన వాటిక నుంచి మా బస్తీలోకి దారి వద్దని వాదిస్తారు కానీ ఇక్కడ పరిస్థితి విచిత్రంగా ఉందని బస్తీవాసులతో మేయర్ అన్నారు. శ్మశాన వాటిక నుంచి నడవడం ఎవరికి కూడా మంచిది కాదని కావాలంటే ఏ పండితులైనా అడిగి తెలుసుకోండని సూచించారు.

సమాధులపైనే ఓపెన్‌బార్లు...

పగలు, రాత్రి తేడా లేకుండా మందుబాబులు సమాదులపై, చెట్ల మధ్య కూర్చొని మద్యం సేవిస్తున్నారని ఫినిక్స్ ప్రతినిధులు ఫొటోలతో సహా మేయర్ ముందుంచగా పెట్రోలింగ్ పెంచాలని పోలీసులకు సూచించారు. ఈ శ్మశాన వాటికను అత్యంత అధునికంగా, మహాప్రస్థానం తరహాలో తీర్చిదిద్దుతున్నామని సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని ఈ నేపథ్యంలో ఏ ఒక్కరు కూడా పనులకు ఆటంకాలు కలిగించవద్దని లీడర్లు, కార్పొరేటర్, బస్తీవాసులకు, పోలీసులకు సూచించారు.

టైమ్స్ ఆఫ్ ఇండియా వైపు పార్కింగ్...

టైమ్స్ ఆఫ్ ఇండియా దిన పత్రిక కార్యాలయం నుంచి శ్మశానంలోకి గేటు ఏర్పాటు చేసి అక్కడ రెండు, మూడు అంతస్తుల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

దహనవాటికకు కరెంటు కట్...

శ్మశానంలో ఉన్న పాత విద్యుత్ దహనవాటికలో తమ సామాగ్రి ఉందని అయితే కరెంటు కట్ చేశారని ఫినిక్స్ ప్రతినిధులు ఆరోపించగా ఎందుకంటూ మేయర్ ఆరా తీశారు.రూ.7 లక్షల కరెంటు బిల్లు బకాయి ఉండటంతో కట్ చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. తక్షణం పునరుద్ధరించాలని ఆదేశించారు.

సంపు ఏర్పాటు చేస్తాం.. నీటి బిల్లు కట్టుకోండి

బంజారాహిల్స్ రోడ్ నెం.1లోని వెంగల్‌రావు పార్కు వెనుకాల ఉన్న పంజగుట్ట దోభీఘాట్ బస్తీలో రజకులు బట్టలు ఉతికే ఘాట్ వద్ద సంపు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని అయితే కరెంటు, నల్లా బిల్లులు చెల్లించుకోవాలని గ్రేటర్ మేయర్ బొంతు రామోహన్ సంబంధిత దోబీలకు సూచించారు. అందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.


దోభీలతో మాట్లాడుతున్న మేయర్

న్యూస్ బాక్స్

దూరవిద్యలో అడ్మిషన్లు

హిమాయత్‌నగర్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ కోర్సులలో చేరుటకు అడ్మిషన్లు జరుగుతున్నాయని సింధూ డిగ్రీ కాలేజ్ కో ఆర్డినేటర్ జేవీ చలపతి తెలిపారు. ఎస్ఎస్సీ, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారు ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంబీఏ, బిఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, పీజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు సెల్: 94916 34518, 99088 60079.

దొంగలు పడ్డారు...


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వీధి దీపాల ఇంజనీర్లు...

బంజారాహిల్స్: శ్రీకృష్ణానగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో దొంగలు పడి వీధి దీపాలు ఎత్తుకెళ్లారంటూ డీఈతో పాటు ఏఈ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల కొత్త ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయగా పాత వాటిని ఈ కమ్యూనిటీ హాల్లో భద్రపరిచామని అందులోఉన్న 500 బల్బులు ఎత్తుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత బైక్ నంబర్‌ను కూడా పోలీసులకు అందజేశారు.

వాక్‌వేకు రంగులు


వాక్‌వే గోడలకు రంగులు వేస్తున్న సిబ్బంది

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 3లోని కేబీఆర్ పార్కులో వాక్‌వేకు రెండువైపులా రంగులు వేసే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. వాక్‌వేను సుందరంగా తీర్చిదిద్ది రెండువైపులా గోడలు నిర్మించి రంగులు వేయాలని ఉన్నతాధికారులు ఆదేశించిన నేపథ్యంలో పనులు ప్రారంభమయ్యాయి.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లో జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ వెనుకాల కోట్లాది రూపాయల విలువైన సొసైటీ స్థలం చుట్టూ అక్రమ నిర్మాణాలు చేపడుతుండగా సమాచారం అందుకున్న సొసైటీ సిబ్బంది గురువారం నిర్మాణాలు ఆపి వాటిని కూల్చివేయించారు. ఓ షోరూం వెనుకాల సంబంధిత యజమాని గేటు ఏర్పాటు చేసి సొసైటీ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించగా సొసైటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ స్థలాన్ని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు, కమాండ్ కంట్రోల్ నిర్మాణం కోసం కేటాయించినట్లు సొసైటీ కార్యదర్శి హన్మంతరావు తెలిపారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ఖైరతాబాద్: డివిజన్‌లో రోడ్డు పనులను ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి గురువారం ప్రారంభించారు. ఖైరతాబాద్ లైబ్రరి చౌరస్తా నుంచి సెన్సేషన్ థియేటర్ వరకు ఉన్న రోడ్డులో మార్వాడీ చౌరస్తా నుంచి ఈద్గా వరకు రూ.18.5 లక్షలతో బీటీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వీనులవిందుగా బుర్రకథ


బుర్రకథ చెబుతున్న కళాకారులు

బంజారాహిల్స్: ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం జూబ్లీహిల్స్‌లోని బీవీబీపీ విద్యాశ్రమంలో బుర్రకథ వీనుల విందుగా సాగింది. అంతరించిపోతున్న కళలను వెలుగులోకి తీసుకొచ్చి నేటి తరానికి పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాలు తీసుకొస్తుంది. వీరాంజనేయ యుద్ధాన్ని కళాకారులు కళ్లకు కట్టారు.

సంక్రాంతి సంబురాలు అదుర్స్



ముగ్గులు వేస్తున్న చిన్నారులు





సోమాజిగూడ: జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రమంలో గురువారం సంక్రాంతి సంబురాలు అంబరాన్ని తాకాయి. సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు ముగ్గులు వేసి కనువిందు చేశారు. చిన్నారులకు స్కూల్ ప్రిన్సిపాల్ సి.రమాదేవి బోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. పాఠశాల ఉపాధ్యాయులంతా బోగిమంటలు ఏర్పాటు చేసి సరదాగా గడిపారు.

కుట్టుమిషన్ల అందజేత



మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న కార్పొరేటర్ మన్నె కవిత

పంజగుట్ట: మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన వ్యక్తిగత డబ్బులతో కొనిచ్చిన కుట్టుమిషన్లను వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవిత గురువారం గౌరీశంకర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు అందజేశారు. ఎవరైనా సరే ఇక్కడ కుట్టు నేర్చుకోవచ్చని సూచించారు.

అసలైన ఆదివాసీలకే సింగరేణి ఉద్యోగాలివ్వాలి



మాట్లాడుతున్న సోయం బాబురావు తదితరులు

పంజగుట్ట: సింగరేణి మైనింగ్ ప్రాంతంలో భూములు కోల్పోయిన అసలైన ఆదివాసీ నిర్వాసితులకే సింగరేణిలో ఉద్యోగాలు కల్పించాలని పలు ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఆ ప్రాంతంలో భూములు కోల్పోయిన వారంతా ఆదివాసీలేనని, పలువురు లంబాడీ ప్రజాప్రతినిధుల ఒత్తిడితో అక్కడి ఉద్యోగాలన్నీ లంబాడీలకు కేటాయించేందుకు చూస్తున్నారని, దానిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని వారు హెచ్చరించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాజీ ఎమ్మెల్యేలు సోయం బాబురావు, చందా లింగయ్య దొర మాట్లాడుతూ ఈ నెల 21 తేదీన ఉద్యోగ ఎంపిక పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సదరు ఉద్యోగానికి ప్రస్తుతం ఎస్ఎస్‌సీ అర్హత పెట్టారని, గతంలో కేవలం శరీర దారుఢ్యం పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చేవారని, అదే తరహాలో ఉద్యోగాలు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. 400 పోలీసు ఉద్యోగాలను నకిలీ ఏజెన్సీ సర్టిఫికెట్లతో పొందిన లంబాడీలను వెంటనే విధుల నుంచి తొలగించాలని, ఆ సర్టిఫికెట్లను రద్దు చేసి అర్హులైన ఆదివాసీలకు ఆ ఉద్యోగాలను కేటాయించాలని కోరారు. ఆదివాసీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, నక్సలైట్ల ముద్రవేసి చిత్రహింసలకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీ వరకు ఆయా డిమాండ్ల ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వివేక్ వినాయక్, వట్టం నారాయణ దొర తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై పోటీలు



పంజగుట్ట: వెంకటరమణ కాలనీలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్లోబల్ వార్మింగ్ గల కారణాలు, వాటి వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే నష్టాలు, వాహన కాలుష్యంపై క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రవీణ్‌కుమార్

ఖైరతాబాద్: జూబ్లీ హిల్స్ డివిజన్ మాదిగ సేవా సంఘం 2018 క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూళ్ల కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కాటూరి రమేష్, ప్రధాన కార్యదర్శి దెయ్యాల దాసు, ఉపాధ్యక్షుడు భవానిరమేష్, బెంజిమెన్, జి. ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

‘కోడి పందేలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఏపీ ప్రభుత్వానిదే’



మాట్లాడుతున్న జయసింహ

పంజగుట్ట: కోడి పందేల విషయంలో హైకోర్టు ఎన్ని సార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చివాట్లు పెట్టినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జయసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో న్యాయవాది శ్రేయ పరోపకారితో కలిసి జయసింహ మాట్లాడుతూ 26 డిసెంబర్ 2016న కోర్టు కోడిపందేలు చట్టవిరుద్ధమని తీర్పునిచ్చిందని, కోడి పందాలు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు కోడి పందేలు ప్రారంభించటం విడ్డూరంగా ఉందన్నారు. తాజాగా కోర్టు కోడి పందేలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పందాలు జరుగకుండా ఏపీ డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీలు, జిల్లాకలెక్టర్లు చూడాలని ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.

కూకట్‌పల్లి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కూకట్‌పల్లి:	97053 48167
బాలానగర్:	92905 93520
మూసాపేట:	90100 14344
కేపీహెచ్‌బీ కాలనీ:	97058 57777
మలేసియా టౌన్‌షిప్:	90101 13337
ఆల్విన్‌కాలనీ:	90102 02317
మోతీనగర్:	99083 62320
భాగ్యనగర్ కాలనీ:	90100 13692
ఓల్డ్ బోయిన్‌పల్లి:	97053 47205





దర్జాగా కబ్జా

భాగ్యనగర్‌కాలనీ: జయానగర్ కాలనీకి చెందిన స్థలాన్ని కొందరు కబ్జాచేసి భవనం నిర్మిస్తున్నారని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెలితే.. జయానగర్ లే అవుట్‌లోని బావి స్థలాన్ని ఖాళీగా వదిలేశారు. తరువాత బావిని పూడ్చి స్థలాన్ని కాలనీ అవసరానికి ఉపయోగించాలని నిర్ణయించారు. అయితే కొందరు ఖాళీ స్థలాన్ని ఫ్లాట్‌లుగా మార్చి విక్రయించడంతో కాలనీవాసులు అధికారులను ఆశ్రయించి ఆ స్థలంలో బోర్డులను ఏర్పాటు చేయించారు. కబ్జాదారులు బరితెగించి జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి నిర్మాణాలు చేపడుతుంటంతో మరోమారు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పను లను నిలిపి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కాలనీవాసులు కోరారు.

కాలనీకి చెందిన స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

ధర తక్కువ.. మోజు ఎక్కువ

- రోడ్డుపక్కన వస్తువులకు పెద్ద ఎత్తున డిమాండ్
- బ్రాండ్ వస్తువులకు ఏమాత్రం తీసిపోని వస్తువులు
- తెగకొనేస్తున్న యువత



రోడ్డు పక్కనే చవక ధరలకు విక్రయిస్తున్న వాచ్‌లను కొనుగోలు చేస్తున్న ఐటీ ఉద్యోగులు



కొనుగోలు చేసేందుకు వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ: బ్రాండెడ్ సంస్థల అనుకరణ ఉత్పత్తులు తక్కువ ధరల్లో లభిస్తుండటంతో కొనుగోలు చేసేందుకు యువత క్రేజ్ కనబరుస్తోంది. రోడ్డుపక్కనే జోరుగా సాగుతున్న విక్రయాలను చూస్తే అనుకరణలకు లభిస్తున్న ఆదరణ విస్తు గొలుపక మానదు. ప్రధానంగా కూకట్‌పల్లి జాతీయ రహదారితో పాటు హైటెక్‌సిటీకి వెళ్లే దారిలో ఉదయం, సాయంత్రం వేళల్లో అనుకరణ ఉత్పత్తుల విక్రయాల వద్ద రద్దీ నెలకొంటుండటం గమనార్హం.

వందలాది మంది ఐటీ ఉద్యోగులు, యువతీ, యువకులు విధులకు వెళ్లే సమయంలో రోడ్డుపక్కనే తక్కువ ధరలకు విక్రయిస్తున్న వస్తువులను, ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రముఖ బ్రాండ్ల అనుకరణలతో కూడిన గడియారాలు, బూట్లు, దుస్తువులు, కళ్లజోడ్లు కొనుగోలు చేసేందుకు యువత కూడా క్రేజ్ కనబర్చడంతో గంటల వ్యవధిలోనే వేలల్లో వ్యాపారం సాగిస్తున్నారు.

చేతి గడియారాలకు యమ క్రేజ్..

ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్‌లు ఉన్నా అందులో సమయం చూసుకునే వెసులుబాటు ఉన్నా.. చేతి గడియారాలకు మాత్రం క్రేజ్ తగ్గలేదని చెప్పవచ్చు. కూకట్‌పల్లి నుంచి హైటెక్‌సిటీకి వెళ్లే దారిలో గురువారం ఉదయం వరుసగా రోడ్డుపక్కనే ఎలాంటి హంగు, ఆర్భాటం లేకుండా గంటల వ్యవధిలో వేల రూపాయల విలువ చేసే చేతి గడియారాలను విక్రయించడం అక్కడున్న వారిని విస్మయానికి గురిచేసింది. చేతిగడియారాల తయారీలో పేరుగాంచిన సంస్థల ఉత్పత్తుల మాదిరిగానే (అనుకరణ) ఉన్న వాచ్‌లను బెల్ట్‌తో ఉంటే రూ.200లకు, చైన్‌తో ఉంటే రూ.300లకు విక్రయిస్తున్నారు. దీంతో యువతీ, యువకులు రోడ్డుపక్కనే తమ వాహనాలను నిలుపుకొని వాచ్‌లను ఎగబడి మరీ కొనుగోలు చేస్తున్నారు. మన్నిక విషయంలో పట్టింపులేదంటూ ముక్తాయిస్తుండటం ఇక్కడ విశేషం. యూజ్ అండ్ త్రో మాదిరిగానే చూడాలంటూ సలహాలు సైతం ఇస్తున్నారు. ఇక జర్కిన్‌లు, స్వెట్టర్లు, షూస్ వంటి వాటితో పాటు కళ్లజోళ్లు తదితర వస్తువుల విక్రయాలు సైతం రోడ్డుపక్కనే ఉదయం, సాయంత్రం వేళల్లో ఊపందుకుంటున్నాయి.

న్యూస్ బాక్స్

నేడు జేఎన్‌టీయూహెచ్‌లో రక్తదాన శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ: నేడు జేఎన్‌టీయూహెచ్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎన్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాంపస్‌లోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

జన్మదిన శుభాకాంక్షలు



భాగ్యనగర్‌కాలనీ: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వైయస్సార్‌సీపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బచ్చురాజు

కేపీహెచ్‌బీకాలనీ: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షుడు బచ్చురాజ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం శంభీపూర్‌రాజు నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గోలినాయుడు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. ఆయన తన నివాసంలో గురువారం వివేకానందనగర్, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీలకు చెందిన 50 మంది లబ్ధిదారులు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎం.లక్ష్మీబాయి, వీఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, చంద్రారెడ్డి, చంద్రకాంత్, శ్రీకాంత్, అక్తర్, భాస్కర్, వెంకట్‌రావు, కార్తీక్ రావు, కాశీనాథ్, రాజేందర్, భద్రయ్య, వెంకటస్వామి, సాగర్ రాము, శంకర్, క్రాంతి, లక్ష్మీ, అనురాధ, విజయలక్ష్మి, అంజలి పాల్గొన్నారు.


బాలానగర్ సీఐ బదిలీ

బాలానగర్: బాలానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల భిక్షపతిరావు బదిలీ అయ్యారు. భిక్షపతిరావును బాలానగర్ నుంచి సైబరాబాద్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సైబరాబాద్ పీసీఆర్‌లో పనిచేస్తున్న బి.కిషన్ కుమార్‌ను బాలానగర్ సీఐగా బదిలీపై వచ్చారు.

యోగా కేంద్రం నిర్మాణంపై హైకోర్టు స్టే

కేపీహెచ్‌బీకాలనీ: ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం కేటాయించిన భూమిలో యోగా కేంద్రం నిర్మాణాన్ని అడ్డుకోవాలని కోరుతూ కేపీహెచ్‌బీకాలనీకి చెందిన యు.శివప్రసాద్ హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు స్టే విధించింది. గురువారం శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర గృహనిర్మాణ మండలి కేపీహెచ్‌బీకాలనీలో మూడో ఫేజ్‌లోని రమ్యా గ్రౌండ్ వద్ద 2.39 ఎకరాల స్థలాన్ని ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం కేటాయించారని, గతంలో అధికారులు సదరు స్థలాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని యత్నిస్తే కోర్టు ద్వారానే అడ్డుకోవడం జరిగిందన్నారు. యోగా కేంద్రాన్ని నిర్మిచేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు టెండర్లు పిలిచి పనులను అప్పగించడంతో తిరిగి హైకోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం దాఖలు చేయగా దర్మాసనం జీహెచ్‌ఎంసీ చర్యలను తప్పుపడుతూ స్టే ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

నాలా ఆక్రమణల కూల్చివేత



నాలాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

భాగ్యనగర్‌కాలనీ: అంబీర్ చెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు వెళ్లే నాలా విస్తరణలో భాగంగా జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేతలను చేపట్టారు. నాలాపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ఇళ్లను నేలమట్టం చేశారు. బుధ, గురువారాలు రెండు రోజుల్లో ఏడు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ మంగతాయారు మాట్లాడుతూ.. నాలాలపై అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగిస్తున్నామన్నారు. నాలా విస్తరణలో భాగంగానే ఈ పక్రియను చేపట్టడం జరిగిందన్నారు. అయితే కబ్జా చేసి నిర్మాణం చేపట్టిన వారికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించేది లేదని ఆమె పేర్కొన్నారు. నాలాకు అడ్డుగా ఉన్న పట్టా దారులకు నష్టపరిహారం ఇవ్వటం జరుగుతుందన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి మనురాజ్, మశ్చేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కూలిపోయిన స్లాబ్



కూలిన భవనం సెట్రింగ్, స్లాబ్



వివరాలు తెలుసుకుంటున్న ఉప కమిషనర్ మంగతాయారు

కేపీహెచ్‌బీకాలనీ: నిర్మాణంలో ఉన్న ఓ భవనం స్లాబ్, సెంట్రింగ్ అకస్మాత్తుగా కూలి పక్కింట్లో పడడంతో కూకట్‌పల్లిలో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. గురువారం మధ్యాహ్నం మూడో అంతస్తులో స్లాబ్ సెంట్రింగ్ బాక్స్‌ల సపోర్టు ఊడి స్లాబ్, కాంక్రీట్ ఒక్కసారిగా పక్కింట్లో పడటంతో చుట్టుపక్కల వారు భవనం కూలిందేమోనని భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఉప కమిషనర్ మంగతాయారు అధికారులతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. యజమాని జీ ప్లస్ త్రీ అనుమతులు ఉన్నాయని బదులివ్వడంతో పత్రాలను తీసుకురావాలని చెప్పి సామగ్రిని సీజ్ చేశారు.

యజమాని నిర్లక్ష్యం, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంచార్జ్ ఏసీపీ మల్లిఖార్జున్, మనోరాజ్, దీపిక, వికాస్ ఉన్నారు.

ట్రాఫిక్ అడ్డంకుల తొలగింపు



షాపులను తొలగిస్తున్న పోలీసులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ రోడ్డులో ట్రాఫిక్ సాఫీగా సాగేందు కువీలుగా రోడ్లపై ఉన్న విక్రయ కేంద్రాలను పోలీసులు తొలగించారు. గురువారం మలేషియా సర్కిల్ సమీపంలోని ఎంఐజీ గృహాల వద్ద రోడ్డును ఆనుకొని ఏర్పాటు చేసిన టీ స్టాల్, వ్యాపార, వాణిజ్య కేంద్రాల బోర్డులను తొలగించాలని ఆయా షాపుల నిర్వాహకులకు సూచించారు. హైటెక్‌సిటీకి వాహనాలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో జేఎన్‌టీయూహెచ్ రోడ్డు ఎక్కువ రద్దీగా మారుతోంది. దీంతో రోడ్లకు ఇరువైపుల నిర్వహిస్తున్న వ్యాపారాల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'సైన్స్ ఒలింపియాడ్'లో భాష్యం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆల్విన్‌కాలనీ: జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పోటీ పరీక్షల్లో వివేకానందనగర్ కాలనీలోని భాష్యం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఆరు నుంచి పదో తరగతికి చెందిన డి.అనిష్, ఎం.సంజయ్, మేఘన, దిలీప్, అజయ్ బంగారు పతకాలు, శ్రీధర్, మాన్విక్, సాత్విక్, లోకేష్ వెండిపతకాలు రాజీవ్, రీతూ, దేవిశ్రీప్రకాష్, సాయిహేమంత్ కాంస్య పథకాలను సాధించారు. పాఠశాల సీఇఓ చైతన్య, జెడ్ఈఓ శిరీష, ఐఐటీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

7న చాత్తాద శ్రీవైష్ణవ సంఘం బంధు సమ్మేళనం

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్‌కాలనీ తులసినగర్ శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాస బంధు సమ్మేళనం ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు సంఘం నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివారికి ఉదయం హోమం, సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఆటలు, పాటల పోటీలు, మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అతిథులకు సన్మాన కార్యక్రమం, వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు శ్రీ వైష్ణవ సంఘం ప్రతినిధులు తెలిపారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



మియాపూర్: జీహెచ్ఎంసీ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. జేపీనగర్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఫుట్‌పాత్‌లను గురువారం టౌన్ ప్లానింగ్ అధికారి ఆధ్వర్యంలో తొలగించారు. రోడ్డును ఆక్రమించి ఫుట్‌పాత్‌లు నిర్మించడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు చెప్పారు. రోడ్డు పక్కన ఏలాంటి ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయకూడదని హెచ్చరించారు.

మహారాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

చందానగర్: దళితులపై దాడులకు నిరసనగా చందానగర్ గాంధీ విగ్రహం వద్ద టీమాస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మహారాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. టీమాస్ జిల్లా నాయకుడు సి.శోభన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం దాడులను అరికట్టడంలో విఫలమైందని,

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీమాస్ నాయకులు సాంబశివ, కె.కృష్ణ, శంకర్, శ్రీనివాస్, దళిత సంఘ నాయకులు నాగరాజు, సంతోష్, హన్మంత్‌రావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



ఎన్టీఆర్ విగ్రహం ముందు నాయకులు

భాగ్యనగర్‌కాలనీ: నిజాంపేటలోని సాయి గణేష్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సీసాలు వదిలి వెళ్లటంతో టీడీపీ నాయకులు విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా నాయలకులు హెచ్చరించారు. నాయకులు కె.శివ, కృష్ణమూర్తి, భాస్కర్‌రావు, రమేశ్, శ్రీనివాస్, ప్రసాద్, బ్రహ్మయ్య, ఎస్.వి.రావు, మస్తాన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తాగునీటి కలుషితాన్ని అరికట్టండి



స్థానికుల నుంచి సమస్యలను తెలుసుకున్న పన్నాల కావ్యరెడ్డి

కూకట్‌పల్లి: తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుడడంతో నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 2లోని ఎల్ఐజీ 184 నుంచి 190 వరకు గల లైన్లలోని తాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుందని స్థానికులు కార్పొరేటర్‌కు విన్నవించగా ఆమె గురువారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులను కోరారు. వార్డు కమిటీ సభ్యులు పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి, తులసిరెడ్డి, ఏరియా కమిటీ సభ్యులు సాంబయ్య, రాజిరెడ్డి, నాయకులు శ్రీమన్నారాయణ, జె.నారాయణ, కోటేశ్వరరావు, తోట రమేష్, సురేందర్‌రెడ్డి, గోపాల్, ఉపేం దర్, తుల్జారాం, సుబ్బారెడ్డి, నరసింహరావు, టి.సాంబయ్య పాల్గొన్నారు.

పార్కు చుట్టూ ఫెన్సింగ్ వేయండి.. కేపీహెచ్‌బీకాలనీ రోడ్డు నంబర్ 2, 3లో పన్నాల కావ్యరెడ్డి పర్యటించారు. పార్కు చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ స్థలాన్ని పరిశీలించి ప్రజలకు ప్రమాదం కలుగకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోట ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.



శాశ్వత మరమ్మతులు చేపట్టండి





వివేకానందనగర్‌కాలనీ వివేకానంద విగ్రహం ఎదుట హైవేపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మురుగు నీరు నిత్యం ఏరులై పారుతోంది. తూతూ మంత్రంగా పనులు చేయడంతో ఆ సమస్య తిరిగి పునరావృతం అవుతోంది. శాశ్వత మరమ్మతులు చేయాలి.

– పుల్లారెడ్డి, వివేకానందనగర్ కాలనీ
(వివేకానందనగర్ కాలనీ డివిజన్ వాట్సప్ గ్రూప్)

కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు



టమాటా 11, వంకాయ 23, బెండకాయ 31, పచ్చిమిరపకాయ 31, బజ్జీమిర్చి 25, కాకర కాయ 31, బీరకాయ 31, క్యాబేజి 14, ఫ్రెంచిబీన్స్ 28, క్యారెట్ 46, క్యాలీఫ్లవర్ 31, దొండకాయ 25, ఎఫ్.బీన్స్ 38, సీ.బీన్స్ 31, బీట్‌రూట్ 19, క్యాప్సికమ్ 44, బంగాళదుంప 16, కీరా 19, దోస 20, సొర కాయ 15, పొట్ల కాయ 13, కందగడ్డ 25, ఉల్లి పొరక 31, ఉల్లిగడ్డ 40, అరటి 8–9, చామ 41, ర్యాడిష్ 3–4, ఎస్. పొటాటో 19, గుమ్మడికాయ 13, నిమ్మ 12–16, మునగ 10–14, జీ.పీస్ 44.

శంభీపూర్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినోత్సవం సందర్భంగా మూసాపేట డివిజన్ వార్డు కమిటీ సభ్యులు, స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి తన మిత్రుడు పి.జగన్‌తో కలిసి ఆయన నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

– ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, స్నేహపురికాలనీ (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

క్యాలెండర్ ఆవిష్కరణ



బీజేపీ ఫతేనగర్ డివిజన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆవిష్కరించారు.

– బూరుగుపల్లి రామ్మోహన్, ప్రభాకర్‌రెడ్డి నగర్
(ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

'హ్యాపిడేస్'లో సంక్రాంతి సంబురాలు



నిజాంపేట రోడ్డు బృందావన కాలనీలోని హ్యాపీడేస్ పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో పండుగ సంబురాలు చేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ రాణి చిన్నారులకు సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు మణి, స్వాతి, రమ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం



చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు ఎం.భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకుడు చిరుమర్తి రాజు మాదిగ పాల్గొన్నారు.

– చిరుమర్తి రాజు, రామకృష్ణానగర్
(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి కూకట్‌పల్లి డివిజన్‌లోని హనుమాన్ నగర్ కమ్యూనిటీ హాలులో ఈ నెల 5న సందయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా కో–ఆర్డినేటర్ రాజు యాదవ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శేరి లింగంపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. కళ్లజోళ్లు, మందులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

బస్ షెల్టరా.. పార్కింగ్ జోనా..?





మూసాపేట డివిజన్ కబీర్‌నగర్ బస్ షెల్టర్‌లో కొన్ని రోజుల నుంచి ప్రయాణికులు నిలబడేందుకు వీలు లేకుండా ప్రైవేటు బస్సులు, ఆటోలను నిలుపుతున్నారు. దాంతో ప్రయాణికులు దుకాణాల ముందు, చెట్ల కింద, రోడ్లపై నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

– గొట్టె జనార్దన్, అవంతినగర్
(మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూప్)

ప్రమాదకరంగా రోడ్డు

ఎస్పీనగర్‌లో రోడ్డు పనులు పూర్తి చేసినా రాళ్లు, మట్టిని రోడ్డుపై కుప్పలుగా వేశారు. రోడ్డుకు అడ్డంగా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు.

– రఘుపతి, ఎస్పినగర్
(ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)





మట్టిని తరలించి రోడ్డు నిర్మించండి





బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఆ పనులు చేపట్టి నెల రోజులు అవుతోంది. పనులు నిర్వహించక ముందు చక్కగా ఉన్న రోడ్డు కాస్తా తవ్వి మట్టి పోయడంతో ఆ రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడ మట్టి కుప్పలు, ఇసుక పేరుకుపోయింది. అధికారులు స్పందించి మట్టిని తొలగించి రోడ్డును నిర్మించాలి.

– రాము, శ్రీశ్రీనగర్ కాలనీ
(బాలానగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6
ఎల్‌బీ నగర్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఎల్‌బీనగర్:	97053 48170
వనస్థలిపురం:	97053 47239
హస్తినాపురం:	98486 15080
నాగోలు:	97053 47243
హయత్‌నగర్:	97053 47240
చైతన్యపురి:	97053 47248
చంపాపేట:	97053 47247
లింగోజిగూడ:	99088 97830
మన్సూరాబాద్:	98663 67971
జిల్లాకోర్టు:	73965 07050



విద్యార్థులు చట్టాలను తెలుసుకోవాలి

రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదర్‌సాహెబ్

మన్సూరాబాద్: విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదర్‌సాహెబ్ పేర్కొన్నారు. ఎల్‌బీనగర్‌లోని రాజీవ్‌గాంధీ ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి మాట్లాడుతూ... విద్యార్థులు తప్పులను తెలిసి చేసినా.. తెలియక చేసినా శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. ఒకసారి శిక్షకు గురైతే భవిష్యత్తు అంధకారం అవుతుందని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపినా, బాల్య వివాహాలు చేసుకున్నా, బాల కార్మికులుగా వెళ్లినా నేరమని విద్యార్థులకు సూచించారు. న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది సుభాషిణి, అరుణ, కళావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదర్‌సాహెబ్

దర్గాగా చెరువు భూమి కబ్జా

నదుర్‌నగర్ చెరువు భూమి కబ్జాకు గురవుతోంది. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని తపోవన్‌కాలనీ, గ్రీన్‌పార్కు కాలనీ వరకు చెరువు విస్తరించి ఉంది. ఈ రెండు కాలనీల శివారులో ఉన్న చెరువు భూమిపై అక్రమార్కుల కన్ను పడింది. చెరువు చుట్టూ గతంలో అధికారులు ఫెన్సింగ్ (ఇనుప కంచె)ను ఏర్పాటు చేశారు. అక్రమార్కులు కంచెను తొలగించి దూర ప్రాంతాల నుంచి టిప్పర్లలో మట్టిని తీసుకొచ్చి చదును చేస్తూ ఆక్రమించేస్తున్నారు. దీంతో విశాలమైన చెరువు భూమి రోజురోజుకు కుంచించుకుపోతున్నది.


భూమిని కబ్జా చేసి కట్టడాలు చేపడుతున్న దృశ్యం


ఇనుప కంచె తొలగించి మట్టిపోసి చెరువు భూమిని కబ్జా చేసిన దృశ్యం

లింగోజిగూడ: ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న భూమిలో కొందరు యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటివరకు 20 ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా మరికొందరు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అన్యాక్రాంతమవుతున్న చెరువు భూమినికి కాపాడాలని శివారు కాలనీ వాసులు రెవిన్యూ, ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కానరాని నెక్లెస్ రోడ్డు

నదుర్‌నగర్ చెరువు చుట్టూ 30 ఫీట్ల వెడల్పుతో నెక్లెస్ రోడ్డును నిర్మించి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని 1997లో అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అప్పట్లోనే తపోవన్‌కాలనీ నుంచి ఐఎస్‌సదన్ డివిజన్ వరకు చెరువు పక్క నుంచి స్థలాన్ని కేటాయించి ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. దాదాపు 3 కిలో మీటర్ల మేర రోడ్డు భూమి అన్యాక్రాంతమవడంతో ఆనవాలే లేకుండా పోతోంది.

కంచెను ఏర్పాటు చేయాలి



చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచెను పలుచోట్ల కొందరు తొలగించారు. వెంటనే ఇనుప కంచెను ఏర్పాటు చేసి కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి. చెరువు చుట్టూ నెక్లెస్‌రోడ్డును నిర్మించి ప్రజలకు ఉపయోగకరంగా అభివృద్ధి చేయాలి.

– కె.జైపాల్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు, గ్రీన్‌పార్కు కాలనీ

పట్టించుకోవడం లేదు



చెరువు వెంట భూమిని కొందరు ఆక్రమించుకుని ప్లాట్లుగా మారుస్తున్నారు. మరి కొందరు రేకుల షెడ్ల నిర్మాణం చేపట్టారు. నెక్లెస్ రోడ్డు కోసం కేటాయించిన భూమి మాయమైంది. ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇటీవల జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశాం.

– జగన్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

సమన్వయ లోపం



కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడే విషయంలో రెవిన్యూ, ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య సమన్వయం లోపం నెలకొంది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించడం వల్లే భూమి కబ్జాకు గురవుతోంది. అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేశాం.

– కె.మోహన్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, గ్రీన్‌పార్కుకాలనీ

హద్దులు ఏర్పాటు చేస్తేనే...

చెరువు భూమి ఆక్రమణకు గురవుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని ఇరిగేషన్, రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇరు శాఖల అధికారులు చెరువు హద్దులను ఏర్పాటు చేస్తే చెరువు చుట్టూ భూమి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తాం.

– విజయకృష్ణ, ఎల్‌బీనగర్ డీసీ

న్యూస్ బాక్స్

నేడు ఎల్‌బీనగర్‌కు మంత్రి కేటీఆర్ రాక

ఎల్‌బీనగర్: మిషన్ భగీరథ కింద నిర్మించిన రిజర్వాయర్‌ల ప్రారంభోత్సవానికి శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి రానున్నారు. ఉదయం 10 గంటలకు సాహెబ్‌నగర్ రిజర్వాయర్‌ను ఆయన ప్రారంభిస్తారు.

బాల కార్మికులకు విముక్తి

హయత్‌నగర్: నిబంధనలకు విరుద్ధంగా బాలకార్మికులతో పనిచేయిస్తున్న ఓ ఫర్నీచర్ తయారీ కేంద్రం యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నలుగురు బాల కార్మికులకు విముక్తి కల్పించారు. హయత్‌నగర్ పోలీసుల సమాచారం మేరకు... హయత్‌నగర్ డివిజన్ సత్యానగర్‌లోని ఆనంది ఫర్నీచర్ తయారీ కేంద్రంలో యజమాని నలుగురు బాల కార్మికులతో గుట్టుగా పని చేయించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ వెంకటేష్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఫర్నీచర్ తయారీ కేంద్రంపై దాడి చేసి తకల్ దీప్, రాహుల్ కుమార్, సంతోష్ కుమార్,రాజేష్‌లకు విముక్తి కలిగించారు. వారిని చైల్డ్ హోంకు తరలించిన పోలీసులు బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమాని పంకజ్ కుమార్‌పై కేసు నమోదు చేశారు.

అక్రమంగా నిర్వహించే అనాథ ఆశ్రమాలపై కేసులు పెడతాం

రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి దేవేంద్రాచారి

హస్తినాపురం: ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అనాథ పిల్లలను నిర్బంధిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెడతామని రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఎ.దేవేంద్రాచారి హెచ్చరించారు. గురువారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ... డిసెంబర్ 31లోపు అనాథ పిల్లలను సంరక్షించే ఆశ్రమాల వారు లైసెన్సు తీసుకోవాలని నోటీసులు ఇచ్చినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. అలాంటి వాటిని గుర్తించి అందులో ఉన్న పిల్లలను తరలించి నిర్వాహకులపై కేసులు పెట్టినట్లు ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అనాథ ఆశ్రమాలపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు దేవేంద్రాచారి హెచ్చరించారు.

ఏరియా ఆస్పత్రిలో 'కార్పొరేట్' స్థాయి వసతులు: ఎమ్మెల్యే కృష్ణయ్య

వనస్థలిపురం: వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిని అభివృద్ధి చేసి కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అన్నారు. వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తన నిధులు రూ. 12.20 లక్షలతో కొనుగోలు చేసి ఇచ్చిన అంబులెన్సును గురువారం స్థానిక కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, జిట్టా రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి తనస్థాయిని పెంచుకుందని, పేద, మధ్య తరగతి ప్రజలు ఆస్పత్రి సేవలను వినియోగించు కోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అంబులెన్సు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. అంబులెన్సు అవసరమైనవారు ఫోన్: 040 24240755లో సమాచారమిస్తే వారి ఇంటి ముంగిట్లోకి వస్తుందన్నారు. ఒకవేళ రాని పక్షంలో తనకు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆస్పత్రిలో 24 గంటలు ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉంటా రన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగభూషణం, ఆర్ఎంఓ కమల, నాయకులు ఎం.చంద్రరావు, జగదీశ్‌కుమార్, తోట వెంకటేశ్వర్లు, గుజ్జ కృష్ణ, సంజయ్‌కుమార్, రాంమోహన్, అంజిబాబు, వెంకటేశ్వర్‌రావు, నాగమణిరెడ్డి, సరస్వతి, నిర్మల, రంజిత్‌గౌడ్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.


అంబులెన్స్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, చిత్రంలో కార్పొరేటర్లు లక్ష్మీప్రసన్న, రాజశేఖర్‌రెడ్డి

కాంగ్రెస్ సొమ్ము.. టీఆర్ఎస్ సోకు!

- కాంగ్రెస్ పాలనలోనే రిజర్వాయర్ల నిర్మాణానికి నిధులు
- కాంగ్రెస్ నేతలకు సీఎం అపాయింట్ ఇవ్వకపోవడం దారుణం
- మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


ప్రవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: శివారు ప్రాంత ప్రజల దాహార్తి తీర్చేందుకు 2014లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు రూ. 1765 కోట్లు వెనక్కిపోకుండా తాము కాపాడామని... ఆ నిధులతో రిజర్వాయర్లు, పైప్‌లైన్లు నిర్మించి మిషన్ భగీరథగా పేరు మార్చడం ఎంత వరకు సమంజసమని ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై గురువారం ఆయన ఎల్‌బీనగర్‌లో ప్రవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి మాట్లాడుతూ... దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి, మాజీ సీఎంలు రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిల సహకారంతో అప్పటి శివారు ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలంతా కలసి అప్పటి మంత్రులు సర్వే సత్యనారాయణ, జైపాల్‌రెడ్డిల సహకారంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జేఎన్ఎన్‌యూఆర్‌ఎం, హడ్కో కింద సుమారు రూ. 1765 కోట్లను మంజూరు చేయించాయని తెలిపారు. ఆ నిధులు వెనక్కి పోకుండా అప్పటి జలమండలి ఎండీ జగదీశ్వర్‌ను కలసి వినతి పత్రం అందజేశామని గుర్తుచేశారు. హడ్కో నిధులకు పేరు మార్చి మిషన్ భగీరథ పథకంగా ప్రస్తుతం శివారు ప్రాంతాల్లో రిజర్వార్లు, పైప్‌లైన్లు నిర్మించారన్నారు. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పనులు చేసి తామే చేశామని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. తాము కష్టపడి తెచ్చిన నిధులకు రూ. 200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సొమ్ము కాంగ్రెస్‌ది అయితే సోకు టీఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఆర్టీఐ కింద తాము దరఖాస్తు చేసి పూర్తి వివరాలు సేకరించామని సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. హడ్కో నిధుల్లో ఎల్‌బీనగర్‌కు రూ. 325.17 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో 12 రిజర్వాయర్లు, నూతన పైప్‌లైన్లను నిర్మించారన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమా?

తాము తెచ్చిన నిధులకు మిషన్ భగీరథ పేరు పెట్టడం సిగ్గమాలిన చర్య అని అని సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రిని కలవడానికి తాము 90 రోజులుగా ప్రయత్నాలు చేసినా తమకు అపాయింట్ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు లింగాల నాగేశ్వరావు, బీచినేపల్లి వెంకటేశ్వరావు, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సుమన్‌గౌడ్, ఆడాల రమేష్, కొప్పుల నర్సింహరెడ్డి, రాజిరెడ్డి, రాహుల్‌గౌడ్ పాల్గొన్నారు.

నియామకం

నాగోలు: ఫస్ట్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా ఎల్‌బీనగర్‌కు చెందిన ఎం.లక్ష్మీజగదీశ్వరిని నియమిస్తూ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ నేషనల్ కమిటీ డైరెక్టర్ రియాజ్‌షేక్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం కొత్తపేట శివగంగకాలనీలోని కార్యాలయంలో పలువురు ఆమెను అభినందించారు. హ్యూమన్ రైట్స్ సభ్యులు అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నాగలక్ష్మీ, అరుణగౌడ్, కవితాగౌడ్, వేదకీర్తి, పరమేశ్ పాల్గొన్నారు.

'అభివృద్ధి'లో భాగస్వామ్యం కావాలి

హస్తినాపురం: ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ అధికారులకు సూచించారు. గురువారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని షిర్డీ సాయినగర్‌లో రూ. 3.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. పద్మానాయక్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దినకర్‌రావు, నేతలు నగేశ్‌గౌడ్, నాగేశ్వరరావు, నర్సింహ్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ పరిధి బండ్లగూడలోని జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ అర్జున్‌ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జీఎస్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, హెచ్‌ఓడీ ఎన్.శ్రీధర్ ఆవిష్కరించారు. నేతలు కె.ప్రేమ్‌చంద్, వెంకటేశ్వర్‌రావు, మహేశ్, మందిర సత్యనారాయణ, చక్రేశ్వర్, శ్రీనివాసరావు, శివశంకర్, ఆనంద్‌కుమార్, మల్లేష్, గోఖలే, అజయ్‌కుమార్, నాగేందర్, కామేశ్వర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు


డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొటర్ జిన్నారం విఠల్‌రెడ్డి

చైతన్యపురి: కాలనీల్లో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చైతన్యపురి కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి అన్నారు. హనుమాన్‌నగర్ కాలనీలో కొన్ని రోజులుగా డ్రైనేజీ పైపులు నిండి మురుగునీరు రోడ్లపై పారుతోందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం గల్ఫర్ వాహనం తెప్పించి డ్రైనేజీ పైపులు శుభ్రం చేయించారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అవసరమైతే నూతన డ్రైనేజీ పైపులైను వేయిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పవన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 38 కేసులు నమోదు



డ్రంకన్ డ్రైవ్‌లు పట్టుబడిన వారిలా...

నాగోలు: ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో 38 కేసులు నమోదయ్యాయి. నిబంధనలు పాటించకుండా మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కోర్టు మొత్తం రూ. 52 వేల జరిమానా విధించింది. నలుగురు వ్యక్తులు జైలుకు వెళ్లగా మరో నలుగురికి ట్రాఫిక్ సర్వీస్ రూల్స్ విధించింది. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జనరంజకంగా టీఆర్ఎస్ పాలన

చంపాపేట: అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం జనరంజక పాలనను అందిస్తోందని టీఆర్ఎస్ పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి ముద్దగౌని రాంమోహన్‌గౌడ్ అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని ఆనంద్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ఎల్‌బీనగర్ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంమోహన్‌గౌడ్ మాట్లాడుతూ... రూ. 325 కోట్లతో బీఎన్‌రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి రిజర్వాయర్‌ను ప్రారంభించటానికి శుక్రవారం రాష్ట్ర మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని 13వ డివిజన్‌ల నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేయాల్సిన బాధ్యత డివిజన్ కార్పొరేటర్‌లు, నాయకులపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామ రమణారెడ్డి, ముద్రబోయిన శ్రీనివాసరావు, సామ తిరుమల్‌రెడ్డి, చెర్కు సంగీత, విఠల్‌రెడ్డి, పద్మానాయక్, లక్ష్మీప్రసన్న, సాగర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రవీణ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రామన్న, భాస్కర్‌సాగర్, రాంనర్సింహ్మాగౌడ్, డివిజన్ పార్టీ అధ్యక్షులు, వార్డు, ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేస్తాం


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాగర్‌రెడ్డి

నాగోలు: ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులు వెంటనే పూర్తి చేస్తామని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ జి.వి.సాగర్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తపేట డివిజన్ భరత్‌నగర్ కాలనీలో వారం క్రితం ప్రైవేటు కేబుల్ వైరు వారు అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టడంతో మంచినీటి పైపులైన్‌లు పగిలి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సాగర్‌రెడ్డి వెంటనే జీహెచ్‌ఎంసీ సిబ్బందితో మాట్లాడి ప్రజలు, కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లెపాక యాదగిరి, డివిజన్ అధ్యక్షులు రాగిరి ఉదయ్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, రంగారెడ్డి, నిఖిల్, కళ్యాణ్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

సిరియా అనాథ ఆశ్రమ నిర్వాహకురాలిపై కేసు నమోదు

హస్తినాపురం: ఎలాంటి అనుమతులు లేకుండా అనాథ పిల్లలను నిర్బంధించిన సిరియా అనాథ ఆశ్రమ నిర్వాహకురాలిపై వనస్థలిపురం పోలీసులు క్రి కేసు నమోదు చేశారు. వనస్థలిపురం ఎస్ఐ శివాజిరెడ్డి సమాచారం మేరకు... వనస్థలిపురంలో ఉన్న సిరియా అనాథ ఆశ్రమంలో 28 మంది అనాథ పిల్లలు ఉన్నారన్నారు. వారిని అక్రమంగా ఉంచిన సంస్థ నిర్వాహకురాలు జోగుల అర్చనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ అధికారి దేవేంద్రాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులోఉంది.



స్వచ్ఛత దిశగా..



హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఖాద్రీ కాలనీలో కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా పద్మానాయక్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో అంజాద్‌అలీ, నాగేశ్వర రావు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

– పద్మానాయక్, కార్పొరేటర్
(హస్తినాపురం వాట్సప్ గ్రూప్)

ఘనంగా ఇరుముడి



బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సిరిపురం కాలనీలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గురువారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ప్రజాస్వరాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలే జగన్నాథం పాల్గొన్నారు. పూజలో సురేష్, అభిషేక్, అనిల్, కిరణ్, సతీష్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

(బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీన్‌దయాల్ అంత్యోదయ యోజన పథకంలో భాగంగా మెప్మా, జీహెచ్‌ఎంసీ, తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సాబ్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ డి.అనిల్ తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (హెల్త్ అసిస్టెంట్స్) కోర్సులో దిల్‌సుఖ్‌నగర్ చైతన్యపురిలోని స్పేస్ ఆసుపత్రిలో మూడున్నర నెలలు శిక్షణ ఇస్తామని, కోర్సు అనంతరం ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగావకాశాల కల్పిస్తామన్నారు. ఈనెల 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని 18–35 మధ్య వయసు కలవారు అర్హులన్నారు. ఫోన్: **8142353283**లో సంప్రదించాలన్నారు.

– డి.అనిల్ (చైతన్యపురి వాట్సప్ గ్రూప్)

శ్రీమతి తెలంగాణ బ్రోచర్‌ను ఆవిష్కరించిన గవర్నర్



నాగోలు: కైర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే శ్రీమతి తెలంగాణ బ్రోచర్‌ను గవర్నర్ నరసింహన్ దంపతులు గురువారం తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. సంస్థ ఫౌండర్ అధ్యక్షురాలు లక్ష్మీజగదీశ్వరి మాట్లాడుతూ తెలంగాణలోని మహిళలందరికి సముచిత గౌరవం ఇచ్చేందుకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కైర ఫౌండేషన్ సభ్యులు చెరుకు రామకృష్ణగౌడ్, వేదకీర్తి, వి.లక్ష్మీ, సామ్రాజ్యలక్ష్మీ, వాణి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం/సరూర్‌నగర్ రైతు బజార్లలో కూరగాయల ధరలు... టమాటా 10, వంకాయ 15, బెండకాయ 31, పచ్చిమిర్చి 30, కాకరకాయ 30, బీరకాయ 30, క్యాబేజీ 13, బీన్స్ 28, క్యారెట్ 46, దొండకాయ 13–25, చిక్కుడుకాయ 35, గోకరకాయ 30, బీట్‌రూట్ 19, క్యాప్సికం 40, ఆలుగడ్డ 16, దోసకాయ 20, సొరకాయ 15

గమనిక: ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

7న కొత్తపేటలో ముగ్గుల పోటీలు

కొత్తపేట డివిజన్ మారుతీనగర్ డెవలప్‌మెంట్ అసోసియేషన్, కాంగ్రెస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జైన్ మందిర్ ఎదురుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఫోన్: **9000687987, 9440609331** నెంబర్లలో సంప్రదించవచ్చు.

– రాహుల్‌గౌడ్, కొత్తపేట, (కొత్తపేట వాట్సప్ గ్రూప్)

పనులు పూర్తయినా ఇలాగేనా..?



కొత్తపేట డివిజన్ భరత్‌నగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో ప్రైవేటు వ్యక్తులు ముఖద్వారం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 20 రోజుల నుంచి నిర్మాణం పనులు చేపట్టి కాలనీకి వెళ్లకుండా అడ్డంగా కట్టెలు పేర్చడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఈ విషయంపై కలుగజేసుకుని అడ్డంగా ఉన్న కట్టెలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

– షరీఫ్, భరత్‌నగర్‌కాలనీ (కొత్తపేట వాట్సప్ గ్రూప్)

సిబ్బందితో స్వచ్ఛ ప్రమాణం



స్వచ్ఛదూతలు, ఎస్‌ఎఫ్‌ఏల సమన్వయంతో స్వచ్ఛ హైదరాబాద్ సాధ్యమవుతుందని సర్కిల్–5 డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య, ఏఎంహెచ్‌ఓ అన్నారు. సరూర్‌నగర్ సర్కిల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. అనంతరం సిబ్బందితో స్వచ్ఛ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

– మల్లిఖార్జున్
(ఎల్‌బీనగర్ వాట్సప్ గ్రూప్)

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

కొత్తపేట మారుతీనగర్‌లోని మహిళా మండలిలో శుక్రవారం శ్రీసాయి శ్రీనివాస మెడికల్ డిస్ట్రిబ్యూటర్ లయన్స్‌క్లబ్ చైర్మన్ విజయరంగా శ్రీలక్ష్మి మహిళా మండలి అధ్యక్షురాలు కామాక్షమ్మ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 9 నుంచి 2 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ లయన్స్‌క్లబ్ సదరం ఐ ఆసుపత్రి సహకారంతో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు చేయిస్తామన్నారు.

(నాగోలు డివిజన్ వాట్సప్ గ్రూప్)

శబరిమలకు స్వాములు



హయత్‌నగర్‌లోని అయ్యప్ప ఆలయంలో 40 రోజుల పాటు దీక్ష చేసిన పలువురు అయ్యప్ప స్వాములు గురువారం గురుస్వామి గుజ్జుల జనార్దన్ ఆధ్వర్యంలో శబరిమలకు బయలుదేరారు. కళ్లెం పెంటారెడ్డి, శంకర్‌రెడ్డి, బొమ్మిడి యాదిరెడ్డి, రంగారెడ్డి, చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– ఎస్.హరిబాబు (హయత్‌నగర్ వాట్సప్ గ్రూప్)

అప్రకటిత కోతతో అవస్థలు



హయత్‌నగర్‌లోని జీస్కూల్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ కోత విధించడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేసిన అధికారులు ముందుగా ప్రకటించకపోవడంతో విద్యుత్ కోసం పడిగాపులు కాయాల్సి వచ్చింది. విద్యుత్ సరఫరా నిలిపివేసే ముందు సమాచారం ఇవ్వాలని కోరుతున్నాం.

– ఎస్.హరిబాబు
(హయత్‌నగర్ వాట్సప్ గ్రూప్)

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం । జనవరి । 5 । 2018
6
మహేశ్వరం



దివ్యాంగులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు: దివ్యాంగుల శ్రేయస్సు కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనేగౌని అశోక్‌గౌడ్, జెడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి సూచించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు భవిత కేంద్రంలో గురువారం దివ్యాంగుల తల్లిదండ్రులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆట వస్తువులు, ప్లేటు కిట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, రిజర్వేషన్ల సౌకర్యాలను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రతి గురువారం మండల కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. భవిత కేంద్రాలకు దాతల సహకారంతో రంగులు వేయించి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు రమేష్, బాలాజీ, ప్రధానోపాధ్యాయులు నర్సింహా, పీఆర్టీయూ జనరల్ సెక్రటరీ తిరుమలేష్, ఉపాధ్యాయులు భిక్షపతి, సుగుణమ్మ, కాంగ్రెస్ మండల రైతు సెల్ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగ విద్యార్థినులకు ఆట వస్తువులను అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

దేశ ఖ్యాతిని చాటిన వివేకానంద

మహేశ్వరం: నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విశ్వహిందు పరిషత్ సంభాగ్ కార్యదర్శి చింతల వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో గడికోట మైదానంలో ఏబీవీపి ఆధ్వర్యంలో వివేకానంద 155వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు ముగిశాయి. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వామి వివేకానంద ధైర్యశాలి అని, భారత దేశ కీర్తిని,గొప్పదనాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. మహేశ్వరంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మహేశ్వరం ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో ప్రతిభకనబర్చిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. అంతకు ముందు పలు క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ భక్తి గీతాలు అలపించి అందరిని అలరించారు. కార్యక్రమంలో మహేశ్వరం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ తిరుమల చారి, ఏబీవీపీ నాయకులు శ్రీరామ్, దిలిప్, రమేష్ నాయక్, దేవేందర్, శివకుమార్, మహేందర్, శివ, నవీన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందకుంటున్న క్రీడాకారులు



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

న్యూస్ బాక్స్

శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కందుకూరు: నాగార్జునసాగర్‌లో 6, 7 తేదీల్లో నిర్వహించన్ను ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌కు నివాళులర్పించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంద పెద్ద నర్సింహ, మండల అధ్యక్షుడు బుడ్డోని నర్సింహ మాట్లాడారు.ఏబీసీడీ వర్గీకరణ సాధించడంతో పాటు, చెప్పులు కుట్టేవారు, డప్పు కొట్టే వారికి నెలకు రూ.2 వేల పింఛన్ అందించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలన్నారు. రెండు రోజుల శిక్షణకు మాదిగలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కె.అంజయ్య, యు.యాదయ్య, శేఖర్, గూడూరు జంగయ్య, మల్లేష్, సుధాకర్ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

మలక్‌పేట:

అసంపూర్తి పనులతో ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. అధికారుల పర్యవేక్షణ కొరవడి, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజన లేదని అక్బర్ బాగ్ డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీవాసులు పేర్కొంటున్నారు. మొఘల్ మహల్ సమీప లైన్‌లో ఇటీవల కొత్త డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేశారు. నాణ్యత ప్రమణాలు పాటించకుండా, కాంట్రాక్టర్ ఇష్టానుసారం పనులు అడ్డగోలు పూర్తి చేశారని కాలనీవాసులు వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మహేశ్వరం: నేడు (శుక్రవారం) మండల కేంద్రంలో మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీఓ నీరజా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 10:30 నిమిషాలకు ప్రారంభమవుతుందన్నారు. సమావేశానికి ఎంపీటీసీ, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.



మండల పరిధిలోని మాణిక్యమ్మగూడ- నల్ల చెర్వు తండా రోడ్డు గుంతల మయంగా మారి, కంకర తేలి వాహనాలు వెళ్తుంటే దుమ్ము వస్తోంది.రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేయాలని గ్రామ, తండావాసులు కోరుతున్నారు. -మహేశ్వరం:

'ధర్మదీక్ష'ను విజయవంతం చేద్దాం

బడంగ్‌పేట్: ఉపాధ్యాయుల కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్ఈపీఎస్ఈయూ) రంగారెడ్డి జిల్లా కోశాధికారి ఎం.డి.బషీర్ పిలుపునిచ్చారు. గురువారం బడంగ్‌పేట, బాలాపూర్, నాదర్‌గుల్, గాంధీనగర్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులతో కలిసి దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ... ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో పది వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలతో అయుత ధర్మదీక్ష బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అంతేకానీ భిక్షకాదు అని ఆయన స్పష్టం చేశారు. 13 ఏళ్ల క్రితం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఈ నూతన పెన్షన్ విధానాన్ని సామాజిక భద్రతలేని చిల్లర స్కీంగా ఆయన అభివర్ణించారు. నూతన పెన్షన్ విధానం వల్ల చనిపోయిన ఉద్యోగి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సహకారం, భరోసా లేదని వాపోయారు. పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

అధికారిక కార్యక్రమ వేదికపై టీఆర్ఎస్ నాయకులా?

పహాడీషరీఫ్: జల్‌పల్లిలో నిర్వహించిన అధికారిక స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమ వేదికపై టీఆర్ఎస్ నాయకులకు ఎందుకు స్థానం కల్పించారో కమిషనర్ సమాధానం చెప్పాలని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు షేక్ అఫ్జల్ డిమాండ్ చేశారు. జల్‌పల్లిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈ నెల 3న జల్‌పల్లి మరాఠ భవన్‌లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమ వేదికపై ప్రజా ప్రతినిధులకు మాత్రమే స్థానం కల్పించాల్సిన కమిషనర్ సాబెర్ అలీ టీఆర్ఎస్ నాయకులను ఆశీనులను చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారిగా ఉన్న కమిషనర్ ఇలా టీఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమన్నారు. జల్‌పల్లి గ్రామానికే చెందిన ఎంపీటీసీలను కార్యక్రమానికి ఆహ్వానించలేని కమిషనర్... టీఆర్ఎస్ నేతలకు ప్రత్యేక స్థానం ఎందుకు కల్పించాల్సి వచ్చిందన్నారు. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మేరాజ్ పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో గాలికుంటు నివారణ



కందుకూరు: పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు



మహేశ్వరం: పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

మహేశ్వరం: పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని తుక్కుగూడ పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్ చెప్పారు గురువారం మండల పరిధిలోని మంఖాల్, బసగూడ తండా, మన్సాన్‌పల్లి, సుభాన్‌పూర్ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో నోటి నుండి చొంగ కారి, పుండ్లు ఏర్పడి బలహీనంగా తయారవుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించానలని కోరారు. ప్రతి రైతు పచ్చిగడ్డి పెంచుకొని పాడి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఆవులు –1027, గేదెలు– 988 టీకాలు వేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, షపి, స్వాతి, మోహన్‌రెడ్డి , ఝాన్సీ, నరేందర్, శ్రీకాంత్, ఖదీర్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సిన్లను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ అఖిల సూచించారు. గురువారం మండల పరిధిలోని పులిమామిడి లో స్థానిక సర్పంచ్ అనేగౌని దేవి పాండుగౌడ్ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గాలికుంటు సోకితే పశువుల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోతారన్నారు. పశువులకు టీకాలు వేయించుకుని వ్యాధి సోకకుండా రక్షించుకోవాలన్నారు. పులిమామిడిలో మొత్తం 718 ఆవులు, 493 గేదెలకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాండుగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేర రహిత సమాజమే లక్ష్యం



డీసీపీ శశిధర్‌రాజును సన్మానిస్తున్న పీఎస్ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి గులాంసాదీకుద్దీన్

మలక్‌పేట: నేర రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈస్ట్‌జోన్ డీసీపీ శశిధర్‌రాజు అన్నారు. అక్బర్‌బాగ్‌లోని దిల్‌కుషా ఫంక్షన్ హాల్లో బుధవారం రాత్రి సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డీసీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల బదిలీపై వచ్చిన, పదన్నోదులు పొందిన పోలీసు అధికారులను పీస్ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ... ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నదన్నారు. పోలీసులంటే ప్రజల్లో భయం కన్నా గౌరవం పెరుగుతోందన్నారు. అప్పుడే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం ఏర్పడి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో క్రైమ్‌రేట్ బాగా తగ్గిందని డీసీపీ వెల్లడించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పీఎస్ కమిటీలు, మైత్రీ కమిటీల సహకారం ఎంతో ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే సత్ఫలితాలు సాధించగల్గుతామన్నారు. ఈ సందర్భంగా డీసీపీ శశధర్‌రాజు, అడిషనల్ డీసీపీ గోవిందరాజు, ఏసీపీలు శివభాస్కర్, చక్రవర్తి, నర్సయ్యలను ఘనంగా సత్కరించారు. కమిటీ ప్రధాన కార్యదర్శి గులాంసాదీకుద్దీన్ విజయ్‌కుమార్, శరత్, శ్యామ్, సుధాకర్, రమేష్‌నాయుడు,మజర్, ఈస్ట్‌జోన్ సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఎర్రోళ్ల శ్రీనివాస్



డిప్యూటీ సీఎంను కలిసిన శ్రీనివాస్

మలక్‌పేట: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్ గురువారం డిప్యూటీ సీఎం మహిమూద్‌అలీని మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను మూసారంబాగ్ కార్పొరేటర్ తీగల సునరితా అజీత్‌రెడ్డి సన్మానించారు.

సామాజిక న్యాయం.. సమగ్రాభివృద్ధికి 'టీ మాస్' పాదయాత్ర

చైతన్యపురి: సామాజిక న్యాయం–సమగ్రాభివృద్ధికి టీమాస్ ఆధ్వర్యంలో గురువారం చైతన్యపురి డివిజన్‌లోని మున్సిపల్‌కాలనీ, ఇందిరానగర్, ఫణిగిరి కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎం.చంద్రమోహన్ మాట్లాడుతూ... అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామన్న ప్రభుత్వ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. రేషన్ దుకాణాలలో 24 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బ్యాక్‌లాక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని రాస్తారోకో



ఎమ్మార్పీఎస్ నాయకులకు అరెస్టు చేస్తున్న పోలీసులు

మహేశ్వరం : మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు.. గురువారం మహేశ్వరం గేటు శ్రీశైలం ప్రధాన రహదారిపైన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. రోడ్డు పైన భైఠాయించిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ జి. ప్రశాంత్ మాట్లాడుతూ..మంద కృష్ణ మాదిగను వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఉద్యమకారులు, ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, కందుకూరు మండల అధ్యక్షుడు ముచ్చర్ల కృష్ణ మాదిగ, నాయకులు ఎన్. నర్సింహ,ముత్యాల రాకేష్, నవీన్, కృష్ణ,మహేందర్, జగన్, సందిప్, నర్సింహ, మహేష్ తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

బడంగ్‌పేట్: రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్ సుత్తిస్తూ గురువారం బడంగ్‌పేటలోని పాత గ్రామపంచాయతీ ఎదుట టీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు యాతం పవన్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహగౌడ్, టీఆర్ఎస్ నగర పంచాయతీ అధ్యక్షుడు రాళ్లగూడం శ్రీనివాస్‌రెడ్డి విచ్చేసి పాలాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు కరెంట్ ఇవ్వకుండా రైతులను నానా తిప్పలు పెట్టారని గుర్తుచేశారు. రైతుల మనసెరిగిన సీఎం కేసీఆర్ వారి కోసం 24 గంటల విద్యుత్ ఇవ్వడం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పార్టీ ఉపాధ్యక్షులు జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, పుట్టగళ్ల సంతోష్, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్‌రెడ్డి, అమృతానాయుడు, రాజ్యవర్ధన్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, వెంకటేష్, సత్తిరెడ్డి, భాగ్యరాజ్, రాజు, సురేష్, వెంకటేష్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బెయిల్‌పై అయూబ్ ఖాన్ విడుదల

చంచల్‌గూడ:

చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న గ్యాంగ్‌స్టర్ అయూబ్ ఖాన్ గురువారం బెయిల్‌పై విడుదలయ్యాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ అయూబ్ ఖాన్‌ను 2016 డిసెంబర్‌లో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. దీంతో న్యాయస్థానం ఆదేశం మేరకు పోలీసులు ఆయన రిమాండ్‌రు తరలించారు. ఇదిలా ఉండగా జనవరి 2017లో అతనిపై పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. అప్పటి నుంచి అయూబ్ చంచల్‌గూడ జైలులోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో హైకోర్ట్ అతనికి బెయిల్ మంజూరు చేయడంతో గురువారం జైలు నుంచి విడుదలయ్యాడు.

నేడు మూసారంబాగ్‌కు మంత్రి కేటీఆర్ రాక

మలక్‌పేట: పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం మూసారంబాగ్ డివిజన్‌లో పర్యటించనున్నారు. డివిజన్ పరిధిలోని శ్రీపురంకాలనీలో కొత్త నిర్మించిన షటిల్ ఇండోర్ స్టేడియంను మంత్రి ప్రారంభిస్తారు. మంత్రి పర్యటన నేపథ్యంలో జీహెచ్ఎంసీ సౌత్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్–6, డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ కుమార్, స్థానిక కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మహిమూద్‌అలీ, మేయర్ బొంతు రామ్మోహన్, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ, స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బలాల హాజరవుతారని కార్పొరేటర్ తెలిపారు.

సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలి: జీయర్ స్వామి

మలక్‌పేట: సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాల సందర్భంగా సైదాబాద్ డివిజన్ ఎస్‌బీహెచ్ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో చేపట్టిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లూయిస్‌బ్రెయిలీ ప్రపంచానికి వెలుగు నింపాడన్నారు. కంటికి నచ్చిన వాటి కోసం చేస్తున్న ఖర్చుల్లో కొంత సేవలకు వినియోగిస్తే బాగుంటుందన్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..



దిల్‌సుఖ్‌నగర్:	97053 47246		
చాదర్‌ఘాట్:	97053 47241		
మలక్‌పేట్:	90101 55509		
సైదాబాద్:	98489 59485	పహాడీషరీఫ్:	95055 07579
బడంగ్‌పేట్:	90102 77714	మీర్‌పేట:	93468 86687
చంచల్‌గూడ:	92924 52225	హుడాకాంప్లెక్స్:	97053 47242

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

బడంగ్‌పేట్: రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్ సుత్తిస్తూ గురువారం బడంగ్‌పేటలోని పాత గ్రామపంచాయతీ ఎదుట టీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు యాతం పవన్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహగౌడ్, టీఆర్‌ఎస్ నగర పంచాయతీ అధ్యక్షుడు రాళ్లగూడం శ్రీనివాస్‌రెడ్డి విచ్చేసి పాలాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు కరెంట్ ఇవ్వకుండా రైతులను నానా తిప్పలు పెట్టారని గుర్తుచేశారు. రైతుల మనసెరిగిన సీఎం కేసీఆర్ వారి కోసం 24 గంటల విద్యుత్ ఇవ్వడం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. బంగారు తెలంగాణకు బాటలు పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు జక్కిడి



కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

విష్ణువర్ధన్‌రెడ్డి, పుట్టగళ్ల సంతోష్, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్‌రెడ్డి, అమృతానాయుడు, రాజ్యవర్ధన్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, చమన్‌గారి యాదయ్య, వరికుప్పల వెంకటేష్, సత్తిరెడ్డి, భాగ్యరాజ్, రాజు, సురేష్, వెంకటేష్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

‘బ్రెయిలీ’తో అంధుల జీవితాల్లో వెలుగు

మూసారంబాగ్ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి

మలక్‌పేట: అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని మూసారంబాగ్ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి అన్నారు. మూసారంబాగ్ చౌరస్తాలోని బీకే ఫంక్షన్ హాల్లో శుక్రవారం గవర్నమెంట్ హోమ్ ఫర్ ది బ్లైండ్ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 209 జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ప్రముఖ రచయిత డాక్టర్ తిరునగరి అధ్యక్షతన జరిగిన ఉత్సవాలకు సైదాబాద్ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, సైదాబాద్ మండల తహసీల్దార్ కౌకుంట్ల జానకి, సంగీత దర్శకుడు శశిప్రీతమ్, వారణాసి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రాంచందర్, సుమన్ బోక్రే హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవల్ని కొనియాడారు. అనంతరం కేక్‌కట్ చేశారు. అంధులు ఆలపించిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పాండు, కోశాధికారి ధర్మారాజు తదితరులు పాల్గొన్నారు.



బ్రెయిలీ జయంతి ఉత్సవాల్లో కేక్‌కట్ చేస్తున్న కార్పొరేటర్లు సునరితారెడ్డి, స్వర్ణలతారెడ్డి, తహసీల్దార్ జానకి తదితరులు

ఫెడ్ ఆధ్వర్యంలో...

మలక్‌పేట సూపర్‌బజార్‌లోని బ్రెయిలీ పార్కులో ఫెడ్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ శైలజ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదరాబాద్ ఏడీ సుదర్శన్, ఫెడ్ చైర్మన్ గంగారామ్, ప్రధాన కార్యదర్శి చెఱుకు నాగభూషణం, ఉపాధ్యక్షులు గోపాల్, సభ్యులు నర్సింహ్మారెడ్డి, రాంచందర్, సాగర్‌రెడ్డి, కొమురయ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



సూపర్ బజార్‌బ్రెయిలీ పార్కులో బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కమిషనర్ శైలజ

న్యూస్ బాక్స్

ఎక్సైజ్ ఎస్‌ఐ శంకర్, కానిస్టేబుల్ రాజుకు అవార్డు



ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్‌తో ఎస్‌ఐ శంకర్, కానిస్టేబుల్ రాజు

మలక్‌పేట: గుడుంబా నిర్మూలనకు విధి నిర్వహణలో ఉత్తమ పనితీరును కనబర్చిన మలక్‌పేట ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ దుబ్బాక శంకర్, కానిస్టేబుల్ పి.రాజు అవార్డులు దక్కాయి. గురువారం నాంపల్లిలోని అబ్కారీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా మెమొంటో, ప్రశాంసాపత్రం అందుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వివేకానందరెడ్డి, సూపరింటెండెంట్ దత్త రాజుగౌడ్, మలక్‌పేట ఎక్సైజ్ సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్‌ఐలు వారిని అభినందించారు.

మాదన్నపేట మార్కెట్ స్వాధీనంపై కసరత్తు!

చంచల్‌గూడ:

మాదన్నపేట కూరగాయల మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు మార్కెటింగ్ శాఖ సన్నద్ధమవుతున్నది. ఈ క్రమంలో గురువారం హైదరాబాద్ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ రవికుమార్ మాదన్నపేట కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్‌లోని స్థితిగతులను రైతులు, వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాదన్నపేట మార్కెట్‌ను స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సిఫార్సులు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్కెట్‌ను సందర్శించినట్లు పేర్కొన్నారు. నిజమైన భూ యజమానులు డాక్యుమెంట్లతో వచ్చి తమను సంప్రదించాలని ఆయన మార్కెట్ స్థలం యాజమాన్య హక్కుల వివాదంపై ఈ విధంగా స్పందించారు.

అంధుల సేవలో ఎన్‌సీసీ విద్యార్థులు

దిల్‌సుఖ్‌నగర్: లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా మలక్‌పేట్‌లోని నల్లగొండ క్రాస్ రోడ్డులోని జాతీయ దివ్యాంగుల పార్కులో గురువారం లూయిస్ బ్రెయిలీ 209 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుంచి అంధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా అంధులకు సహాయ పడేందుకు ఎన్‌సీసీ విద్యార్థులను నియమించారు. బ్రెయిలీ జయంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అంధులను రోడ్డు దాటించి పార్కులోకి, కార్యక్రమం ముగిసిన తర్వాత అక్కడి నుంచి మళ్లీ ఇంటికి వెళ్లేందుకు బస్సు, ఆటోల వరకు ఎన్‌సీసీ విద్యార్థులు వారికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందజేశారు. ఎన్‌సీసీ విద్యార్థులు చేస్తున్న సహాయ సహకారాలను అంధులతోపాటు అధికారులు, స్థానికులు అభినందించారు.





అంధులను రోడ్డు దాటిస్తున్న ఎన్‌సీసీ విదార్థులు







సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలి: జీయర్ స్వామి

మలక్‌పేట: సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాల సందర్భంగా సైదాబాద్ డివిజన్ ఎస్‌బీహెచ్ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో చేపట్టిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... లూయిస్‌బ్రెయిలీ ప్రపంచానికి వెలుగు నింపాడన్నారు. కంటికి నచ్చిన వాటి కోసం చేస్తున్న ఖర్చుల్లో కొంత సేవలకు వినియోగిస్తే బాగుంటుందన్నారు. దివ్యాంగులకు మంగళశాసనాలు, ఆశీర్వచనాలు అందజేశారు. అహోబిల జీయర్ స్వామి, వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ చైర్మన్ రమేష్‌గుప్త, రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తంరావు, శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు ప్రభు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోదండ రామాలయంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్న చిన జీయర్ స్వామి

డిప్యూటీ సీఎంను కలిసిన ఎర్రోళ్ల శ్రీనివాస్

మలక్‌పేట: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్ గురువారం డిప్యూటీ సీఎం మహమూద్‌అలీని మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను మూసారంబాగ్ కార్పొరేటర్ తీగల సునరితా అజీత్‌రెడ్డి సన్మానించారు.



డిప్యూటీ సీఎంను కలిసిన్న శ్రీనివాస్

అధికారిక కార్యక్రమ వేదికపై టీఆర్‌ఎస్ నాయకులా?

పహాడీషరీఫ్: జల్‌పల్లిలో నిర్వహించిన అధికారిక స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమ వేదికపై టీఆర్‌ఎస్ నాయకులకు ఎందుకు స్థానం కల్పించారో కమిషనర్ సమాధానం చెప్పాలని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు షేక్ అఫ్జల్ డిమాండ్ చేశారు. జల్‌పల్లిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈ నెల 3న జల్‌పల్లి మరాఠ భవన్‌లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమ వేదికపై ప్రజా ప్రతినిధులకు మాత్రమే స్థానం కల్పించాల్సిన కమిషనర్ సాబెర్ అలీ టీఆర్‌ఎస్ నాయకులను ఆశీనులను చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారిగా ఉన్న కమిషనర్ ఇలా టీఆర్‌ఎస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమన్నారు. జల్‌పల్లి గ్రామానికే చెందిన ఎంపీటీసీలను కార్యక్రమానికి ఆహ్వానించలేని కమిషనర్... టీఆర్‌ఎస్ నేతలకు ప్రత్యేక స్థానం ఎందుకు కల్పించాల్సి వచ్చిందన్నారు. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కమిషనర్ పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కూడా పూర్తి స్థాయిలో చేయని పరిస్థితి ఉందన్నారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం ప్రచురితమైన పత్రికలను కూడా చూపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మేరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ షేక్ అఫ్జల్

సామాజిక న్యాయం.. సమగ్రాభివృద్ధికి టీ మాస్ పాదయాత్ర

చైతన్యపురి: సామాజిక న్యాయం–సమగ్రాభివృద్ధికి టీమాస్ ఆధ్వర్యంలో గురువారం చైతన్యపురి డివిజన్‌లోని మున్సిపల్‌కాలనీ, ఇందిరానగర్, ఫణిగిరి కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎం.చంద్రమోహన్ మాట్లాడుతూ... అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామన్న ప్రభుత్వ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. రేషన్ దుకాణాలలో 24 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బ్యాక్‌లాక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో టీ మాస్ చైతన్యపురి నాయకుడు మల్లెపాక వీరయ్య, టీఎంఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు పి.జీవమాదిగ, ఎంఆర్‌పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యులు భరత్‌మాదిగ, నాయకులు ఉషారాణి, హేమలత, జలందర్, వెంకన్న, శంకర్, మనోహర్, శ్రీను,ప్రకాష్‌కరత్, ఎల్లయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న టీమాస్ నాయకులు

నేరరహిత సమాజమే లక్ష్యం



డీసీపీ శశిధర్‌రాజును సన్మానిస్తున్న పీఎస్ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి గులాంసాదీకుద్దీన్

ఈస్ట్‌జోన్ డీసీపీ శశిధర్‌రాజు

మలక్‌పేట: నేర రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈస్ట్‌జోన్ డీసీపీ శశిధర్‌రాజు అన్నారు. అక్బర్‌బాగ్‌లోని దిల్‌కుషా ఫంక్షన్ హాల్లో బుధవారం రాత్రి సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డీసీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల బదిలీపై వచ్చిన, పదన్నోదులు పొందిన పోలీసు అధికారులను పీస్ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ... ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నదన్నారు. పోలీసులంటే ప్రజల్లో భయంకన్నా గౌరవం పెరుగుతోందన్నారు. అప్పుడే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం ఏర్పడి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో క్రైమ్‌రేట్ బాగా తగ్గిందని డీసీపీ వెల్లడించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పీఎస్ కమిటీలు, మైత్రీ కమిటీల సహకారం ఎంతో ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే సత్ఫలితాలు సాధించగల్గుతామన్నారు. ఈ సందర్భంగా డీసీపీ శశధర్‌రాజు, అడిషనల్ డీసీపీ గోవిందరాజు, ఏసీపీలు శివభాస్కర్, చక్రవర్తి, నర్సయ్యలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి గులాంసాదీకుద్దీన్ విజయ్‌కుమార్, శరత్, శ్యామ్, సుధాకర్, రమేష్‌నాయుడు,మజర్, ఈస్ట్‌జోన్ సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

నేడు మూసారంబాగ్‌కు మంత్రి కేటీఆర్ రాక

ఇండోర్ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించిన సౌత్ జోనల్ కమిషనర్, కార్పొరేటర్

మలక్‌పేట: పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం మూసారంబాగ్ డివిజన్‌లో పర్యటించనున్నారు. డివిజన్ పరిధిలోని శ్రీపురంకాలనీలో కొత్త నిర్మించిన షటిల్ ఇండోర్ స్టేడియంను మంత్రి ప్రారంభిస్తారు. మంత్రి పర్యటన నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ సౌత్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్–6, డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ కుమార్, స్థానిక కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, మేయర్ బొంతు రామ్మోహన్, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ, స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బలాల హాజరవుతారని కార్పొరేటర్ తెలిపారు.



స్టేడియం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న జడ్‌సీ శ్రీనివాస్ రెడ్డి, డీసీ విజయభాస్కర్, కార్పొరేటర్ సునరితారెడ్డి

‘ధర్మదీక్ష’ను విజయవంతం చేద్దాం

బడంగ్‌పేట్: ఉపాధ్యాయుల కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌ఈపీఎస్‌ఈయూ) రంగారెడ్డి జిల్లా కోశాధికారి ఎం.డి.బషీర్ పిలుపునిచ్చారు. గురువారం బడంగ్‌పేట, బాలాపూర్, నాదర్‌గుల్, గాంధీనగర్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులతో కలిసి దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ... ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో పది వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలతో అయుత ధర్మదీక్ష బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అంతేకానీ భిక్షకాదు అని ఆయన స్పష్టం చేశారు. 13 ఏళ్ల క్రితం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన ఈ నూతన పెన్షన్ విధానాన్ని సామాజిక భద్రతలేని చిల్లర స్కీంగా ఆయన అభివర్ణించారు. నూతన పెన్షన్ విధానం వల్ల చనిపోయిన ఉద్యోగి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సహకారం, భరోసా లేదని వాపోయారు. పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బెయిల్‌పై అయూబ్ ఖాన్ విడుదల

చంచల్‌గూడ: చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న గ్యాంగ్‌స్టర్ అయూబ్ ఖాన్ గురువారం బెయిల్‌పై విడుదలయ్యాడు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ అయూబ్ ఖాన్‌ను 2016 డిసెంబర్‌లో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. దీంతో న్యాయస్థానం ఆదేశం మేరకు పోలీసులు ఆయన రిమాండ్‌రు తరలించారు. ఇదిలా ఉండగా జనవరి 2017లో అతనిపై పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. అప్పటి నుంచి అయూబ్ చంచల్‌గూడ జైలులోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో హైకోర్ట్ అతనికి బెయిల్ మంజూరు చేయడంతో గురువారం జైలు నుంచి విడుదలయ్యాడు.

అసంపూర్తి పనులతో అవస్థలు



సమస్యను చూపిస్తున్న కాలనీవాసులు

మలక్‌పేట: అసంపూర్తి పనులతో ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. అధికారుల పర్యవేక్షణ కొరవడి, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజన లేదని అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీవాసులు పేర్కొంటున్నారు. మొఘల్ మహల్ సమీప లైన్‌లో ఇటీవల కొత్త డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేశారు. నాణ్యత ప్రమణాలు పాటించకుండా, కాంట్రాక్టర్ ఇష్టానుసారం పనులు అడ్డగోలు పూర్తి చేశారని కాలనీవాసులు వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఎమ్మెల్యే బలాల దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లామని వారు తెలిపారు.

మల్కాజిగిరి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
అల్వాల్: 95539 55674
మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674
మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713



తడి, పొడి చెత్తపై అవగాహన సదస్సు

యాప్రాల్: స్వచ్ఛ నగరం సాధన దిశగా శుభ్రత పాటించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని కౌకూర్‌లో మహిళా సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు తడి, పొడి చెత్త వేరు చేయడం, పరిసరాల శుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్ జితేందర్‌నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేరు చేసి రిక్షా వారికి ఇవ్వాలని అన్నారు. నగరాన్ని స్వచ్ఛ హైదరాబాద్‌గా ప్రథమస్థానంలో నిలవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం కౌకూర్, భరత్‌నగర్, రాజీవ్ గృహకల్పలో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో డీపీఓ రత్నరాణి, ఏఎంహెచ్‌ఓ హెలెన్ నిర్మల ,టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు వెంకటేష్‌గౌడ్, మహిళా సంఘాల నాయకులు సబిత, స్థానికులు పాల్గొన్నారు.



తడి, పొడి చెత్తపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

స్వయం ఉపాధి...
ఆర్థికాభివృద్ధి..

- ఉపాధి కల్పన దిశగా మహిళలకు శిక్షణ
- సేవా కార్యక్రమాల్లో సాయిసమాజ్ చారిటబుల్ ట్రస్ట్

గౌతంనగర్: మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగే దిశగా అడుగులు వేస్తున్నారు. వీరికి సాయినగర్‌లోని సాయి సమాజ్ శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తోంది.


మగ్గం వర్క్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు


తయారు చేసిన వివిధ రకాల బ్యాగులు, పర్సులు


పెయింటింగ్‌లో..

టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టాయ్స్, జ్యూట్ బ్యాగ్స్, మగ్గం, పెయింటింగ్ తదితరాల్లో ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు. వీరికి ఉచితంగా మెటీరియల్ సైతం అందించి ప్రోత్సహిస్తున్నారు. సాయిసమాజ్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో శిక్షణ కేంద్రం

శిక్షణ తరగతులు

ఏర్పాటు చేశారు. వీరికి మల్కాజిగిరికి చెందిన సీహెచ్ అనూష కుట్టు మిషన్‌లో, సుధ మగ్గం, ఎంబ్రాయిడరీ, శ్వేత పూసలు మైక్రాన్ త్రెడ్ వర్కుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా నిర్వహిస్తున్నారు. 3 నెలల అనంతరం సర్టిఫికెట్‌లను అందజేస్తామని తెలిపారు.

సాయిసమాజ్ ట్రస్ట్ భవనంలో...

ప్రతి గురువారం ట్రస్ట్ అధ్వర్యంలో సుమారు రెండు వేల మందికి ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు, వైద్య పరీక్షల కోసం ల్యాబ్‌ను సైతం ఏర్పాటు చేశారు. టూడీ ఎకో, ఈసీజీ, ఎండోస్కోపి, కంటి, తదితర పరీక్షల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తక్కువ రేటుకు లభించేలా జనరిక్ మందుల షాపును అందుబాటులో ఉంచారు. ఇలా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సాయినాథపురం కాలనీలో శుక్రవారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రుల్లో శుక్రవారం హోమియో వైద్యం, జనరల్ చికిత్సలు నిర్వహిస్తారు.

వైభవంగా తిరుప్పావడ సేవ

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం తిరుప్పావడ సేవ ఘనంగా జరిగింది.ఉదయం మూల విరాట్‌కు పంచామృతాభిషేకం,తిరుప్పావై సేవ, అనంతరం తిరుప్పావడ సేవ(పులిహోరతో స్వామి వారి రూపం), తీర్థగోష్ఠి జరిగింది. భక్తులు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. ఈనెల 6వ తేదీ పుబ్బ నక్షత్రం సందర్భంగా గోదాదేవికి, మహాలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజ, గాజుల అలంకరణ, 8వ తేదీ దీపోత్సవం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు తెలిపారు.


పులిహోరతో ఏర్పాటు చేసిన వేంకటేశ్వరస్వామి రూపం

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

మల్కాజిగిరి: లూయిస్ బ్రెయిలీ జయంతిని పట్టణ వికలాంగ సమాఖ్య ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అధ్యక్షుడు సుల్తాన్ రమేష్ మాట్లాడుతూ అంధులు చదువుకోవడానికి, వ్రాయడానికి సులభమైన లిపిని అందించి ఎంతో మందికి జీవితాన్ని ఇచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. కార్యక్రమంలో గణేష్, శ్రీనివాస్, పాండు, అలి, మోసెస్, నాగరాజు, రాజరమణ, ఈశ్వరయ్య,రేవతిలు పాల్గొన్నారు.


బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న వికలాంగ సమితి నాయకులు

కాలనీల్లో సీపీఐ సభ్యత్వ నమోదు


గౌతంనగర్ డివిజన్‌లో సభ్యత్వ నమోదు చేయిస్తున్న నాయకులు

గౌతంనగర్: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ మల్కాజిగిరి శాఖ కార్యదర్శి యాదయ్యగౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మల్లికార్జునగర్, హిల్‌టాప్ కాలనీ, ఇందిర నెహ్రూనగర్ తదితర కాలనీల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, రమణ, లింగం, భూమయ్య, వెంకటేశ్, దేవయ్య, మహిళ సమాఖ్య మండల నాయకురాలు లక్ష్మి, మల్లమ్మ తదితరులు ఉన్నారు.

ఉచిత శిక్షణ

మారేడుపల్లి: టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో క్యాడర్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నాలుగు నెలల పాటు కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్‌లలో ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మోండాడివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుని 18–25 ఏళ్ల లోపు ఉన్న వారు ఉచిత శిక్షణకు అర్హులన్నారు. ఈనెల 6వ తేదీ వరకు సికింద్రాబాద్ స్మార్ట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

టీపీసీసీ కార్యదర్శి సురేష్ యాదవ్



మల్కాజిగిరి: తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని టీపీసీసీ కార్యదర్శి సురేష్‌యాదవ్ అన్నారు.గురువారం గీతానగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో తెలంగాణకు ప్రాజెక్టులు వచ్చాయని వాటిని రీడిజైన్ చేసి ప్రాజెక్టులు తీసుకొచ్చామని ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తామని చెప్పారని మూడు సంవత్సరాలైనా గ్రేటర్‌లో మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని సమస్యలపై టీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.రాబోయే ఎన్నికల్లో ఉత్తంకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.

కాంట్రాక్టర్ హల్‌చల్

మల్కాజిగిరి: ఓ వ్యక్తి ప్రవర్తించిన తీరు మల్కాజిగిరి సర్కిల్‌లో స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. వివరాలిలా.. మల్కాజిగిరిలోని ఓ థియేటర్ యజమాని ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, సమీప దుకాణాల వద్ద ఇష్టారాజ్యంగా వాహనాలు నిలుపుతున్నారని తగిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఆక్రమణలు తొలగించడానికి వెళ్లిన సమయంలో ఓ కాంట్రాక్టర్ కూడా వారితో పాటు వెళ్లి వ్యాపారులపై జులుం ప్రదర్శించాడు. అంతే కాకుండా ఒక స్వీట్ హౌజ్ వద్ద ఉన్న దేవుడి విగ్రహం పెట్టిన దిమ్మెను పాక్షికంగా కూల్చివేశారు.దీనిపై వ్యాపారులు స్థానిక టీఆర్ఎస్, బీజేపీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో గురువారం సర్కిల్ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున వ్యాపారులు, టీఆర్ఎస్ నాయకులు చేరుకొని సర్కిల్ ఏసీపీ నర్సింగరావు వద్ద నిరసన వ్యక్తం చేశారు. కింది స్థాయి అధికారుల వత్తాసుతోనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్ట్ నిర్వహిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై విచారణ జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు.నాయకులు బద్దం పరశురామిరెడ్డి, వెంకన్న, కృష్ణమాదిగ, నయామ్‌లు మాట్లాడుతూ కాంట్రాక్టర్ పై గతంలో మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. కేవలం కొంతమంది అధికారుల అండ చూసుకొనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. స్వీట్ హౌస్ వద్దకు చేరుకున్న భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సంఘటనపై స్వీట్ హౌజ్ వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశారు.


ఏసీపీకి ఫిర్యాదు చేస్తున్న వ్యాపారులు, టీఆర్ఎస్ నాయకులు

చిరు వ్యాపారులపై ప్రతాపం
- అధికారులకు వ్యాపారుల ఫిర్యాదు
- మద్దతు పలికిన టీఆర్ఎస్, బీజేపీ నాయకులు

ప్రైవేటుకు దీటుగా బోధన చేయాలి

కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి

లాలాపేట: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి అన్నారు. ఈ మేరకు గురువారం లాలాపేట ప్రభుత్వ పాఠశాల (గడి స్కూల్)లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం జరిగింది. పాఠశాల హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి పాఠశాల ప్రగతిని వివరించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎంఎస్ చైర్‌పర్సన్ లక్ష్మి, వార్డు కమిటీ సభ్యులు వంజరి వెంకటేష్, ప్రమీలారాణి, నాగేశ్వర్, సునీల్‌ముదిరాజ్, ఉపాధ్యాయులు ప్రసన్న, కవిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



మౌలాలి: డివిజన్‌లోని ఉల్పత్‌నగర్ రోడ్డులోని మ్యాన్‌హోల్ ప్రమాదాలకు నిలయంగా మారింది. మ్యాన్‌హోల్‌పై మూతలేకుండా ఉండడంతో రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట ఈ ప్రాంతంలో పలువురు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌ను మరమ్మతులు చేపట్టాలని కాలనీప్రజలు కోరారు.

మల్కాజిగిరి ఏసీపీ అవినీతి,అక్రమార్జనపై కరపత్రాలు

- పీపుల్స్ ఫర్ వాయిస్ పేరిట విడుదల
- విచారణకు సిద్ధం: ఏసీపీ

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ గురువారం మల్కాజిగిరి పీపుల్ వాయిస్ పేరిట కరపత్రాలు ప్రత్యక్షమయ్యాయి మల్కాజిగిరి సర్కిల్‌లో టీపీఎస్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న నర్సింగరావు సుమారు 4 నెలల క్రితం పదోన్నతిపై అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా మల్కాజిగిరిలో బాధ్యతలు చేపట్టారు. ఇంటి, బహుళ అంతస్తుల నిర్మాణాల ప్లాన్ మంజూరులో వేధిస్తుంటాడనే ఆరోపణలూ ఉన్నాయి. తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో అక్రమార్జనకు సైతం వెనుకాడడం లేదని ఆయన పై తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి, పురపాలక శాఖామంత్రి తోపాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ మల్కాజిగిరి పీపుల్ వాయిస్ పేరిట కరపత్రాలు విడుదల చేశారు. కరపత్రంలో ఆయన అక్రమ కట్టడాలకు డిమాండ్ చేసే మొత్తం వివరాలు, ఆర్జించిన సంపాదనల జాబితా సైతం ముద్రించారు. ఈ కరపత్రాలపై ఏసీపీ నర్సింగరావును సాక్షి వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన ఓ వ్యక్తికి నోటీసులు జారీచేశామని ఆ వ్యక్తే కరపత్రాలు తయారుచేసి పంచినట్లుగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. కరపత్రంలో పేర్కొన్న ఆస్తులపై ఎలాంటి దర్యాప్తు కైనా సిద్ధంగా ఉన్నానన్నారు. ఆన్‌లైన్ విధానం ద్వారా నిర్మాణ అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండదని, ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం ఉన్న దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు.

వ్యాయామ విద్యార్థుల ఆందోళన


వీసీ నివాసం ఎదుట ధర్నా చేస్తున్న వ్యాయామ విద్య విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) విద్యార్థులు క్యాంపస్‌లోని వీసీ నివాసం ప్రవేశ ద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. గురువారం ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య డిగ్రీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి క్యాంపస్‌కు చేరుకున్నారు. క్యాంపస్‌లోని పాలనా భవనంలో వీసీ ప్రొ.రాంచంద్రం లేకపోవడంతో నివాసం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. సకాలంలో తరగతులు, పరీక్షలు జరగడం లేదని, దీంతో ఫలితాల్లో జాప్యం జరిగి ఉద్యోగాలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నిర్ణీత సమయంలో ప్రవేశాలు కల్పించి తరగతుల నిర్వహణ, పరీక్షలు, ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఏబీవీపీ ఓయూ అధ్యక్షుడు శ్రీశైలంగౌడ్ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఇంద్రానగర్ ముంపు సమస్యకు పరిష్కారం


నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ ఇంద్రానగర్‌లో ప్రతి వర్షాకాలంలో ఎదురవుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. గురువారం ఇంద్రానగర్‌లో రూ. 1.10 కోట్లతో జరుగుతున్న నాలా విస్తరణ పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేగవంతంగా నాలా నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. పనులు పూర్తయితే మురుగు నీటి పారుదల సాఫీగా సాగి ముంపు సమస్య పునరావృతం కాదన్నారు. మంత్రి కార్యాలయ అధికారి రాయబాగి గోపాలకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జలంధర్‌రెడ్డి, రవీంద్రసాగర్, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

ఇటలీలో ఉద్యోగాల పేరుతో కుచ్చుటోపీ!

మధురానగర్‌లో బాధితుల ఆందోళన

నేరేడ్‌మెట్: ఇటలీలో ఉద్యోగాల పేరుతో లక్షల రూపాయలు దండుకొని నిరుద్యోగ యువతకు కుచ్చుటోపీ పెట్టిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం నేరేడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలోని మధురానగర్‌లో నిర్వాహకులు ఉంటున్నట్టు భావిస్తున్న ఇంటి ఎదుట పలువురు బాధితులు, కుటుంబసభ్యులతో కలిసి ఆందోళనకు దిగారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు సాయికృష్ణ, జంగయ్య, అభిషేక్, అనురూప్, శ్రీనివాస్ తదితరులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...అపర్ణ అనే మహిళ సుమారు ఏడాదిన్నర క్రితం స్థానికంగా మై స్కూల్ ఆఫ్ ఇటలీ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇటలీ భాషపై శిక్షణ ఇవ్వడంతోపాటు ఆ దేశంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికింది. ఇందుకు ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.2లక్షల వరకు దాదాపు పది మంది నుంచి డబ్బులు దండుకుంటున్నట్టు బాధితులు ఆరోపించారు.4 నెలలు తరువాత వీసా తదితర ఏర్పాట్లు చేస్తానని నిర్వాహకురాలు ఇటలీకి వెళ్లిపోయింది. గురువారం మధురానగర్‌లోని ఆమె ఇంటికి వచ్చారనే సమాచారం అందుకున్న బాధితులు అక్కడికి చేరుకొని ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సమాచారం తెలుసుకున్న నేరేడ్‌మెట్ ఎస్ఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. బాధితులు విషయాన్ని ఎస్ఐ దృష్టికి తీసుకుచ్చారు.ఇంటికి తాళం వేసి ఉండటంతో తనిఖీకి కోర్టు అనుమతి తీసుకుంటామని ఎస్ఐ చెప్పారు. దీంతో బాధితులు శాంతించి వెళ్లిపోయారు. ఈ విషయమై నేరేడ్‌మెట్ సీఐ జగదీష్‌చందర్‌ను సాక్షి వివరణ కోరగా ఇందుకు సంబంధించి ఏడు నెలల క్రితమే బాధితులు ఫిర్యాదు మేరకు నిర్వాహకులపై కేసు నమోదైందని, విచారణ కొనసాగుతున్నట్టు ఆయన చెప్పారు.


బాధితుల ఆందోళన

ఆర్ఎంపీకి ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ: రామాంతపూర్‌లో 14 సంవత్సరాలుగా ఆర్ఎంపీగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చించెట్టి యాదగిరికి ఓయూ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రొ.సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో ఆచార్య రవ్వా శ్రీహరి 'తెలుగు రచనలు–సమగ్ర పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.



సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన

కీసర: మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన రైతులను ప్రధాన మంత్రి కృషి వికాస్ యోజన పథకం (పీఎంకేవీవై) క్రింద మేడ్చల్ మండలంలోని గిర్మాపూర్ గ్రామానికి గురువారం తీసుకెళ్లామని మండల వ్యవసాయాధికారి కవిత తెలిపారు. గిర్మాపూర్ గ్రామంలో సేంద్రియ పద్ధతిలో (ఆర్గానిక్) చేస్తున్న పంటల సాగుపై రైతలకు అవగహన కల్పించామన్నారు. జీవామృతం, పంచగవ్య తయారి విధానాన్ని చూపించామని తెలిపారు.



గిర్మాపూర్‌లో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తున్న యాద్గార్‌పల్లి గ్రామ రైతులు

నిఘా నేత్రాలు

- నిందుతులను పట్టుకోవడంలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలు
- సీసీ కెమెరాల ఏర్పాటుతో తగ్గుమఖం పడుతున్న నేరాలు
- ఎన్‌హెచ్ 44, రాజీవ్ రహదారి, రద్దీ ప్రాంతాల్లో వందకు పైగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన పోలీసు శాఖ



మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

మేడ్చల్‌రూరల్: చోరీలకు పాల్పడిన, ప్రమాదాలు చేసిన వ్యక్తులను గుర్తించి పట్టుకోవడానికి సీసీ కెమెరాలు పోలీసులకు వజ్రాయుధంగా మారాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వివిధ సంఘటనల్లో నిందుతులను గుర్తించి కేసు త్వరితగతిన పరిష్కరించడానికి పోలీసుశాఖ సత్ఫలితాలను సాధిస్తోంది. మేడ్చల్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై పోలీస్‌స్టేషన్ సమీపంలో, వివేకానంద విగ్రహం, బస్ డిపోల సమీపంలో, మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇటీవల మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్ చౌరస్తా, పూడూర్ చౌరస్తా లతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాలు, నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను పోలీసుశాఖ ఏర్పాటు చేస్తోంది.



మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల ఫుటేజీ దృశ్యం

ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేసుకుని నిత్యం పోలీసులు ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అంతే కాకుండా మేడ్చల్ పోలీసులు పట్టణంలోని కాలనీ వాసులకు సీసీ కెమెరాలపై పోలీసులు అవగాహన కల్పించి ఆయా కాలనీల అసోసియేషన్ల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

కేసులు ఛేదించడంలో కీలకం...

మేడ్చల్ పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో డబ్బు జమ చేసేందుకు వచ్చిన ఓ ఖాతాదారుడు నుంచి దుండగుడు డబ్బులను దోచుకెళ్లాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు బ్యాంక్‌లో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు. శామీర్‌పేట్ మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్ధినిలు మృతి చెందారు. అర్ధరాత్రి సమయంలో జరిగి ఈ ప్రమాదంలో విద్యార్థుల వాహనాన్ని వెనుక ఉన్న లారీయే ప్రమాదానికి కారణమని అందరూ భావించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా బొలేరో వాహనం వారిని ఢీకొట్టిందని అతను తెలిపాడు. దీంతో శామీర్‌పేట్ పోలీసులు సంఘటన స్థలం దగ్గరలో ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించిగా ప్రమాదానికి కారణమైంది బొలేరో వాహనమేనని నిర్ధారించారు. వాహన నంబర్‌ను గుర్తించి పట్టుకున్నారు. ఇలా గతంలో పలు సంఘటనల్లో నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడ్డాయి. అదే విధంగా నేరాలు కూడా తగ్గుముఖం పట్టాయి.

ప్రతీ ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



వ్యాపారులు, పెట్రోల్ బంకుల్లో, బ్యాంకుల్లో, కాలనీల్లో, అపార్ట్‌మెంట్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, నిందుతులను వెంటనే పట్టుకునేందుకు ఎంతో ఉపయోగపడుతాయి. రద్దీ ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక నాయకులు ముందుకు రావాలి.

– అందె శ్రీనివాస్, పేట్ బషీరాబాద్ ఏసీపీ

మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం



పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రధాన ప్రాంతాల్లో, గ్రామాల్లో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. వారి నుంచి అనుమతులు రాగానే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్నాం. అపార్ట్‌మెంట్‌లలో, కాలనీలలో స్థానికుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

– వెంకట్‌రెడ్డి, మేడ్చల్ సీఐ

నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

శామీర్‌పేట్: ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉద్దమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థ మండలంలోని తూంకుంట గ్రామ పరిధిలోని హనీ ఫ్రూట్స్ సంస్థ సహకారంతో 40 బెంచీలు (కుర్చీలు) గురువారం పాఠశాలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు.



పాఠశాలకు బెంచీలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎన్నో పథకాలు, కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడొద్దని హనీఫ్రూట్స్ సంస్థ వారు బెంచీలు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణుగౌడ్, ఎంఈఓ వసంతకుమారి, హనీఫ్రూట్స్ ప్రతినిధులు హన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌లు అశోక్, కిశోర్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మేడ్చల్‌కు కృషి చేయాలి

మేడ్చల్: మేడ్చల్ పట్టణాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రగామి నిలిపేందుకు అందరూ కృషి చేయాలని కమిషనర్ రాంరెడ్డి అన్నారు. గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో వివిధ స్కూల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన కేంద్ర బృందం ఈనెల 8వ తేదిన పట్టణంలో పర్యటిస్తుందని తెలిపారు. ప్రతి కాలనీలో, పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కలిపిస్తున్నామని చెప్పారు. స్వచ్ఛ మేడ్చల్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈ రాకేష్‌రెడ్డి, మేనేజర్ వెంకట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ రాంరెడ్డి

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ మండలంలోని కాచివానిసింగారం, ప్రతాపుసింగారం గ్రామాల్లో శుక్రవారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్ రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

పింఛన్ లబ్ధిదారులు తమ వివరాలను సరి చేసుకోవాలి

మేడ్చల్: ఆసరా పింఛన్ లబ్ధిదారులు తమ ధ్రువపత్రాలను నగర పంచాయతీ కార్యాలయంలో పునః పరిశీలించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి కోరారు. లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు నంబర్, బ్యాంకు ఖాతాలను నగరపంచాయతీ కార్యాలయంలో సరి చూసుకోవాలని సూచించారు.

నియామకం



రవీంద్ర ప్రసాద్ తివారీ

కీసర: పర్యావరణ పరిరక్షణ సమితి నాగారం గ్రామ కన్వీనర్‌గా రవీంద్రప్రసాద్ తివారీ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కన్వీనర్ కొంపల్లి మోహన్‌రెడ్డి గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి తరలించే వరకు ప్రజల పక్షాన పోరాడతామని రవీంద్ర ప్రసాద్ అన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

కీసర: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి జేవ్యా కోరారు. గురువారం గోధుమకుంట గ్రామంలో గాలికుంటు టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోగారం పశువైద్యుడు డా.ప్రవీణ్, ఉపసర్పంచ్ రాజలింగం, ఎంపీటీసీ సభ్యుడు మంచాల పెంటయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం ఇవ్వలేదని దాడి

కుత్బుల్లాపూర్: మద్యం బాటిల్ ఇవ్వలేదని దుకాణ క్యాషియర్‌పై భౌతిక దాడికి దిగిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సుచిత్ర నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఉజ్వల వైన్స్ దుకాణానికి ఈ నెల 3న శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి మద్యం కోసం కారులో వచ్చాడు. మీ యాజమాని నాకు తెలుసునని అప్పు ఇవ్వాలని కోరాడు. దుకాణంలో ఉన్న క్యాషియర్ సంతోష్ ఇవ్వలేమని చెప్పాడు. అనంతరం కారులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి క్రెడిట్ కార్డులతో మద్యం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనను దుర్భాషలాడి, భౌతికదాడికి యత్నించినట్లు బాధితుడు సంతోష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

'దళితులపై దాడులను అరికట్టేంత వరకు ఉద్యమిస్తాం

చింతల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నాయని టీమాస్ మేడ్చల్ జిల్లా కమిటీ కన్వీనర్ చింతల యాదయ్య ఆరోపించారు. గురువారం టీమాస్ చింతల్ డివిజన్ కమిటీని భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య, మేడ్చల్ కమిటీ సభ్యులు జేమ్సులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దళితులపై బహిరంగ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. తెలంగాణాలో రేషన్ బియ్యం నిలిపి వేయడం దారుణమన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకం పెద్ద స్కామ్ అని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డివిజన్ కమిటీ అధ్యక్షుడు అంజన్న, లింగస్వామి, లక్ష్మి, అశోక్, చంద్రమౌళి, ఏసు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



అరుణ్ కుమార్ (ఫైల్)

జీడిమెట్ల: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. చింతల్ డివిజన్ చంద్రగిరి నగర్‌కు చెందిన నాగభూషణం కుమారుడు అరుణ్ కుమార్ (30) ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నెల 3న రాత్రి 8 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో గురువారం తండ్రి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అశ్రు నయనాల మధ్య శ్రీనివాస్ అంత్యక్రియలు



శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న సాక్షి సిటీ బ్యూరో చీఫ్ విజయ్‌కుమార్

ఘట్‌కేసర్‌టౌన్: సీనియర్ జర్నలిస్టు ఘట్‌కేసర్ మండలం సాక్షి విలేకరి కాంటేకర్ శ్రీనివాస్ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లో గురువారం జరిగాయి. ఆయన కుటుంబ సభ్యులను సాక్షి ప్రతినిధులు, పలువురు యూనియన్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాక్షి సిటీ బ్యూరో చీఫ్ విజయ్‌కుమార్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా బ్యూరోచీఫ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ బ్యూరో చీఫ్, మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు రంగు వెంకటేష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే రంగారెడ్డి అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తరుపున పౌరసరఫరాల శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్, ఎంపీపీ బండారి శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి, సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్‌గౌడ్, టీడీపీ అధ్యక్షుడు వెంకటేష్‌ముదిరాజ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఆర్థిక సహాయం...

విలేకరి అంత్యక్రియలకు సాక్షి యాజమన్యం రూ.5 వేలు, రంగు రాజమ్మ సేవా సమితి నిర్వాహకుడు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు రంగు వెంకటేష్‌గౌడ్ రూ.5 వేలు, టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూ.5 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

సమస్యలను ఏకరవు పెట్టిన గ్రామస్తులు

కీసర: కీసర అనుబంధ గ్రామమైన వన్నిగూడా గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ చినింగని గణేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని శ్మశానవాటిక వద్ద బోరు, ప్రహరీ నిర్మాణం చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని డ్వాక్రా సంఘం మహిళల కోసం కమ్యూనిటీహాల్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు, అవసరమైన వారికి కొత్త రేషన్‌కార్డులు, గ్రామంలో కొత్తగా రేషన్‌షాపును ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్, గ్రామకార్యదర్శి సుదీర్, వీఆర్‌ఓ నరేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వన్నిగూడా జరిగిన గ్రామసభలో పాల్గొన్న నేతలు, గ్రామస్తులు

శామీర్‌పేట్: మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్, దేవరయాంజాల్ గ్రామాలలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. సభలో గ్రామస్తులు సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు. పాలకులు వాటిపై చర్చించి సమస్యలను పరిష్కరించి గ్రామంలో దశలవారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ సర్పంచ్‌లు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు



ఉద్దమర్రి పాఠశాల ఆవరణలో ఉన్న సంపు నుంచి వృథాగా పోతున్న తాగునీరు



శామీర్‌పేట్: ఉద్దమర్రి గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోవైపు అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా తాగునీరు వృథాగా పోతున్నాయి. మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి గోదావరి జలాలు చేరుకోవడంతో ఆ నీటిని గ్రామంలోని ప్రధాన సంపులలో నిల్వ చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిత్యం పైపులు లీక్ అవుతూ తాగునీరు వృథాగా పోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీలను అరికట్టి ఇంటింటికీ తాగునీరు అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్ టీఆర్‌ఎస్ నాయకులు

మేడ్చల్: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజును మండల టీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శైలజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య



అనుష(ఫైల్)

మేడ్చల్‌రూరల్: ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై నాయుడు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని హనుమాన్‌కాలనీలో నివాసం ఉండే డొల్క భాగ్యలక్ష్మి మూడో కూతురు డొల్క అనుష(17) మేడ్చల్ పట్టణంలోని స్కాలర్స్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. అనుష గత 15 రోజులుగా కళాశాలకు వెళ్లకుండా ఇంట్లో ఉంటోంది. కాగా గురువారం సాయంత్రం ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకుని మృతురాలి తల్లి వెంటనే అనుషను మెడిసిటీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అనుష మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాయీబ్రాహ్మణులకు కుర్చీలు పంపిణీ



కుర్చీలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ దంపతులు

శామీర్‌పేట్: దేవరయాంజాల్ గ్రామంలోని నాయీ బ్రాహ్మణులకు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ కుర్చీలను పంపిణీ చేశారు. తన తండ్రి యాదగిరిముదిరాజ్ జ్ఞాపకార్థం రూ.1.4 లక్షల విలువగల 10 కుర్చీలను అందజేశానని తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్న వారిపై కేసు నమోదు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ కుమ్మరి బస్తీకి చెందిన కవిత మాసాయిపేట్‌కు చెందిన వెంకట రామకృష్ణతో 2012లో వివాహం జరిగింది. వివాహం సమయంలో రూ.50 వేల నగదు, 10 తులాల బంగారం, ఇతర గృహోపకరణాలు కట్నం రూపంలో ఇచ్చారు. సంవత్సరం తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని కవితను హింసించడం మొదలు పెట్టారు. దీంతో కవిత తల్లిదండ్రుల ఇంట్లోనే రెండేళ్లుగా ఉంటోంది. కవిత ఫిర్యాదు మేరకు ఆడపడుచులు రామేశ్వరీ, రమాదేవి, రామలక్ష్మి, నాగలక్ష్మి, కవితి భర్త సోదరులు రామగౌడ్, రామగోపాల్‌పై గృహహింస, అదనపు కట్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.

సాక్షి

హైదరాబాద్

శుక్రవారం | జనవరి | 5 | 2018

మెహిదీపట్నం

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

మెహిదీపట్నం: 91335 56107

గోల్కొండ: 97008 84989

విజయనగర్‌కాలనీ: 98496 39047

లంగర్‌హౌస్: 88853 51555



సాక్షి ఆధ్వర్యంలో డిగ్రీ అంతర్ కళాశాల క్రికెట్ పోటీలు

విజయనగర్‌కాలనీ: సాక్షి ఆధ్వర్యంలో డిగ్రీ అంతర్ కళాశాల క్రికెట్ పోటీలు గురువారం ఫైనల్ మ్యాచ్‌ను మెహిదీపట్నం లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల జట్టు, కాచిగూడ భద్రుక డిగ్రీ కళాశాల జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌ను శివరాంపల్లిలో నిర్వహించారు. 10 లిమిటెడ్ ఓవర్ల మ్యాచ్‌ను టాస్ గెలిచిన భద్రుక డిగ్రీ కళాశాల (కాచిగూడ) జట్టు కెప్టెన్ మహ్మద్ అవేజ్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. 10 ఓవర్లలలో 4 వికెట్ల నష్టానికి 99 పరుగులు చేశారు. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన కెప్టెన్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ కళాశాల జట్టు 9 ఓవర్లలో 5 వికెట్ల న ష్టానికి 102 పరుగులు చేసి విజేతగా నిలిచారు. గెలిచిన టీంను బీజేవైఎం నగర కార్యవర్గ సభ్యులు యూ.మహిపాల్ సాగర్ అభినందించారు. ఈ మ్యాచ్‌లో ఎల్బీ కాలేజ్‌కు చెందిన వి.మల్లేష్ 21 బంతులలో 51 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



విజేతలుగా నిలిచిన లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల జట్టు



కోట వద్ద ట్రాఫిక్ గైడ్‌గా మారిన స్థానికుడు



గోల్కొండలో ఓ హోటల్ వద్ద రోడ్డుమీదే పార్కింగ్



టోలిచౌకి ఆర్టీఏ కార్యాలయం వద్ద

అక్రమ పార్కింగ్‌లతో ఇక్కట్లు

- ప్రతినిత్యం ట్రాఫిక్‌జామ్‌లే
- రెస్టారెంట్లు, మాల్స్ వద్ద యథేచ్ఛగా అక్రమ పార్కింగ్

గోల్కొండ: ట్రాఫిక్...ట్రాఫిక్..! ఎటూచూసినా ట్రాఫిక్ జామ్‌లే. గోల్కొండ కోట నుంచి ప్రభుత్వ, ప్రైవేటు కా ర్యాలయాల వరకు ట్రాఫిక్ జామ్‌లే. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు గోల్కొండ, టోలిచౌకి చౌరస్తా, గెలాక్సి సెంటర్, గోల్కొండ కోట తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ ట్రాఫిక్ జామ్‌లతో అక్రమ పార్కిం గ్‌లు తోడై వాహనాలు బారులు తీరుతున్నాయి. అక్రమ పార్కింగ్‌లకు అడ్డుకట్ట వేయకపోవడంతో ట్రాఫిక్‌ను నియంత్రించడంలో అధికారులు ఘోరంగా విఫల మవుతున్నారు. దీనికితోడు ట్రాఫిక్ వారు యూ టర్న్‌లను ఇష్టారాజ్యంగా మూసేయడం, తెరవడంతో వాహన దారుడు తికమకపడుతున్నారు. ట్రాఫిక్ పరంగా అత్యం త ప్రధానమైన టోలిచౌకి – రేతిబౌలి ప్రధాన రహదారిపై రేతిబౌలి వద్ద యూ టర్న్‌ను మూసేయడంతో నానల్ నగర్ నుంచి రేతిబౌలి వరకు ప్రతినిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. అదే విధంగా గెలాక్సి మొఘల్ దర్బార్ హోటల్, రిలయన్స్ మార్ట్‌ల వద్దఉన్న యూ టర్న్‌ల వద్ద ట్రాఫిక్ జామ్ కావడం, ప్రమాదాలు జరగడంమామూలు అయిపోయింది. ఈ యూటర్న్‌ల వద్ద ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది.

అక్రమ పార్కింగ్‌లతో...

హోటళ్లు, మాల్స్ ముందు అక్రమ పార్కింగ్‌లు ట్రాఫిక్ జామ్‌కు కారణం అవుతున్నాయి. టోలిచౌకి షాగౌజ్, షెహజాదే హోటల్, గెలాక్సి వద్ద, ఆడమ్స్ విక్టోరియా, గోల్కొండ కోట వద్ద ప్రిన్స్, న్యూ తాజ్ హోటళ్ల వద్ద అక్రమ పార్కింగ్‌లతో ప్రజలు వాహనదారులు బేజారె త్తిపోతున్నారు. కోటకు వచ్చే పర్యాటక వాహనాలు కోట చౌరస్తా వద్ద అక్రమపార్కింగ్‌ల వద్ద ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోతున్నారు. టోలిచౌకి ఆర్టీఏ కార్యాలయం వద్ద అక్రమ పార్కింగ్ జోరుగా జరుగుతోంది. వాహనాల పరీక్షలు, నెంబర్ ప్లేట్లు బిగించడం తదితర పనులన్నీ మెయిన్ రోడ్డు మీద జరుగుతున్నాయి. కార్యాలయానిరి వచ్చే వారు వాహనాలను నడి రోడ్డుమీదే పార్క్ చేస్తు న్నారు. ట్రాఫిక్ అధికారులు అక్రమ పార్కింగ్‌కు చెక్ పెట్టడంతో పాటు ట్రాఫిక్ జామ్‌ల నియంకత్రణకు పక్కా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



షేక్‌పేట్ నాలా వద్ద పాస్ పోర్ట్ కార్యాలయం ముందు రోడ్డుపై వాహనాల పార్కింగ్

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం: రైతు బజార్‌లో గురువారం కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. కిలో టమాటా రూ.11, వంకాయ రూ.15, బెండకాయ రూ.31, పచ్చిమిర్చి రూ.31, కాకరకాయ రూ.31, బీరకాయ రూ.31, క్యాబేజి రూ.13, బీన్స్ రూ.28, క్యారెట్ రూ.46, క్యాలిఫ్లవర్ రూ.31, దొండకాయ రూ.13, చిక్కుడు రూ.38, గోరుచిక్కుడు రూ.31, బీట్‌రూట్ రూ.19, క్యాప్సికం రూ.44, ఆలుగడ్డ రూ.16, ఉల్లిగడ్డ రూ.40, దోస రూ.20, ఆనపకాయ రూ.19, పొట్లకాయ రూ.11, కందగడ్డ రూ.25, కీర రూ.11, మామిడికాయ రూ.6–8, ముల్లంగి రూ.6, మొరంగడ్డ (చిలగడదుంప) రూ.13, గుమ్మడికాయ రూ.20, నిమ్మకాయ(12) రూ.15–20, మునగకాడలు రూ.10.

న్యూస్ బాక్స్

బంగారు తెలంగాణలో పేదలకు అన్యాయం

బీజేపీ నేత దేవర కరుణాకర్



దేవర కరుణాకర్

మెహిదీపట్నం: బంగారు తెలంగాణలో పేదలకు అన్యాయం జరుగుతోందని బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మజీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన 'సాక్షి' తో మాట్లాడుతూ గుడిమల్కాపూర్ ఝూం సింగ్ దేవాలయ స్థలంలో ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకొని ని వాసం ఉంటున్న పేదల గుడిసెలను జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగించడం అన్యాయమన్నారు. గుడిసె వాసులకు మరోచోట ఇళ్లను కేటాయించిన తరువాతనే గుడిసెలను తొలగించాల్సి ఉం డాల్సిందన్నారు. ఎన్నికల్లో పేదల ఓట్లు వేయించుకొని గెలిచిన నాయకులు జీహెచ్‌ఎంసీ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి గుడిసెలను తొలగించడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు తమ స్వప్రయోజనాల కోసమే గుడిసెలను తొలగించారని ఆరోపించారు. పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం కట్టించకుండ గుడిసెలను తొలగించడమే బంగారు తెలంగాణా? అని ఆయన ప్రశ్నించారు.

షాదీఖానా నిర్వాహకులు నిబంధనలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్

గోల్కొండ: నిబంధనలు పాటించని షాదీఖానాల నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని గోల్కొండ ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా స్పష్టం చేశారు. గురువారం ఆయన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాదీఖానాల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంద కాలంగా షాదీఖానాల వారు నిబం ధనలు పాటించడం లేదని, ఈ విషయంపై తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. శబ్ధ కాలుష్యం మితిమీరిపోతోందని పేర్కొన్నారు. శుభకార్యాల సమయంలో షాదీఖానాలలో సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. భారీ సౌండ్, సంగీతంతో షాదీఖానాల పరిసరాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా షాదీఖానాల వరకు భారీ బ్యాండ్ బాజాతో బారాత్ తీస్తున్నారని వివరించారు. అనుమతుల్లేకుండా బారాత్‌లు తీయడంతో పాటు డీ జేలు వాడుతున్నారని, ఈ విధంగా నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు సతీష్,కోరేష్, విజయ్ కొండ, షాదీఖానాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి:రాషెద్



స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్

గోల్కొండ: షేక్‌పేట్ డివిజన్‌లో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు న్నానని స్థానిక కార్పొరేటర్ మహ్మద్ రాషెద్ ఫరాజుద్దీన్ అన్నారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని గుల్షన్ కాలనీ, మినీ గుల్షన్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, మరికొందరు దోమలు విజృంభిస్తున్నాయని కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రతి బస్తీలో తిరిగి స్థానికుల సమ స్యలను తెలుసుకుంటున్నానని కార్పొరేటర్ స్థానికులకు తెలిపారు. సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తెస్తున్నానన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన ప్రతిపాదనలు పంపుతున్నానని, నిధులు మంజూరయ్యే వరకు అధికారులను సంప్రదిస్తున్నానన్నారు. డ్రైనే జీ, రోడ్ల మరమ్మతులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. జలమండలి అధికారుల సహకారంతో డ్రైనేజీ పనులు అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. పారిశుధ్యం,తాగునీటి కొరతలాంటి సమస్యలపై నేరుగా తనను కలిసి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఏఈ మోహన్‌రావు, మజ్లిస్ నాయకులున్నారు.

టీఆర్ఎస్‌కు తిరుగులేదు: మంత్రి లక్ష్మారెడ్డి


మంత్రి లక్ష్మారెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

గోల్కొండ: రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు తిరుగులేదని రాష్ట్ర మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. షేక్‌పేట్ టీఆర్ఎస్ నాయకుడు పూస వేణుగోపాల్‌రావు గురువారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌కు రోజు రోజుకు ప్రజాధరణ పెరుగుతుందని మంత్రి అన్నారు.

మజ్లిస్ సెక్యులర్ పార్టీ: కౌసర్


విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: మజ్లిస్ పక్కా సెక్యులర్ పార్టీ అని, అందుకే ఆ పార్టీని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని ఎమ్మె ల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన జహీరాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మజ్లిస్ పార్టీ తరఫున విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలక తీతంగా మజ్లిస్ పార్టీ అభి వృద్ధి పనులు చేస్తూ వస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి విద్య అందించాలన్నదే తమ పార్టీ ఆశయమని, అందుకనే పేదలు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి మజ్లిస్ పార్టీ సాలార్ ఏ మిల్లత్ ఫౌండేషన్ తరపున పాఠ శాలను స్థాపించి పేదలకు నాణ్యమైన విద్య అందిస్తోందన్నారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్స హించేందుకు కూడా మజ్లిస్ పార్టీ కృషి చేస్తుంద న్నారు. ఆయన వెంట కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, మజ్లిస్ నాయకులు మహ్మద్ లుక్మాన్, ఘోరి, నరేష్, ఖలీమ్ తదితరులున్నారు.

ఫుట్‌పాత్‌లకు మరమ్మతులు

గోల్కొండ:

బల్దియా అధికారులు ఫుట్‌పాత్ మరమ్మతు పనులను చేపట్టారు. గోల్కొండ, టూంబ్ చౌరస్తా తదితర ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌లకు మరమ్మతులు చేస్తున్నారు. దక్కన్ పార్కు, టూం బ్స్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఉన్న ఫుట్‌పాత్‌లను తవ్వుతున్నారు. కొత్త షాబాద్ రాళ్లు వేయడంతోపాటు ధ్వంసమైన ఫుట్‌పాత్‌లకు మరమ్మతులు కూడా నిర్వహిస్తున్నారు.

షేక్‌పేట్ నాలా వద్ద రూ. 5 భోజనం ఏర్పాటు చేయండి

గోల్కొండ:

షేక్‌పేట్ నాలా వద్ద బల్దియావారి రూ. 5 భోజన పథకం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక కార్మి కులు, రోజువారీ కూలీలు కోరుతున్నారు. షేక్‌పేట్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వలస వచ్చిన వందలాది పేద కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరిలో చాలా మంది భవన నిర్మాణ కూలీలు ఉన్నారు. వీరందరూ చాలీచాలని కూలీలతో జీవనం కొనసాగిస్తున్నారు. రెండు పూటల భోజనం చేయలేని పరిస్థితి ఉందని నాలా బస్టాప్ సమీపంలో రూ. 5ల భోజనం కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే కనీసం ఒక్క పూటనైనా కడుపు నిండా భాగ్యం కలుగుతుందని స్థానిక కూలీలు అంటున్నారు.

ఉద్రిక్తల మధ్య గుడిసెల తొలగింపు

అడ్డుకున్న గుడిసె వాసులు


గుడిసెలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు


పోలీసులతో మహిళ వాగ్వాదం

మెహిదీపట్నం: గుడిమల్కాపూర్ పి. ఇంద్రారెడ్డి పూల మార్కెట్ ప్రహరీని ఆనుకొని ఉన్నటువంటి గుడిసెలను జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు తొలగించడంతో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఎన్నో ఏళ్లుగా మార్కెట్ రోడ్డు పక్కనే గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదల గుడిసెలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగిస్తుండ టంతో గుడిసె వాసులకు, అధికారులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. అధికారులు గుడిసె వాసుల ఆవేదనను పట్టించుకోకుండానే పోలీసుల సహాయంతో తమపని కానిచ్చారు. దీంతో గుడిసెవాసులు తమ ఇంటి సామగ్రితో రోడ్డున పడ్డారు. ఉన్నటువంటి గూడును అధికారులు కూల్చివేయడంతో ఎక్కడికి వెళ్లాలో అర్థం కాక రోడ్డుపైనే ఉన్నారు. గుడిమల్కాపూర్ పూల మార్కెట్ ప్రహరీని ఆనుకొని ఉన్నటువంటి గుడిసెలతో వాహనదారులకు, మార్కెట్‌కు వచ్చే వినియోదారులకు అనేక ఇబ్బందులు తలెత్తుతుండటంతోనే గుడిసెలను తొలగించామని సర్కిల్ –12 ఏసీపీ మహ్మద్ ఖలీల్ తెలిపారు. గుడిసె వాసులకు పలు మార్లు నోటీసులు జారీ చేసినా పట్టించుకోక పో వడంతోనే పోలీసులు, రెవెన్యూ అధికారుల సహాయంతో తొలగించాల్సి వచ్చింది. వీరి వెంట ఆసీఫ్‌నగర్ మండల తహాశీల్దార్, శ్రీనివాస్‌రెడ్డి, ఆసీఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది ఉందన్నారు.

అకస్మాత్తుగా గుడిసెలను తొలగించడం అన్యాయం

గుడిమార్కెట్ పూల మార్కెట్‌ను ఆనుకొని ఉన్నటువంటి గుడిసెలను అకస్మాత్తుగా తొల గించారని గుడిసె వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామని,తమతో ఓట్లు వేయించుకున్న నాయకులే గుడిసెలను తొలగించడం బాధక లిగించిందన్నారు. తమకు తెలంగాణ రాష్ట్రంలోనైనా పక్కా ఇళ్లు వస్తాయని ఆశపడ్డామని, ఇలా అర్ధావతరంగ అధికారులు గుడిసెలను తొలగిస్తారని అనుకోలేదన్నారు.

ఈ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలి


అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నిరసన

మెహిదీపట్నం: ఈనెల 5న పార్లమెంట్ సమావేశాలు ముగుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బిల్లు పెట్టే వి ధంగా కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దుల బాలయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ గురువారం మెహిదీపట్నం బోజగుట్టలోని అంబే ద్కర్ విగ్రహం వద్ద నాంపల్లి నియోజకవర్గ ముఖ్య కా ర్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎద్దుల బాలయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారన్నారు. క నీసం రాష్ట్రంలో నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నా యకులు చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెం టనే రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేం ద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, దాసరి సుధాకర్‌మాదిగ, ఐ. రవి, నర్సింహ్మా, ఎం. శ్రీనివాస్, ధన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

ప్రోత్సాహంతోనే పిల్లల రాణింపు: అలీఖాన్


జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు

గోల్కొండ: విద్యార్థులను సరైన సమయంలో ప్రోత్సహిస్తే వారు క్రీడల్లో రాణిస్తారని టోలిచౌకి వీనస్ హైస్కూల్ కరెస్పాండెంట్ మహ్మద్ హిదాయత్‌అలీఖాన్ అన్నారు. జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనడానికి వివిధ ఏజ్ గ్రూపులలో వీనస్ హైస్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించారు. గురువారం వీరిని పాఠ శాలలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేహదారుఢ్యంరపై తాము విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని, దీంతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా శక్తివంతుల య్యారన్నారు. క్రీడల్లో రాణించాలంటే దేహదారుఢ్యం ఎంతో అవసరంఅన్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున గత నెలలో జరిగిన అ ర్హత పోటీల్ల మహ్మద్ ఆజమ్, ఖాదర్ ఖురేషి, సయ్యద్ సమీర్, మహ్మద్ గౌస్ ఖురేషి, సయ్యద్ పుర్ఖాన్‌లు లక్నోలో జరిగే మోడ్రన్ పెం టథ్లాన్ వోవీనమ్ మార్షల్ ఆర్ట్స్ పాల్గొంటారని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు వడ్డెరుల లక్ష్యసాధన కార్యాలయం ప్రారంభం


మాట్లాడుతున్న బొంత శ్రీనివాస్

నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర వడ్డెర్ల లక్ష్యసాధన రాష్ట్ర కార్యాలయం ఈ నెల 6న ప్రారంభం కానుంది. బషీ ర్‌బాగ్‌లోని గుప్తా ఎస్టేట్‌లో ఈ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంత శ్రీనివాస్ తెలి పారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఎంపీ కె. ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ వడ్డెర్ల లక్ష్యసాధన కన్వీనర్ జె. రాములు హాజరవుతున్నట్లు వివరించారు.

'మాలిక్'కు హైరేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్


రికార్డ్‌ను అందజేస్తున్న పల్లె సుమన్

నాంపల్లి: శామీర్‌పేట మాలిక్ స్కూల్‌లో కీర్తి ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన షూ తొడిగే పోటీల్లో ఏకకాలంలో(2 నిమిషాలు) 300 మంది విద్యార్థులు షూ తొడిగినందుకు హైరేంజ్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ అవార్డు వరించింది. హైరేంజ్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ సీఈఓ పల్లె సుమన్ చేతుల మీదుగా మాలిక్ స్కూల్ ప్రిన్సిపల్ మాలిక్‌కు రికార్డ్‌ను అందజేశారు. కీర్తి ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లిమ్మా బిందు, సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ పాల్గొన్నారు.

సందడిగా నుమాయిష్



గన్‌ఫౌండ్రీ: ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహిస్తున్న 78వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) సందర్శకులతో సందడిగా కొనసాగుతోంది. గురువారం పలు ఎమ్యూజ్‌మెంట్, గృహోపకరణ స్టాల్స్, తిను బండారాల స్టాల్స్ వంటివి ప్రారంభం కావడంతో సందర్శకుల సంఖ్య పెరిగింది. దాదాపు 7వేల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. మరో రెండు మూడు రోజుల్లో మరిన్ని స్టాల్స్ అందుబాటులోకి రానున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6
ముషీరాబాద్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
ముషీరాబాద్, రాంనగర్, అడిక్‌మెట్ : 97053 47212
చిక్కడపల్లి: 97053 47215
దోమలగూడ: 97053 47209
కవాడిగూడ: 99496 41644
సుందరయ్య విజ్ఞాన కేంద్రం: 97053 47210
హిమాయత్‌నగర్: 95055 90393, వివేక్‌నగర్: 97053 47214



ఎవరికీ ఇబ్బంది రాకుండా రెయిలింగ్ వేయండి

ఎమ్మెల్యే లక్ష్మణ్

చిక్కడపల్లి: సుందరీకరణలో భాగంగా ఫుట్‌పాత్‌లకు వేసే ఇనుప రెయిలింగ్‌లను ప్రజలకు, షాపుల వారికి ఇబ్బందులు కలుగకుండే ఏర్పాటు చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే లక్ష్మణ్ సంబంధిత అధికారులకు సూచించారు. అశోక్‌నగర్ శ్రీ నల్లపోచమ్మ ఆలయం కమాన్ వద్ద నుంచి అశోక్‌నగర్ బ్రిడ్జి వరకు రోడ్డుకు ఇరువైపులా పాదచారులు నడిచివెళ్లేందుకు వీలుగా ఫుట్‌పాత్‌పై రూ.50 లక్షలతో ఇనుప రెయిలింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను ఎమ్మెల్యే గురువారం గ్రేటర్ టీడీపీ అధ్యక్షుడు ఎంఎన్ శ్రీనివాస్‌రావు, అధికారులు, షాప్ యాజమానులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. షాపు యాజమానులకు, స్థానిక ఇళ్ల వారికి ఇబ్బంది కలగకుండా మధ్యలో 6 ఫీట్లు చొప్పున రెయిలింగ్ వేయకుండా వదిలేయాలని అధికారులకు సూచించారు. టీడీపీ గ్రేటర్ అధ్యక్షుడు ఎంఎన్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రజలకు, షాపుయాజమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో షాపుల యాజమానులు, స్థానికులు చెంచురెడ్డి, పశుపతి, కె.మురళి, ఆనంద్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రవికుమార్, టీడీపీ నాయకులు జయేందర్‌బాబు, అమరం వినోద్, బీజేపీ, నాయకులు ఆకుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న లక్ష్మణ్, ఎంఎన్ శ్రీనివాస్‌రావు తదితరులు

శభాష్ 'యువత'

- బ్లడ్ బ్రిగేడ్ పేరిట రక్తదాన శిబిరాలు
- పాత పేపర్ల రీసైక్లింగ్‌తో నోట్ పుస్తకాలు
- ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు లక్ష పుస్తకాల పంపిణీ లక్ష్యం

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: దేశం నాకేమిచ్చింది అనేదాని కంటే ఈ దేశానికి నేనేమిచ్చాను.. సమాజహితంలో నా భాగస్వామ్యం ఎంత అని ప్రతి ఒక్కరు ఆలోచించినపుడే దేశం అభివృద్ధి వైపు పయనిస్తుంది... మానవవనరుల్లో కీలకమైన యువశక్తి మేలుకుని సామాజిక సేవలో భాగస్వాములైతే ఆ సమాజం సుసంపన్నంగా ఉంటుందనడానికి 'యువత' స్వచ్ఛంద సంస్థ గొప్ప నిదర్శనం.

8 మందితో ప్రారంభం...

2011లో 8 మందితో ప్రారంభమైన ఈ యువతలో ఇపుడు 2 వేల మంది యువకులు ప్రత్యక్షంగా సామాజిక సేవలో భాగస్వాములు కావడం గమనార్హం. ఇందులోని సభ్యులందరూ ఉన్నత చదువులు చదవడంతో పాటు వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగులు. ప్రజల్లో వివిధ అంశాల్లో అవగాహన కల్పించడంతో పాటు వృద్ధాశ్రమాలకు వెళ్లి సేవలందిస్తోంది 'యువత'. క్యాన్సర్‌తో బాధపడే పిల్లలకు ధైర్యాన్ని నూరిపోస్తూ వారికి కావాల్సిన సదుపాయాలు కల్పిస్తోంది. 'బ్లడ్ బ్రిగేడ్' పేరిట రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ.. ఎవరికి రక్తం అవసరం ఉన్నా.. తమ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే చాలు వెంటనే రక్తాన్ని చేరవేస్తోంది. పర్యావరణ పరిరక్షణ కోసంఅవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

పాత పేపర్ల సేకరణ.....

పాత పేపర్లు, పాత నోట్ పుస్తకాలను సేకరించి వాటిని రీసైక్లింగ్ చేసి కొత్తగా తయారుచేసిన నోట్ పుస్తకాలను హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సంవత్సరానికి సరిపడేలా అందించాలనే సంకల్పంతో యువత ముందుకెళ్లోంది. డిసెంబర్ 31 వరకు 35 వేల కిలోల పాత పేపర్‌లు, నోట్ పుస్తకాలను సేకరించి సుమారు లక్ష నోట్ పుస్తకాలను ముద్రించాలనే లక్ష్యం పెట్టుకుంది. ఈ పాత పేపర్‌లను వివిధ స్కూల్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, అపార్ట్‌మెంట్‌లు, కమ్యూనిటీహాల్‌ల నుంచి సేకరిస్తోంది. ఇలాంటి వారిని ప్రతి ఒక్కరు వెన్ను తట్టి ప్రోత్సహించాలని ఆశిద్దాం.



అపార్ట్‌మెంట్‌ల నుంచి పాతపేపర్లు సేకరిస్తున్న యువత సంస్థ



పాత పేపర్లను వ్యాన్‌లో తరలిస్తున్న దృశ్యం (ఫైల్)

సామాజిక బాధ్యతగా...



సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాం. దీన్ని బాధ్యతగా భావిస్తున్నాం. ఎవరి నుంచి డబ్బులు ఆశించకుండా సొంత ఖర్చులతో కలిసికట్టుగా పనిచేస్తున్నాం. పేదలకు సేవ చేయాలనే తలంపుతో రక్తదాన శిబిరాలను కూడా నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు 127 కార్యక్రమాలు చేశాం. 35 వేల కిలోల పాత పేపర్ల సేకరణ లక్ష్యంతో ముందుకుపోతున్నాం.

– శరణ్య గన్నవరపు, యువత సంస్థ డైరెక్టర్

చదువుకుంటూనే...



ఒకవైపు చదువుతూనే మరోవైపు సామాజిక సేవలో భాగస్వాములమవుతున్నాం. మాతో పాటు అందరూ బాగుండాలనే ఆశయంతో పనిచేస్తున్నాం. పేదలకు సేవ చేయాలనే ఆశయాన్ని ప్రతి ఒక్కరిలో కలిపిస్తున్నాం. బ్లడ్ కావాల్సిన వారు 95020 36141 నెంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే రక్తం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

– శ్రీలేఖ, యువత సంస్థ వైస్ డైరెక్టర్

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: టీఎస్‌సీపీడీసీఎల్ 11 కేవీ ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏడీఈ తెలిపారు. సీసీ షరఫ్ ఫీడర్ పరిధిలోని ఫీవర్ ఆస్పత్రి, సీసీ షరఫ్ ఆస్పత్రి, భూమన గల్లీ, కాచిగూడ క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆపేస్తామన్నారు.

కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: డాటా ప్రో సంస్థ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీఎస్టీ కోర్సుతో పాటు కొత్తగా మరో రెండు కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నియోకర్సర్ ప్రాజెక్ట్ మేనేజర్ రానా ప్రతాప్ తెలిపారు. డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ఫీల్డ్ టెక్నీషియన్, కంప్యూటింగ్ పెరిఫెరల్‌పై ఉచిత శిక్షణ ఈనెల మొదటి వారంలో ప్రారంభం అవుతుందన్నారు. పీఎంకేవీవై కింద ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 94948 60022, 94948 67070 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన



ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ కృష్ణానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఎమ్మెల్సీ నిధుల నుంచి ఈ పనుల కోసం రూ. 14.50 లక్షలు కేటాయించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు, అధికారులకు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రేషం మల్లేష్, సిరిగిరి శ్యాం, వార్డుమెంబర్ మురళి, వాహెద్ అలీ, మధు, వెంకట్‌రావు, బస్తీ అధ్యక్షుడు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీ యాక్ట్ సవరణ బిల్లును నిరసిస్తూ నేడు ధర్నాలు



సమావేశంలో మాట్లాడుతున్న రాజిరెడ్డి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం (ఎంవీ యాక్ట్)లో మార్పులు చేస్తూ లోక్‌సభ ఆమోదం పొందిన బిల్లు రాజ్యసభ ఆమోదానికి ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి తెలిపారు. ఈ నెల 5న ఎంవీ యాక్ట్ సవరణ బిల్లును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా నిర్వహిస్తామన్నారు. గురువారం ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ..కార్మికుల స్థితిగతులు, పని పరిస్థితులు, రోడ్డు పరిస్థితులను బాగు చేయకుండా ఎం దుకు కొత్త చట్టాన్ని తెస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు నర్సింహం, అధ్యక్షుడు ఎస్. బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌గౌడ్, ప్రజాసంబంధాల కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి డా.గోపి

వివేక్‌నగర్: ఆధునిక సాహిత్యంలో అగ్రగామిగా, జాతీయ కవిగా, విమర్శకుడిగా, పరిశోధకుడిగా వాసికెక్కిన డాక్టర్ ఎన్.గోపి బహుముఖ ప్రజ్ఞాశాలి అని వక్తలన్నారు. ప్రముఖ సాహితీవేత్త, సినీ కోవిదుడు వీటూరి జయంతి సందర్భంగా రాగరాగిణి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కళా సుబ్బారావు కళావేదికలో డాక్టర్ ఎన్.గోపికి సాహితీ పురస్కార ప్రదానం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పాత్రికేయుడు డా.పొత్తూరి వెంకటేశ్వరరావు రాగరాగిణి విశిష్ట సాహితీ పురస్కారంతో డా.ఎన్.గోపిని సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. గోపి రచించిన 'కాలాన్ని నిద్ర పోనివ్వను' కవితా సంపుటి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందడంతో పాటు కవిత్వ సాహితీ లోకంలో చిరస్థాయిని పొందిందన్నారు. సభకు పత్రికా సంపాదకుడు బైసా దేవదాసు అధ్యక్షత వహించగా సభలో కళా జనార్దన మూర్తి, వి.శైలజ, పురస్కార గ్రహీత డా.గోపి, ఎంవీ రమణ కుమారి, ఎంవీ సుబ్బలక్ష్మి, ఎంవీ ఆనంద్ తదితరులు ప్రసంగించారు. సభకు ముందు గాయని ఎంవీ రమణకుమారి ఆధ్వర్యంలో గాయకులు ఖాసిమ్, శశిరేఖ, గిరిబాబు, హిమజ తదితరులు వీటూరి రచించిన సినీ గీతాలను మధురంగా ఆలపించారు.



ఎన్.గోపిని సత్కరిస్తున్న పొత్తూరి వెంకటేశ్వరరావు

తెలుగును సుసంపన్నం చేసిన 'శతకాలు'

వివేక్‌నగర్: తెలుగు భాషను శతక పద్యాలు సుసంపన్నం చేశాయని, వేమన, సుమతి, దాశరథి, కృష్ణశతకం, కాళహస్తీశ్వర, వేంకటేశ్వర శతకాలు విశిష్టమైనవని రచయిత్రి కె.రాజ్యశ్రీ అన్నారు. సినారె–వంశీ విజ్ఞాన పీఠం–కేతవరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం లలిత కళావేదికలో 'శతక పద్యాలు–పురాణాలతో సమన్వయం' అనే అంశంపై సోదాహరణంగా ప్రసంగించారు. వేమన శతకం లౌకిక దృష్టినీ, ఆధ్యాత్మికతన వైరాగ్యాన్ని సూచిస్తుందన్నారు. ప్రసంగకర్త రాజ్యశ్రీని సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రచయిత్రి డా.కేవీ కృష్ణకుమారి సత్కరించారు.

గుల్షన్‌నగర్‌లో పైపులైన్ పనులు ప్రారంభం

కవాడిగూడ: భోలక్‌పూర్ డివిజన్ గుల్షన్‌నగర్‌లో రూ.9.30 లక్షలతో చేపట్టనున్న సివరేజీ పైపులైన్ పనులకు గురువారం ఎమ్మెల్యే లక్ష్మణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల అవసరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం చంద్రశేఖర్, మేనేజర్ ప్రసాద్ బీజేపీ నాయకులు చంద్రమోహన్, నందగిరి నర్సింహ, డివిజన్ అధ్యక్షుడు మహేష్‌కుమార్, బైరు నాగేందర్, కృష్ణ, నిత్యానంద్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు కార్మికశాఖ అండ

చిక్కడపల్లి: కార్మికుల కష్టాలతో పాటు సంతోషాల్లో కూడా కార్మిక శాఖ అండగా ఉంటుందని నగర ఉప కార్మిక కమిషనర్ ఈ.హన్మంతరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భవ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు తెలంగాణ, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పథకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ వివిధ సంక్షేమ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆమోదించిందన్నారు. గురువారం మొత్తం రూ.34 లక్షలను వివిధ నిర్మాణ రంగాల్లో పని చేస్తున్న కార్మికుల లబ్ధిదారులకు కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి చేతుల మీదుగా చెక్‌లను అందించామన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాస్‌గౌడ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ రాజశేఖర్‌చారి, రజని, జ్యోతి, కిరణ్, శిరీష, వేణుగోపాల్, పవన్ జాషువ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాల ధరించాడని...

పరీక్ష రాసేందుకు విద్యార్థికి అనుమతి నిరాకరణ


విద్యార్థి దవలేశ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని పాఠశాల యాజమాన్యం పరీక్ష రాసేందుకు అనుమతివ్వని ఘటన చిక్కడపల్లిలో జరిగింది. విద్యార్థి తల్లిదండ్రుల కథనం ప్రకారం.. చిక్కడపల్లిలోని సెయింట్ ఆడమ్స్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న దవలేశ్ 10 రోజుల క్రితం అయ్యప్ప మాల వేసుకున్నాడు. అయ్యప్ప దుస్తులతో పాఠశాలకు రావద్దని, ఇది పాఠశాల నిబంధనలకు విరుద్ధమని పాఠశాల యాజమాన్యం స్పష్టం చేసింది. మంగళవారం నుంచి అర్ధ సంవత్సర పరీక్షలు జరుగుతుండగా స్కూల్ యూనిఫాం ఉంటేనే పరీక్షకు రావాలని ఆ విద్యార్థికి చెప్పడంతో మరుసటి రోజు స్కూల్ యూనిఫాంతో పాటు భుజంపై అయ్యప్పస్వాములు ధరించే నల్లటి కండువా వేసుకుని వచ్చాడు. ఇలా కూడా రావద్దని పూర్తిగా స్కూల్ యూనిఫాం, షూ ఉంటేనే పరీక్షకు అనుమతిస్తామని చెప్పారు. గత్యంతరం లేక యూనిఫాంతో పాటు షూ ధరించి పరీక్షలకు వచ్చాడు. ఈ విషయాన్ని దవలేష్ తన తల్లిదండ్రులు రాజేందర్, సరితలకు చెప్పడంతో వారు తమ సోదరుడు ప్రశాంత్ మిత్రుడు శ్రీనాథ్ చారికి జరిగిన విషయాన్ని తెలిపారు. వారు స్కూల్‌కు వెళ్లగా ప్రిన్సిపాల్ లేరు. ఓ టీచర్ వారిని లోనికి అనుమతించకపోవడంతో తీవ్రవాగ్వాదం జరిగింది. చివరకు పరీక్ష రాసేందుకు విద్యార్థిని అనుమతించడంతో వారు వెళ్లిపోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. కాగా, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ విషయంపై విద్యాశాఖ మంత్రిని కలుస్తామని శబరిమలై అయ్యప్ప సేవా సమాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయిని బుచ్చిరెడ్డి అన్నారు. స్కూల్‌పై చర్యలు తీసుకోకపోతే అయ్యప్ప స్వాములంతా కలిసి ఆందోళన చేపడతామన్నారు.

రోటరీనగర్‌లో ఎమ్మెల్యే 'రచ్చబండ'

- గల్లీలన్నీ తిరిగి సమస్యల పరిశీలన
- ప్రజల సమక్షంలోనే సమస్యలకు
- పరిష్కారం చూపించిన లక్ష్మణ్


రోటరీనగర్‌తో రచ్చబండ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

కవాడిగూడ: బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులతో పాటు కార్పొరేటర్ లాస్యనందితతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ గురువారం కవాడిగూడ డివిజన్ రోటరీనగర్‌లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ఆయన రోటరీనగర్ బస్తీలో తిరిగి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన రచ్చబండలో ప్రజలు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపించారు. పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవన నిర్మాణం ఆలస్యం కావడంతో తన నిధుల నుంచి రూ.10 లక్షలతో అంచనాలు పంపించానన్నారు. జాప్యం చేయకుండా నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేలవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలను మహిళలు చెప్పడంతో వాటిని పరిశీలించి, ప్రస్తుతం జనాభాకు అనుగుణంగా కొత్త పైపులైన్ వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

జలమండలి మేనేజర్‌పై ఫిర్యాదు...

''15 రోజులుగా లోప్రెషర్‌తో నల్లాల నుంచి తాగునీరు వస్తోందని బస్తీకి చెందిన 25 మంది మహిళలం జలమండలి కార్యాలయానికి వెళ్లి జలమండలి మేనేజర్‌కు ఫిర్యాదు చేశాం. అయితే, ఆయన 'నీరు వచ్చినపుడే పట్టుకోవాలి. లోప్రెషర్‌తోనే నీరు వస్తుంది' అని దురుసుగా సమాధానం చెప్పారు'' అని రచ్చబండ కార్యక్రమంలో మహిళలు ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటనే ఆ అధికారిని గుర్తుపడతారా? అని అడగడంతో ముందు వరుసలో కూర్చున జలమండలి మేనేజర్ ప్రసాద్‌ను మహిళలు చూపించారు. మహిళలు మీ కార్యాలయానికి ఫిర్యాదు ఇచ్చేందుకు వస్తే అమర్యాదగా మాట్లాడటం ఏమిటని ఎమ్మెల్యే ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ నెలా జీతం తీసుకుంటున్నారు కదా.. ప్రజల ఫిర్యాదులపై బాధ్యతగా వ్యవహరించాలని చురకలు వేశారు. బస్తీ ప్రజలందరూ స్వచ్ఛ భారత్‌లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. హుస్సేన్ సాగర్‌లో కలిసే రసాయన వ్యర్థాలు సమస్య పరిష్కారానికి రూ.21.26 కోట్లతో బడ్జెట్ మంజూరైందని, తర్వలోనే పనులు ప్రారంభమౌతాయన్నారు.

మ్యాన్‌హోళ్లను ఆధునికీకరిస్తాం

కవాడిగూడ: శిథిలావస్థకు చేరుకుని ప్రమాదంగా మారిన డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల కవర్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని దోమలగూడ డీజీఎం చంద్రశేఖర్ తెలిపారు. గుల్షన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు చాంద్‌పాషా ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లో ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ మ్యాన్‌హోళ్లను ఆధునీకరించాలని వినతిపత్రం అందజేయగా వెంటనే మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పనులను అసోసియేషన్ నాయకులతో కలిసి చంద్రశేఖర్ పర్యవేక్షించారు. మ్యాన్‌హోల్ కవర్లను ఆధునీకరించి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీజీఎం అన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

పూర్వ వైభవం కోసం టీడీపీ కసరత్తు

- 2019 ఎన్నికల్లో ముషీరాబాద్‌లో పోటీకి ఏర్పాట్లు
- ఈనెల 18 నుంచి నియోజకవర్గంలో ఎంఎన్ పాదయాత్ర


టీడీపీ గ్రేటర్ అధ్యక్షులు ఎంఎన్ శ్రీనివాసరావు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలోని గోల్కొండ చౌరస్తాలో గల ఎన్‌బీకే ఎస్టేట్‌లో 1982లో పురుడు పోసుకుని ఒక వెలుగు వెలిగిన తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో కొడిగట్టిన దీపంలా తయారైంది. పార్టీ స్థాపించిన తర్వాత వచ్చిన ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేసిన టీడీపీ కొద్ది కాలానికే తన స్థానాన్ని కోల్పోయింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 32 ఏళ్లుగా ముషీరాబాద్‌లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకుండా పొత్తుల్లో జనతాదళ్, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీలకు ఈ నియోజకవర్గాన్ని కేటాయిస్తూ వచ్చింది. దీంతో పార్టీని నమ్ముకున్న అనేకమంది నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల్లోకి వలస వెళ్లారు. అయినప్పటికీ పార్టీ తన ఉనికిని కాపాడుకుంటూ వస్తోంది. ఇదే నియోజకవర్గానికి చెందిన ఎంఎన్ శ్రీనివాసరావు గ్రేటర్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అయితే 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఇతర పార్టీలతో పొత్తుపెట్టుకున్నా ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీకి టీడీపీ మొగ్గుచూపుతోంది. పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి ఎలాగైనా సత్తా చాటాలని ప్రయతిస్తోంది. అందులో భాగంగా ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా జనవరి 18 నుంచి పార్టీ ఆవిర్భదినం మార్చి 29 వరకు ముషీరాబాద్ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్, గ్రేటర్ అధ్యక్షుడు ఎంఎన్ శ్రీనివాసరావు పాదయాత్ర నిర్వహించనున్నట్టు తెలిసింది. దీని ద్వారా మళ్లీ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి పార్టీ నుంచి వెళ్లిన వారిని ఆకర్షించే కార్యక్రమం చేపట్టాలని భావిస్తున్నారు. అయితే ప్రజల సమస్యలను తీసుకుని ఆందోళనలు, ఉద్యమాలు విడిచిపెట్టి ఎన్నికల సమయంలో జెండా పట్టుకుని వస్తే ప్రజలు ఎంతవరకు ఆదరిస్తారో వేచి చూడాలి.

రేపటి నుంచి సుందరకాండ గానసప్తాహం

చిక్కడపల్లి: లోక కల్యాణార్థం వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయ ఆలయంలో ఈ నెల 6 నుంచి 12 వరకు సాయంత్రం 8.30 వరకూ సుందరకాండ కథ గానసప్తాహం ఉంటుందని ఎంఎస్ రామారావు మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ కాశీ విశాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అభినవ సుందరదాసు డాక్టర్ పి.శ్రీనివాస్‌స్వామి సుందరకాండ గానం చేస్తారన్నారు. ఈ నెల 13న పూర్ణాహుతి, సీతారామ కల్యాణంతో ఈ కార్యక్రమం ముగుస్తుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. వివరాలకు 040 27634620.

సన్మానం..



చిక్కడపల్లి: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన రాజారపు ప్రతాప్‌ను టీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ చైర్మన్ ముఠాగోపాల్, యువనేత ముఠా జైసింహ గురువారం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆర్.మోజెస్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా ముచ్చకుర్తి ప్రభాకర్, ఎం.రాకేష్, గుండుజగదీష్, గడ్డమీది శ్రీనివాస్, పి.రాజ్‌మోహన్ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు విఠలాచార్య


జెల్ది విద్యాధరరావును సత్కరిస్తున్న అతిథులు

వివేక్‌నర్: అలనాటి చిత్రాల్లో వినోదంతో పాటు విజ్ఞానం, కథాబలం ఉండేదని, ప్రతి చిత్రం ఒక ఆణిముత్యమని వక్తలన్నారు. జానపద చిత్రాల బ్రహ్మ బి.విఠలాచార్య దర్శకత్వం వహించిన ప్రతిచిత్రం అన్ని రకాల ప్రేక్షకుల ఆదరణ పొందిందని. దివంతగ ఎన్టీఆర్, కాంతారావులతో అనేక జానపద చిత్రాలు నిర్మించిన విఠలాచార్య చిరస్మరణీయుడని అన్నారు. కళానిలయం, శ్రీ త్యాగరాయ గానసభల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కళాదీక్షితులు కళావేదికలో ఎన్టీఆర్, జయలలిత నటించిన 'కదలడు వదలడు' చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి జెల్ది విద్యాధరరావును అతిథులు సత్కరించారు. సభలో పూర్వ డీసీపీ సుంకర సత్యనారాయణ, కళా జనార్దనమూర్తి, వై.మల్లికార్జునమ్, ఎ.సురేందర్ తదితరులు ప్రసంగించారు.





పటాన్‌చెరు:బీరంగూడ గ్రామ పరిధిలో సాయిభగవాన్ కాలనీ వెళ్లేదారిలో నిత్యం డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతోంది. దాంతో ఆ రోడ్డుపై మురుగు గుంతలు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

నత్తనడకన తెల్లాపూర్ రోడ్డు

- ముందుకు సాగని పనులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు, ప్రజలు



మరో వాహనానికి సైడ్ ఇస్తూ రోడ్డు పక్కకి ఒరిగిన లారీ (ఫైల్)

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మండల పరిధిలోని తెల్లాపూర్ నుంచి కొల్లూరుకు వెళ్లే మార్గం ప్రమాదకరంగా మారింది. గతేడాదిగా తెల్లాపూర్ నుంచి కొల్లూరు వరకు రేడియల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. అవి నత్తనడక సాగడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధానంగా కొన్ని కారణాల వల్ల రోడ్డు పనులు నెమ్మదిగా నడుస్తున్నాయి. తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్ వరకు రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. పంట పొలాలను ఆనుకుని రోడ్డు పనులు జరుగుతున్నాయి. కాని భారీ వాహనాలు వచ్చినప్పుడు రెండు వాహనాలు ఒకేసారి పో వాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ కారణంగా కార్లు, భారీ వాహనాలు పంట పొలాల్లో కూరుకుపోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్ని నెలలుగా ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు గ్రామస్తులు మొర పెట్టుకుంటున్న పట్టించుకున్న పాపాన పోవడంలేదు. దీంతో లారీలు టిప్పర్లు ప్రమాదాల బారిన పడుతున్నాయి. గుంతల్లో వాహనాలు ఇరుక్కొని ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ మార్గం నుంచి వెళ్లాలంటేనే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. సదరు రోడ్డు నిర్మించే కాంట్రాక్టర్లు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లోనైనా కనీసం హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం బాధాకరం. మరీ అనుకొని ప్రాణ నష్టం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారో చెప్పాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు నత్తనడకన సాగినా కనీసం హెచ్చరిక బోర్డులైనా ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలంటున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



తాము నిత్యం ఆ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటాం. రాత్రిళ్లు రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

–రమేశ్, రామచంద్రాపురం

త్వరగా పూర్తి చేయాలి



రోడ్డు పనులు త్వరలో పూర్తి చేయడం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది. తాము ఎక్కువగా మార్గం నుంచే ప్రయాణం చేస్తున్నాం. తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్ వరకు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా ఉంది. ఏదైనా భారీ వాహనం వచ్చినప్పుడు దానికి సైడ్ ఇవ్వాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

–పాషా, ఎంఐజీ

న్యూస్ బాక్స్

దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



జిన్నారం(పటాన్‌చెరు): ఈనెల 7నహైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం జిన్నారంమండలంలోని కొడకంచి గ్రామంలో దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలకు ఉద్యోగులు, కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కేటీఆర్‌ను కలిసిన వెంకటేశంగౌడ్



జిన్నారం(పటాన్‌చెరు):టీఆర్ఎస్ జిల్లా యువత అధ్యక్షులు వెంకటేశంగౌడ్ గురువారం రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఎమ్మెల్సీ శంభీర్‌రాజు, వెంకటేశంగౌడ్‌లు కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



పటాన్‌చెరు టౌన్:అమీన్‌పూర్ మండల పరిధిలోని పటేల్‌గూడకి చెందిన టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు జయ నవీన్ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటేశం గౌడ్,శివ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 7వ పేజీలో..

రైతు సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



సర్పంచ్‌కు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

రామచంద్రపురం(పటాన్‌చెరు):దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వి.భూపాల్ రెడ్డిలు అన్నారు. గురువారం హసీల్దార్ కార్యాలయంలో ఉస్మాన్‌నగర్ గ్రామంలో అసైన్డ్ భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. అందులో భాగంగా మండల పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ప్రభుత్వం ఐటీ పార్కును అభివృద్ధి పరుస్తుందని వివరించారు. అందులో భాగంగా అసైన్డ్ భూములను ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి ఎకరానికి రూ.45లక్షలు నష్టపరిహారాన్ని అందిస్తుందని తెలిపారు. గత పాలకులు ప్రభుత్వ అవసరాల కోసం పట్టాభూములను సైతం లాక్కొని నామమాత్ర ధరలను ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల మనిషి అని, దేశంలో ఎక్కడ లేని విధంగా అసైన్డ్ భూముల రైతులకు కూడా పరిహారం ఇస్తున్నారన్నారు. 68మంది రైతుల నుంచి భూములను తీసుకుంటున్నట్లు తెలిపారు. వారికి ప్రభుత్వం రూ.22.50కోట్లు పరిహారం అందజేస్తామన్నారు.

మంత్రి హరీశ్ కార్యక్రమంలో పాల్గొనాలి

ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి
ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తదితరులు

రామచంద్రపురం(పటాన్‌చెరు):భారతినగర్ డివిజన్‌లో రూ.10కోట్లతో చేస్తున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవానికి శనివారం నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిలు అన్నారు. గురువారం ఎల్ఐజీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేర్చామన్నారు. చాలామంది తాగునీటి సమస్యను ప్రధానంగా ప్రస్తావించారని గుర్తుచేశారు. దీనిని మంత్రి హరీశ్‌రావు, ముఖ్యమంత్రి కేసీఆర్‌ల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పటాన్‌చెరువు, రామచంద్రపురంకు కలిపి నీటి సమస్య పరిష్కారం కోసం రూ.120కోట్లు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే రిజర్వాయర్ ట్యాంక్‌లను నిర్మించామని, అందులో ఒకటిరెండు త్వరలో పూర్తికానున్నాయని వారు తెలిపారు. దీంతో శాశ్వత తాగునీటి సమస్య తీరుతుందని వివరించారు. శనివారం సుమారు రూ.10కోట్లతో ఎంఐజీ, ఎల్ఐజీ, అన్నమయ్య ఎన్‌క్లేవ్, మాక్స్‌సొసైటీ , బొంబాయికాలనీ, ఇక్రిశాట్‌పెన్సింగ్ కాలనీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావు, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వస్తున్నట్టు తెలిపారు.

లోకల్ వాయిస్

బస్సులు లేక ఇబ్బందులు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం, బీహెచ్ఈఎల్ మీదుగా ఆర్టీసీ బస్సులు ఎక్కువ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఉదయం, సాయంత్రం వేళల్లో ఉద్యోగులు, విద్యార్థులకు సరిపడా బస్సు సర్వీసులను నడపడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. గతంలో అనేమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి అదనపు బస్సు సర్వీసులను నడపాలి.

–మల్లేశ్, స్థానికుడు



మన పటాన్‌చెరు
సాక్షి హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



ఒక్క క్షణం:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ మిడిల్ క్లాస్‌అబ్బాయి:
ఎస్‌వీ సినీ స్క్వేర్
11.00,2.00,6.00,9.00
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
సంగీత(రామచంద్రాపురం)
హలో:
జ్యోతి 70ఎం.ఎం.
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి :
జ్యోతి(బొల్లారం)
11.00,2.00,6.00,9.00



రెండు వారాలుగా వృథా

పటాన్‌చెరు టౌన్:మండల పరిధిలోని ముత్తంగి రింగ్ రోడ్డు సమీపంలో మంజీరా నీరు వృథాగా పోతోంది. ఓఆర్ఆర్ సమీపంలో పైపులైన్ పగిలి రెండు వారాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు.నగరవాసుల దాహార్తి తీర్చే నీరు రోడ్డు పాలవుతోందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

న్యూస్ బాక్స్

శంభీపూర్ రాజును కలిసిన నవీన్



పటాన్‌చెరు:రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును టీఆర్ఎస్‌వీ అమీన్‌పూర్ మండల అధ్యక్షుడు జాయ నవీన్ గురువారం కలిసి వచ్చారు. ఆయన జన్మదిన సంబరాల్లో నవీన్ పాల్గొన్నారు. నవీన్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుబబుూకాంక్షలు తెలిపారు. నవీన్ మాట్లాడుతూ తమకు రాజు స్ఫూర్తినిచ్చే నాయకుడని తెలిపారు.

అక్రమంగా కుంట పూడ్చివేత

జిన్నారం(పటాన్‌చెరు):జిన్నారం మండలంలోని బొల్లారంగ్రామంలో గల బాలాజీనగర్‌లోని మోత్కూల కుంటను అక్కమార్కులు పూడ్చివేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు గత కొంత కాలంగా కుంటలోని ఓపక్క నుంచి వ్యర్థఘన పదార్థాలను నీటి ట్యాంకర్‌లతో తెచ్చి పారబోస్తున్నారు. గురువారం టీఆర్ఎస్ మండల అధ్యక్షులు హన్మంత్‌రెడ్డి స్థానికంగాఉన్న ప్రజలతో కలిసి ట్యాంకర్‌ను అడ్డుకున్నారు. పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో సంఘటనా స్థలానికి బొల్లారం ఎస్ఐ సాయిరాం చేరుకున్నారు. ట్యాంకర్‌కు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యం రూపొందించిన నూతన ఏడాది క్యాలెండర్‌ను గురువారం సర్పంచ్ రోజారాణి ఆవిష్కరించారు. కరస్పాండెంట్ సుక్రుత్‌కుమార్, ప్రిన్సిపాల్‌తో పాటు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిబాబా దేవాలయంలో..
బొల్లారంలోని సాయిబాబ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి ఆవిష్కరించారు.

అభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే

పటాన్‌చెరు:పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి టీఎస్ఐఐసీ(తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) అధికారులకు సూచించారు. పట్టణంలోని ప్రధాన టీఎస్ఐఐసీ రోడ్ల అభివృద్ధికి సహకరించాలన్నారు. గురువారం ఆయన తన నివాసంలో వారితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పాశమైలారంలోని ఇండస్ట్రియల్ పార్కులోని ఖాళీ స్థలాల్లో ప్రజాఉపయోగానికి వాటిని వాడుకోవాలన్నారు. పట్టణంలోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో తొమ్మిది చెరువులు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ కాలనీ నుంచి థియేటర్ వరకు నిర్మాణంలో ఉన్న రోడ్డుకు డివైడర్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలతో అలంకరణకు సహకరించాలన్నార4.



టీఎస్ఐఐసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ.50 లక్షలు
పటాన్‌చెరు మండలానికి ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.50 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులకు ఆ మొత్తం రుణాలు మంజూరయ్యాయని వివరించారు. అలాగే బీసీ కార్పోరేషన్ కింద రూ.పది లక్షల యూనిట్లు మంజూరయ్యాయన్నారు. గురువారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో లబ్దిదారుడు దుర్గయ్యకు కారు అందించారు. ఇందులో ఎంపీపీ శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే
పటాన్‌చెరు పట్టణంలోని దర్గాను ఎమ్మెల్యే సందర్శించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పనగేశ్‌యాదవ్ కూడ పాల్గొన్నారు.

కృష్ణకుమార్‌కు అభినందనలు
నారాయణ ఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన కృష్ణకుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. గురువారం రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రతినిధులు ఆయనను పటాన్‌చెరులో కలుసుకున్నారు. కృష్ణకుమార్ మాట్లాడుతూ తనకు ప్రిన్సిపాల్‌గా పదోన్నతి వచ్చిందన్నారు. అలాగే తాను రాష్ట్ర ప్రిన్సిపాళ్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు తెలిపారు. పటాన్‌చెరు ప్రభుత్వ కళాశాలలో పని చేసిన కృష్ణకుమార్ ఎంతో గొప్పగా ఎదిగారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'

పటాన్‌చెరు:రానున్న రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగువేయడం ఖాయమని కాంగ్రెస్ నాయకుడు,జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం కొందరు యువత కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. అంతుకుముందు వారు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. బీరంగూడ గుట్ట కమాన్ చౌరస్తాలో నిర్వహించిన సభలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కారణంగానే తెలంగాణ వచ్చిందన్న విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదేనన్నారు. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లలేకపోవడంతోనే కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాలేదన్నారు. మతతత్వ బీజేపీని, ప్రాంతీయ పార్టీలను ప్రజలు దూరం పెడుతున్నారని గుర్తు చేశారు. పటాన్‌చెరులో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. నియోజకవర్గం పరిధిలో ఎంతో మంది కాంగ్రెస్‌లో త్వరలో చేరనున్నారని తెలిపారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని వారికి అందుబాటులో ఉండే నాయకులకు వారి ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. ప్రజా బలం ఉన్న నాయకులకు ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. అధికారం కోసం ప్రజలకు దూరమయ్యే నాయకులను ప్రజలు దూరం చేస్తారని వివరించారు. స్వార్థం కోసం ప్రజలకు దూరం కావడం మంచిది కాదని హితవు పలికారు కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌యాదవ్, ప్రశాంతి ప్రసాద్, స్రవంతి రాజ మల్లేష్‌లున్నారు.



బీరంగూడలో ద్విచక్ర వాహనా ల ర్యాలీ

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం డాక్టర్ కిరణ్‌కుమార్ విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

విద్యార్థినికి ఆర్థిక సహాయం



రామచంద్రపురం(పటాన్‌చెరు):బెల్‌టౌన్‌షిప్ లోని జ్యోతివిద్యాలయలో చదువుతున్న పేద విద్యార్థిని కె.శ్రావ్యకు ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి రూ.22వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం తగదు

రామచంద్రపురం(పటాన్‌చెరు):పారిశుద్ధ్య విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌నగర్ కాలనీలో మార్కెట్‌వద్ద స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా కాలనీ ప్రదేశాల్లో మల విసర్జన చేసే ప్రదేశాలలో రంగవల్లి ముగ్గులు వేశారు. శానిటేషన్ సిబ్బంది ప్రవీణ్, కృష్ణ, శ్యామ్, చంద్రకళ, తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



అంశం :విద్యుత్ సమస్యలు
హరిసింగ్
ఏఈ, పటాన్‌చెరు రూరల్



పటాన్‌చెరు:
ప్రశ్న: అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఎందుకు కలుగుతున్నాయి.?
జవాబు: ఇటీవల కొన్ని చోట్ల లోడ్ ఎక్కువ కావడంతో ఆ సమస్య వస్తోంది. విద్యుత్ సిబ్బంది వాటిని గుర్తించి సమస్యలను పరిషరిస్తున్నారు.
ప్రశ్న:లింగమయ్యకాలనీ, టైలర్స్ కాలనీ, మోడీ హోమ్స్ ప్రాంతంలో విద్యుత్ అంతరాయ సమస్యలు వస్తున్నాయి?
జవాబు: అక్కడ ట్రాన్స్‌ఫార్మర్లలో సమస్యలు రావడంతో అంతరాయం ఏర్పడింది. వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిసున్నాం. విద్యుత్ వినియోగం పెరగడంతో లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్లలో ఆ ప్రాంతంలో సమస్య వచ్చిందని గుర్తించాం.
ప్రశ్న: లోడ్ ఎక్కువ కావడానికి గల కారణాలు ఏమిటీ, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు ఎందుకు వస్తున్నాయి?
జవాబు: అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట పంచాయతీల్లో కొత్తగా కాలనీలు, ఆవాస ప్రాంతాలు పెరుగుతున్నాయి. ఉదయం పూట గీజర్లు ఇతర ఎలక్ట్రానిక్ వాడకం పెరిగినప్పుడు ఆ సమస్య వస్తోందని భావిస్తున్నాం.
ప్రశ్న: కొత్తగా ఎన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నారు.సమస్య పరిష్కారానికి చర్యలు ఏం తీసుకుంటున్నారు?
జవాబు: అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట పంచాయతీల పరిధిలోని కనెక్షన్లకు మూడు వందల యాంప్స్ విద్యుత్ అవసరమని భావించాం. అనుహ్యంగా ఈ ప్రాంతం పరిధిలో విద్యుత్ వాడకం పెరిగింది. ఒక్కోసారి 450 యాంప్స్ వరకు వెళ్తోంది. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశాం. కొత్తగా మరో పది ట్రాన్సఫార్మర్లను ఏర్పాటు చేయనున్నాం.
ప్రశ్న: శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమిటి?
జవాబు: గతంలో పోల్చితే ఇప్పుడు విద్యుత్ సమస్యలు బాగా తగ్గాయి. నాణ్య మైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. అలాగే పటేల్‌గూడలో సబ్‌స్టేషన్ నిర్మాణం కొనసాగుతోంది.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కుత్బుల్లాపూర్: 97053 47192
జగద్గిరిగుట్ట: 95530 22224
సుభాష్‌నగర్: 79893 83158
దుండిగల్: 93908 40390
సూరారం: 98493 50144
గాజులరామారం: 99516 16081
చింతల్: 98666 59286
జీడిమెట్ల: 99085 05819
రంగారెడ్డినగర్: 98666 59286
నిజాంపేట్: 97053 48167



రెండు సంవత్సరాలుగా ఇలా..

సుభాష్‌నగర్: మందుబాబులకు కోర్టు బూచి పట్టుకుంది. కోర్టుకు హాజరు కావాలని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నుంచి సమాచారం వస్తున్నా.. తమ వాహనాలు పోయినా సరే కోర్టుకు వెళ్లేందుకు కొంత మంది మందుబాబులు వెను కంజ వేస్తున్నారు. ఇలా రెండు సంవత్సరాల నుంచి సుమారు 180 ద్విచక్ర వాహనాలు పీఎస్‌లో వృథాగా పడి తుప్పు పడు తున్నాయి. వివరాలు.. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2015 నుంచి 200 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఇందులో డ్రైవింగ్ లైసెన్స్, సరైన ధ్రువ పత్రాలు లేనివి 20 వాహనాలు ఉండగా, మద్యం సేవించి పోలీసులకు చిక్కినవి 180 వాహనాలు. కానీ వీరికి వారం రోజులకు ఒకసారి మెసేజ్ పెట్టినా ఒక్క మందుబాబు కూడా ముందుకు రావడం లేదు. కోర్టుకు వెళితే శిక్ష పడుతుందని, ఇంట్లో పెద్ద వారికి తెలుస్తుందనే భయంతో వారు హాజరు కావడం లేదని పోలీసులు పేర్కొంటున్నారు.

డీసీపీకి లేఖ రాశాం...

పట్టుబడిన వాహనాలు ఎవరూ తీసుకోకపోవడంతో ఆరు నెలల క్రితమే డీసీపీకి లేఖ రాశామని పోలీసులు తెలిపారు. పై నుంచి ఆదేశాలు వచ్చిన తరువాత వాహనాలను తరలిస్తామని లేదా వేలం వేస్తామని పేర్కొన్నారు.



జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్‌లో పేరుకుపోయిన వాహనాలు

క్రికెట్‌లో రాణిస్తున్న అక్కాచెల్లెళ్లు

అండర్‌–16 జట్టుకు చంద్రస్మిత ఎంపిక

కుత్బుల్లాపూర్: ఈ అక్కాచెల్లెళ్లు క్రీడల్లో రాణిస్తున్నారు. బాలురికి ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల పైపులైన్ రోడ్డులో ఉండే గురుప్రసాద్, సత్యవతిల కుమార్తెలు చంద్రస్మిత (13) తొమ్మిదవ తరగతి, హన్సిక (10) 5వ తరగతి చదువుతున్నారు. చిన్నప్పటి నుంచి క్రికెట్‌పై మక్కువ ఉన్న చంద్రస్మిత మొదట వెంకటపతిరాజు క్రికెట్ అకాడమీలో 2011లో చేరింది. నాటి నుంచి ప్రాక్టీస్ మొదలు పెట్టిగా 2017–18 సం.లో ప్రకటించిన అండర్‌–16 హైదరాబాద్ టీమ్‌లో సభ్యురాలిగా ఎంపికైంది. కేరళలో జరిగిన మ్యాచ్‌లలో తనదైన శైలిలో రాణించింది. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో ఆల్‌రౌండర్ ప్రతిభను కనబరుస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం వెన్నెల గడ్డ రావూస్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న చంద్రస్మిత తన సోదరి హన్సికను సైతం ప్రాక్టీస్‌కు తీసుకు వచ్చి కోచ్ నర్సింగ్ రావు (నర్సింగ్) వద్ద మెలకువలు నేర్పిస్తోంది. ఉదయం 5 గంటల నుంచే క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తున్నారు. క్రికెట్‌తో పాటు రన్నింగ్ చేస్తున్న ఈ అక్కాచెల్లెళ్లు ఔరా అనిపిస్తున్నారు.

జిల్లా స్థాయిలో కూడా రాణిస్తున్న వైనం

ఆరేళ్లుగా క్రికెట్టే సర్వస్వం అనుకుంటూ చంద్రస్మిత జిల్లా స్థాయిలో జరిగే ఏ క్రికెట్ టోర్నీలో నైనా పాల్గొంటూ రాణిస్తోంది. గడిచిన నాలుగేళ్లలో ప్రతి సంవత్సరం 300 పైచిలుకు పరుగులు సాధించి అత్యధిక స్కోరర్‌గా రికార్డు తిరగరాస్తోంది. ఇటీవల జరిగిన పలు క్రికెట్ టోర్నమెంట్లలో రాణించగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ శిబిరంలో పాల్గొని అండర్‌–16కు ఎంపికైంది. అంతే కాకుండా సౌత్ ఇండియా చాంపియన్ షిప్ సాధించిన తెలంగాణ జట్టులో సభ్యురాలు కావడం విశేషం. రానున్న రోజుల్లో మరిన్ని మ్యాచ్‌లలో రాణించి జాతీయ జట్టులో స్థానం సాధిస్తానని చంద్రస్మిత ధీమా వ్యక్తం చేస్తోంది.



హన్సిక, చంద్ర స్మిత



గెలుపొందిన బహుమతులతో చంద్రస్మిత

న్యూస్ బాక్స్

టీఎస్ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ప్రసాద్‌గౌడ్



నల్ల ప్రసాద్‌గౌడ్

కుత్బుల్లాపూర్: తెలంగాణ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన నల్ల ప్రసాద్‌గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ప్రసాద్‌కు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లపై త్వరలోనే కార్యాచరణ రూపొందించి ఆందోళన చేపడతామని, స్కూల్ యాజమాన్యాలు కూడా సహకరించాలని పేర్కొన్నారు.

'పొగ' బెడుతున్నారు..!



వ్యర్థాలకు నిప్పు పెట్టిన దృశ్యం

సుభాష్‌నగర్: సూరారం డివిజన్ శ్రీకృష్ణనగర్ చెరువు వద్ద గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు వ్యర్థాలను తగులబెట్టారు. దీంతో ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగలు వ్యాపించాయి. మంటల నుంచి వెలువడుతున్న ఘాటైన వాసనలతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. సుమారు గంటసేపు పెద్ద ఎత్తున పొగలు ఆ పరిసర ప్రాంతాల ప్రజలను ఇబ్బందుల పాల్జేశాయి. అనంతరం తగ్గుముఖం పట్టడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

7న ముత్యాలమ్మ జాతర

సుభాష్‌నగర్: గాజులరామారం గ్రామంలో ఈ నెల 7న (ఆదివారం) ముత్యాలమ్మ దేవి జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ డి.రాజయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఒగ్గుకథ, బోనాల సమర్పణ, సాయంత్రం ఫలహారం బండి ఊరేగింపు, పోతరాజుల విన్యాసం తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఎక్సైజ్ సిబ్బందికి అవార్డులు

కుత్బుల్లాపూర్: గుడుంబాను అరికట్టడంలో సఫలీకృతం అయిన పలువురు అధికారులకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేశారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ ఎస్‌ఐ సంజీవరెడ్డి తో పాటు బాలానగర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ శివలకు అకున్ సబర్వాల్ అవార్డులను అందజేశారు. మేడ్చల్ డివిజన్ దుండిగల్ తండా, సారెగూడెం, గాగిల్లాపూర్ తండా ప్రాంతాల్లో గతంలో గుడుంబా విచ్చల విడిగా తయారు చేస్తు విక్రయించేవారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ గణేశ్‌గౌడ్ నేతృత్వంలో సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో తండావాసులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎస్‌ఐ సంజీవరెడ్డి ఇందుకు ప్రత్యేకంగా టీమ్‌ను తయారు చేసి వారిలో మార్పును తీసుకు వచ్చారు. దీంతో అధికారులు ఎస్‌ఐ సంజీవరెడ్డిని అవార్డుకు ఎంపిక చేశారు.



అకున్ సబర్వాల్ నుంచి అవార్డును అందుకుంటున్న ఎస్‌ఐ సంజీవరెడ్డి

రోగులకు అల్పాహారం పంపిణీ

చింతల్: లార్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గాంధీ ఆస్పత్రి వద్ద రోగులకు అందిస్తున్న అల్పాహారం 21వ రోజుకు చేరింది. గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సూర్యరాజ్, సభ్యుడు శ్యామ్‌కుమార్‌లు హాజరై అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా లార్డ్ వెల్ఫేర్ వ్యవస్థాపకుడు సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ అల్పాహార పంపిణీ వచ్చే నెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రతినెలా నాలుగు రోజుల పాటు అందజేస్తామన్నారు.



గాంధీ ఆస్పత్రి వద్ద అల్పాహారం అందజేస్తున్న దృశ్యం

వైజ్ఞానిక ప్రదర్శన అదుర్స్...

సూరారం: షాపూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జన్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమానికి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయిబాబా ముఖ్య అతిథిగా హాజరై నమూనాలను పరిశీలించారు. మొత్తం 14 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా మల్లంపేట పాఠశాల ప్రథమ స్థానం, భగత్‌సింగ్‌నగర్ పాఠశాల రెండవ స్థానం, షాపూర్‌నగర్ మూడవ స్థానాల్లో నిలిచాయి. విర్కో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వెంకట్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం బాల బుచ్చమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన నమూనాలు

అక్రమ పార్కింగ్‌లతో పరేషాన్

చింతల్: ఐడీపీఎల్–జగద్గిరిగుట్ట ప్రధాన రోడ్డు అక్రమ పార్కింగ్‌లతో కుంచించుకుపోతున్నది. డీసీఎంలు, కార్లు, ఇసుక డంపింగ్‌లకు అడ్డాగా మారడంతో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. అలాగే రంగారెడ్డినగర్ బస్టాప్ వద్ద ఓ వ్యక్తి రోడ్డుపై షెడ్డు ఏర్పాటు చేశాడు. దానిముందు కూడా పలువురు వాహనాలు నిలపడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన రోడ్డును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన ఐలా, జీహెచ్‌ఎంసీ, ఆర్ అండ్ బీ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ పార్కింగ్‌లను, రోడ్డు కబ్జాలను అరికట్టాలని కోరుతున్నారు.



రంగారెడ్డినగర్ బస్టాప్‌లో నిలిపిన వాహనాలు

ఘనంగా ఎమ్మెల్సీ రాజు జన్మదిన వేడుకలు


శంభీపూర్ రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ మైనంపల్లి, ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ సన్న కవిత


మంత్రి కేటీఆర్‌కు బోకే అందజేస్తున్న ఎమ్మెల్సీ రాజు


రాజును శాలువతో సత్కరిస్తున్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్ గౌడ్


ఎమ్మెల్సీకి బొకే అందజేస్తున్న దొంతిరి నర్సింహారెడ్డి


శుభాకాంక్షలు తెలుపుతున్న జెమ్మి దేవేందర్


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శంభీపూర్ రాజు

దుండిగల్: ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శంభీపూర్ గ్రామానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బోకెలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంత్‌రావు, ఎమ్మెల్యే వివేకానంద్, ఎంపీపీ సన్న కవిత, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, విజయ్‌శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు అనంతస్వామి, చింతల లక్ష్మి, కావలి గణేష్, జెమ్మి నాగమణి దేవేందర్, నేతలు సురేష్‌రెడ్డి, మిద్దెల బాల్‌రెడ్డి, పి.వి రాజు, ఎన్.నర్సింగ రావు, శంకర్ చౌహాన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. అంతక ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులను శంభీపూర్ రాజు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

శుభాకాంక్షలు


డీజీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

జగద్గిరిగుట్ట: తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డికి టీఎంజేఏసీ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కమ్మెట భూపాల్ ముఖ్య నాయకులతో డీజీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తెలంగాణ పోలీసులు చేస్తున్న కృషిని కొనియాడారు. మైసన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జోరుగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లు


నియామక పత్రం అందుకుంటున్న విద్యార్థిని

జగద్గిరిగుట్ట: బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లు ఊపందుకున్నాయి. టీసీఎస్, క్యాప్ జెమిని వంటి దిగ్గజ సంస్థలు పెద్ద సంఖ్యలో రిక్రూట్‌మెంట్ చేస్తున్నాయి. టీసీఎస్‌లో 228 మంది విద్యార్థులు, క్యాప్ జెమినిలో 92 మంది ఉద్యోగాలు సంపాదించారు. ఇప్పటి వరకు 43 కార్పొరేట్ సంస్థలు 648 మంది విద్యార్థులను తమ తమ సంస్థల్లో చేర్చుకున్నారు. గరిష్టంగా రూ.14 లక్షలు వార్షికాదాయాన్ని అందజేస్తున్నట్లు నియామక అధికారి తెలిపారు.

మద్యం ఇవ్వలేదని దాడి

కుత్బుల్లాపూర్: మద్యం బాటిల్ ఇవ్వలేదని దుకాణ క్యాషియర్‌పై భౌతిక దాడికి దిగిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సుచిత్ర నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఉజ్వల వైన్స్ దుకాణానికి ఈ నెల 3న శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి మద్యం కోసం కారులో వచ్చాడు. మీ యాజమాని నాకు తెలుసునని అప్పు ఇవ్వాలని కోరాడు. దుకాణంలో ఉన్న క్యాషియర్ సంతోష్ ఇవ్వలేమని చెప్పాడు. అనంతరం కారులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి క్రెడిట్ కార్డులతో మద్యం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తనను దుర్భాషలాడి, భౌతికదాడికి యత్నించినట్లు బాధితుడు సంతోష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

రోగికి పునర్జన్మ ప్రసాదించిన వైద్యులు

మల్లారెడ్డి- నారాయణ ఆస్పత్రి ఘనత


సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ కమల్‌కుమార్

సుభాష్‌నగర్: ప్రాణాలు పోయాయనుకున్న ఓ వ్యక్తికి మల్లారెడ్డి– నారాయణ ఆస్పత్రి వైద్యులు ప్రాణాలు పోసి కొత్త జీవితాన్ని అందించారు. సూరారం మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ కమల్‌కుమార్ చావల్ వివరాలు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన రైతు శ్రీనివాస్‌రెడ్డి డిసెంబర్ 30న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో గుండె నొప్పితో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చాడని, రాగానే డాక్టర్లు సంప్రదించే సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని తెలిపారు. సిబ్బంది వైద్యుల దృష్టికి తీసుకువెళ్లే సమయానికి ఆయనలో కదలిక లేదని, అప్పటికే అతను మృతి చెంది ఉంటాడని నిర్ధారణ వచ్చినట్లు తెలిపారు. అతని ఛాతీపై గట్టిగా ఒత్తడంతో పది నిముషాల తరువాత గుండె కొట్టుకోవడం, ఆయనలో కదలిక వచ్చిందన్నారు. అనంతరం వెంటనే శ్రీనివాస్‌రెడ్డిని ఐసీయూలో ఉంచి డాక్టర్ కీర్తిక, చావల్‌లు యాంజియోగ్రామ్, ప్రైమరీ అంజియోప్లాస్టి చేసి అతని ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్ చేశారని, తన ప్రాణాలు కాపాడిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ కిషోర్‌సింగ్, డాక్టర్లు ప్రకాష్, గురు చైతన్య, రాజ్‌బహదూర్‌గౌడ్ ఉన్నారు.

బస్ డిపో ఏర్పాటు.. సీపీఐతోనే సాధ్యం

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు సీపీఐతోనే సాధ్యమని ఆ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలయ్య అన్నారు. గురువారం మగ్దుమ్‌నగర్‌లో కార్యకర్తల సమావేశం కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో డిపో ఏర్పాటుపై చేసిన వాగ్దానం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. డిపో ఏర్పాటు కేసం సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

వృథాగా పోతున్న గోదావరి జలాలు!


సుభాష్‌నగర్‌కు వెళ్లే రోడ్డులో...

సుభాష్‌నగర్: జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సుభాష్‌నగర్‌కు వెళ్లే దారిలో బీర్ ఫ్యాక్టరీ సమీపంలో ప్రతి నిత్యం రోడ్డు చిత్తడిగా మారుతోంది.. వాటర్ వర్క్స్ అధికారులు టెస్టింగ్ పేరిట విలువైన జలాలను రోజుల తరపడి వదులుగా వృథా చేస్తున్నారు. ఆ దారి గుండా రాకపోకలు సాగించే వాహనదారులు దీంతో ఇబ్బందులకు గురవుకున్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

యువకుడి అదృశ్యం


అరుణ్ కుమార్ (ఫైల్)

జీడిమెట్ల: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. చింతల్ డివిజన్ చంద్రగిరి నగర్‌కు చెందిన నాగభూషణం కుమారుడు అరుణ్ కుమార్ (30) ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నెల 3న రాత్రి 8 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో గురువారం తండ్రి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

‘దళితులపై దాడులను అరికట్టేంత వరకు ఉద్యమిస్తాం ’

చింతల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నాయని టీమాస్ మేడ్చల్ జిల్లా కమిటీ కన్వీనర్ చింతల యాదయ్య ఆరోపించారు. గురువారం టీమాస్ చింతల్ డివిజన్ కమిటీని భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య, మేడ్చల్ కమిటీ సభ్యులు జేమ్స్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దళితులపై బహిరంగ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. తెలంగాణాలో రేషన్ బియ్యం నిలిపి వేయడం దారుణమన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకం పెద్ద స్కామ్ అని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డివిజన్ కమిటీ అధ్యక్షుడు అంజన్న, లింగస్వామి, లక్ష్మి, అశోక్, చంద్రమౌళి, ఏసు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6
రాజేంద్రనగర్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

రాజేంద్రనగర్:	97053 47225
శంషాబాద్:	90103 99901
మణికొండ:	99485 33226
అత్తాపూర్:	90105 33786
శంషాబాద్ రూరల్:	98483 63688
మైలార్‌దేవ్‌పల్లి:	95339 62966



ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ధర్నా

శంషాబాద్: పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటూ సీపీఐ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...దశాబ్దాల కాలంగా నిరుపేదలకు స్థానికంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటూ సీపీఐ డిమాండ్ చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. శంషాబాద్ పరిధిలో ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్‌రూం ఇళ్లు కూడా మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వినతిపత్రాన్ని అధికారులలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అక్తర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

పాఠశాలకు జేడీఏ చేయూత

- ప్రహరీ, అదనపు గదులు, వంటశాల ఏర్పాటు
- ప్రైవేట్‌కు దీటుగా కొనసాగుతున్న పాఠశాల
- పెరిగిన విద్యార్థుల శాతం

రాజేంద్రనగర్: ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రూపురేఖలనే మార్చేసింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలను అభివృద్ధి చేసింది. నాణ్యమైన విద్యను బోధించేందుకుగాను ఇద్దరు ఉపాధ్యాయులను సైతం ఏర్పాటు చేసింది. వీటన్నిటికి పాఠశాల ప్రిన్సిపల్ చొరవతో సాధ్యమయ్యింది. కేవలం రెండేళ్లలోనే పాఠశాల రూపురేఖలతో పాటు, విద్యార్థుల శాతం సైతం పెరిగింది. గండిపేట మండల గంధంగూడలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను నిర్వహిస్తున్నారు. 2009లో ఈ పాఠశాలలో 42 మంది విద్యార్థులు మూడు గదుల్లో విద్యాభ్యాసం కొనసాగించారు. కేవలం ఈ 42 మంది విద్యార్థులకు ఒకే టీచర్ భీమ్‌రెడ్డి బోధించేవారు. స్థానికంగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఎక్కువ శాతం ఈ పాఠశాలలో చేరేవారు. ఇలా ఆయన 2014 వరకు పాఠశాలను స్థానిక దాతల సహాయంతో అభివృద్ధి పరిచారు. 42 మంది విద్యార్థుల నుంచి 190 వరకు తీసుకొచ్చారు. 2015లో మాదాపూర్‌లోని జేడీఏ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఎండీ జోషీ ఆపాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భీమ్‌రెడ్డి పాఠశాల అభివృద్ధి విషయమై ఆయనతో సంవత్సరం పాటు చర్చలు జరిపారు. ఎట్టకేలకు 2016లో సాఫ్ట్‌వేర్ ఎండీ జోషీ పాఠశాలను దత్తత తీసుకున్నారు. మూడు రూమ్‌లుగా ఉన్న పాఠశాలలో అదనపు గదులతో పాటు, వంట శాలను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రహరీతో పాటు మరమ్మతులను చేపట్టారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా గోడలకు రంగులు వేసి వాటిపై చరిత్ర, సైన్స్, భారత దేశ చరిత్ర, సంస్కృతీ సంప్రదాయాలకు సంబంధించిన చిత్రాలను లిఖించారు. ప్రతి తరగతి గదిలో ఆ తరగతికి సంబంధించిన చిత్రపటాలను అందరికి అర్థమయ్యే రీతిలో లిఖించారు. అలాగే ఫర్నీచర్, బుట్లు, బ్యాగులు, విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులను కల్పించారు.



నేడు



నాడు

అదనంగా ఇద్దరు టీచర్లు

జేడీఏ సాఫ్ట్‌వేర్ కంపెనీ విద్యార్థులకు ఐదు కంప్యూటర్లతో పాటు, క్రీడా సామాగ్రిని అందించింది. ఇద్దరు టీచర్లను ఇందు కోసం ఏర్పాటు చేసి వారికి ప్రతి నెల జీతాలు అందిస్తోంది. అంతే కాకుండా మధ్యాహ్న భోజనానికి గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తోంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సాఫ్ట్‌వేర్ సిబ్బంది విద్యార్థులతో కలిసిమెలిసి సంబరాలు చేసుకుంటున్నారు. వీరికి నెల రోజుల క్రితం నగర సందర్శనకు తీసుకువెళ్లారు.

గ్రామ ప్రజల సహకారంతో

పీరంచెరువు సర్పంచ్ మాలతీనాగరాజ్‌తో పాటు గ్రామ ప్రజలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధి కోసం తమవంతు సహాయ సహకారాలు అందించారు. వారు ఇచ్చిన వస్తువులతో ప్రస్తుతం పాఠశాల ప్రైవేటుకు ధీటుగా సాగుతోంది.

అందరి సహకారంతో ఇది సాధ్యం



గ్రామానికి చెందిన దాతలతో పాటు జేడీఏ సాఫ్ట్‌వేర్ సహకారంతో పాఠశాలను అభివృద్ధి పరిచినట్లు ప్రిన్సిపల్ భీమ్‌రెడ్డి తెలిపారు. 2009లో 42 మంది ఉన్న విద్యార్థులు..ప్రస్తుతం 190 మంది దాకా ఉన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల శాతం తగ్గుతున్న తమ పాఠశాలలో విద్యార్థుల శాతం పెరుగుతుందన్నారు. అందరి సహకారంతో ఇది సాధ్యమయిందన్నారు.

–భీమ్‌రెడ్డి, ప్రిన్సిపల్

నూతన సంవత్సర శుభాకాంక్షలు



గ్రేటర్ హైదరాబాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసి సంఘం సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం మరింతగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

–అత్తాపూర్:

షేక్‌పేట్ నాలా వద్ద రూ. 5 భోజనం ఏర్పాటు చేయండి

గోల్కొండ: షేక్‌పేట్ నాలా వద్ద బల్దియావారి రూ. 5 భోజన పథకం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక కార్మి కులు, రోజువారీ కూలీలు కోరుతున్నారు. షేక్‌పేట్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో నగరానికి వలస వచ్చిన వందలాది పేద కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరందరూ చాలీచాలని కూలీలతో జీవనం కొనసాగిస్తున్నారు. రెండు పూటల భోజనం చేయలేని పరిస్థితి ఉందని నాలా బస్టాప్ సమీపంలో రూ. 5ల భోజనం కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే కనీసం ఒక్క పూటనైనా కడుపు నిండా భాగ్యం కలుగుతుందని స్థానిక కూలీలు అంటున్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులను నిర్వహించేందుకు నిధులు కేటాయిస్తు పనులు జరిపిస్తున్నామని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. గురువారం వెంకన్నగుట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం రోడ్డు, పద్మశాలిపురంలోని భూలక్ష్మమ్మ కుంట రోడ్డులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..టీఎన్‌జీవోస్ కాలనీ నుంచి వెంకన్నగుట్టశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు, పద్మశాలిపురంలోని భూలక్ష్మమ్మ కుంటకు 17 లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులను నిర్ణీత కాలంలో నాణ్యత లోపం లేకుండా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, మైపాల్, వెంకట్, శివ, గోపి, శ్రీకాంత్, శ్రీనివాస్, బాల్‌రాజ్, మహేందర్, ప్రతాప్, భూషన్, విజయలక్ష్మి, శరణమ్మ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

లోకల్ వాయిస్

అడ్డాల వద్ద వసతులు కల్పించాలి



దినసరి కూలీల అడ్డాల వద్ద మౌలిక వసతులు కల్పించాలి. ఆరాంఘర్, కాటేదాన్, చింతల్‌మెట్ బుద్వేల్, రాజేంద్రనగర్ ప్రాంతాలలో దినసరి కూలీల అడ్డాలు ఉన్నాయి. ప్రతి రోజు ఈ అడ్డాల వద్దకు వందలాది మంది కార్మికులు వస్తుంటారు. మహిళ కార్మికులతో పాటు పురుష కార్మికుల కోసం మూత్ర శాలలు, ప్లాట్ ఫామ్‌లు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మౌలిక వసతులను కల్పించాలి.

–సుంకర రాంమోహన్, రాజేంద్రనగర్

సిగ్నల్ ఏర్పాటు చేయండి



శివరాంపల్లి ప్రజాభవన్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికంగా జిల్లా పరిషత్ స్కూల్‌తో పాటు నేషనల్ పోలీస్ అకాడామీ పాఠశాల కొనసాగుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఈ ప్రాంతంలో సిగ్నల్ లేదా ట్రాఫిక్ పోలీసును నియమించి సమస్యను పరిష్కరించాలి.

–బండారి శంకర్, శివరాంపల్లి

రాజేంద్రనగర్‌ పోలీస్‌స్టేషన్‌ ఇన్‌స్పెక్టర్‌గా సురేష్‌



అత్తాపూర్‌: రాజేంద్రనగర్‌ పోలీస్‌స్టేషన్‌ ఇన్‌స్పెక్టర్‌ ఉమేందర్‌ బదిలీ అయ్యారు. రెండేళ్లుగా రాజేంద్రనగర్‌ పోలీస్‌స్టేషన్‌ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆయనను గురువారం కమిషనర్‌ బదిలీ చేశారు. ఉమేందర్‌ స్థానంలో సైబరాబాద్‌ కార్యాలయంలో పని చేస్తున్న జి.సురేష్‌ను రాజేంద్రనగర్‌ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్‌ సురేష్‌ మాట్లాడుతూ.. రెండు రోజుల్లో పోస్టింగ్‌ తీసుకుంటానని తెలిపారు. బదిలీ అయిన ఇన్‌స్పెక్టర్‌ ఉమేందర్‌ మాట్లాడుతూ..శాంతిభద్రతల పర్యవేక్షణలో సహాయ సహకారాలు అందించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న సర్పంచ్‌ మాలతీనాగరాజ్‌

రాజేంద్రనగర్‌: గ్రామ సభలో వచ్చిన ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టిసారించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు గ్రామ సర్పంచ్‌ మాలతీనాగరాజ్‌ వెల్లడించారు. గురువారం పీరంచెరువు పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ...ప్రస్తుతం గ్రామంలో మౌలిక వసతులపై దృష్టిసారించినట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామన్నారు. కోట్లాది రూపాయలతో ప్రతి ఇంటికి నీటిని అందించేందుకు నిర్వహిస్తున్న పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. పైపులైన్‌ నిర్మాణం పనులు పూర్తికావచ్చాయని, ఓవర్‌హెడ్‌ ట్యాంకులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామ కార్యదర్శి పుల్లయ్య, ఎంపీటీసీలు గండమ్మ, స్వప్న నవీన్‌, వార్డు సభ్యులు సాయిబాబాగౌడ్‌, మహ్మద్‌ అమీన్‌, అక్బర్‌, నవీన్‌, శ్రీనివాస్‌, నాగరాజ్‌ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మణికొండ: నెక్నాంపూర్‌ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషిచేస్తున్నామని సర్పంచ్‌ గుంటి ఉషేశ్‌కుమార్‌ స్పష్టం చేశారు. గురువారం ఆయన అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా ఆయన గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన పనులను చేపడతామన్నారు. గ్రామంలో పంచాయతీ స్థలాలు, పార్కుల పరిరక్షణకు పెద్ద పీట వేసి పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు పార్కులు, స్థలాలకు ప్రహరీలు, ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేశామన్నారు. . కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

జెడ్పీ చైర్‌పర్సన్‌ సునీతామహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, చిత్రంలో జెడ్పీచైర్‌పర్సన్‌ సునితామహేందర్‌రెడ్డి తదితరులు

మణికొండ: ప్రతి ఒక్కరూ పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకున్నపుడే ఆరోగ్యంగా ఉంటామని రంగారెడ్డి జిల్లా పరిషత్‌ చైర్‌పర్సన్‌ సునీతామహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గండిపేట మండలం నార్సింగిలో ఉన్న అక్షయపాత్ర ఫౌండేషన్‌ ఆధునిక వంటశాల వద్ద ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లతో పాటు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజుల కాలం నుంచి మనం తినే ఆహారంలో పోషకాలు ఉండేవని ఆధునిక పోకడలతో పాటు ఉరుకుల పరుగుల జీవితంలో ఎక్కువ మంది పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తినలేకపోతున్నారని ఆమె వాపోయారు. చదువుకుంటున్న విద్యార్థులకు అన్నిరకాల పోషకాహారాన్ని అందించినపుడే వారు అన్ని రంగాలలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. మనం పోషక విలువలు అధికంగా ఉండే అన్ని రకాల చిరుధాన్యాల వంటకాలకు ప్రాధాన్యం ఇచ్చి కుటుంబాలను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

అల్పాహారం తినకుండా రావటం బాధాకరం: ఎమ్మెల్యే

ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్న విద్యార్థులు ఉదయం సమయంలో అల్పాహారం తీసుకోకుండానే పాఠశాలలకు వస్తున్నారనే విషయం వివిధ సర్వేలలో వెలుగులోకి రావటం ఎంతో బాధాకరమని రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ పేర్కొన్నారు. అలాంటి వారికి అక్షయపాత్ర ఫౌండేషన్‌ పౌష్టికాహారాన్ని అందించటం శుభపరిణామం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తలారి మల్లేశ్‌, జెడ్పీటీసీ ముంగి జైపాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్‌లు మంజులయాదగిరి, ఆర్‌.నర్సింహ, ఎంపీటీసీ సభ్యులు కె.రామకృష్ణారెడ్డి, మహేందర్‌గౌడ్‌, నాయకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి వెంకటేశ్‌యాదవ్‌ పాల్గొన్నారు.

బ్రెయిలీ కృషి మరవలేనిది



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కె.ఎస్‌.దయానంద్‌ తదితరులు

రాజేంద్రనగర్‌: అంధుల కోసం లిపిని ఏర్పాటు చేసి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేసిన బ్రెయిలీ కృషి మరవలేనిదని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్‌ కె.ఎస్‌.దయానంద్‌ వెల్లడించారు. గురువారం రాజేంద్రనగర్‌లో బ్రెయిలీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంధులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్న బ్రెయిలీ పట్టుదలతో ఒక లిపిని కనుగొన్నారన్నారు.ఆ లిపితోనే ఎందరో అంధులు ఉన్నత చదువులు చదివారన్నారు. కార్యక్రమంలో కే. శ్యామ్‌, నారాయణస్వామి, పంబాల రాజు, సత్యం, రాధా, సుశీల, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ ఆవిష్కరణ

రాజేంద్రనగర్‌: తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్‌ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్‌ను ప్రధాన కార్యదర్శి నందిగామ నర్సింహా గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..జనవరి 6,7వ తేదీలలో శిక్షణ తరగతులు జరగనున్నాయన్నారు. నాగార్జున సాగర్‌లో జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమాలకు మాదిగ రిజర్వేషన్‌ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రవికుమార్‌, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేయండి



రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఖానాపూర్‌ దళితులు

మణికొండ: దళితులు సాగుచేసుకుంటున్న భూమిలో వారికి ఇళ్ల పట్టాలను కేటాయించి న్యాయం చేయాలని దళిత వ్యవసాయాధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి. లక్ష్మయ్య అన్నారు. గురువారం గండిపేట మండల తహసీల్దార్‌ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ నర్సింహులుగౌడ్‌కు ఈమేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల పరిధిలోని ఖానాపూర్‌ గ్రామంలో అనాధిగా సర్వేనెంబర్‌ 65లో గ్రామానికి చెందిన దళితులు సాగుచేసుకుని జీవనం చేస్తున్నారన్నారు. వారిని రోడ్డున పడేయకుండా వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చి న్యాయం చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు గ్రామసభలు

మణికొండ: గండిపేట మండల పరిధిలోని మణికొండ, వట్టినాగులపల్లి గ్రామాల సర్పంచ్‌లు కె.నరేందర్‌రెడ్డి, జి.స్వరూపనగేశ్‌యాదవ్‌ల అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభలను నిర్వహిస్తున్నట్టు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెంకటశివయ్య, భాగ్యలక్ష్మిలు తెలిపారు. వట్టినాగులపల్లి గ్రామంలో ఉదయం 10గంటలకు, మణికొండ గ్రామంలో ఉదయం 11గంటలకు సభలు ప్రారంభమవుతాయన్నారు. నిధుల వివరాలను ప్రజలకు తెలియజేయటంతో పాటు, పారిశుధ్యం,నీటి సరఫరా తదితర విషయాలపై చర్చ ఉంటుందన్నారు.

అయ్యప్ప స్వామి మహాపడిపూజ



ఉడ్డెంగడ్డలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పడిని వెలిగిస్తున్న అయ్యప్ప స్వాములు.

–రాజేంద్రనగర్‌:

కళాశాలను మంజూరు చేయండి

ఉపముఖ్యమంత్రిని కోరిన ఎంపీపీ

మణికొండ: గండిపేట మండల పరిధిలో ప్రభుత్వ జూనియర్‌ కళాశాల లేక పేద విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, కళాశాలను వెంటనే మంజూరు చేయాలని మండల పరిషత్‌ అధ్యక్షుడు తలారి మల్లేశ్‌ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కోరారు. గురువారం ఆయన నార్సింగికి వచ్చిన సందర్భంగా ఈమేరకు వినతిపత్రం అందేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రతి సంవత్సరం వేయిమందికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణులు అవుతున్నారన్నారు. వారికి సమీపంలో జూనియర్‌ కళాశాల లేకపోవటంతో సగం మంది అక్కడితోనే విద్యను నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆవిషయాన్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే విద్యాసంవత్సరానికి జూనియర్‌ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మణికొండ ఎంపీటీసీ సభ్యుడు కె.రామకృష్ణారెడ్డి, టీఆర్‌ఎస్‌పార్టీ నాయకుడు పి.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

సనత్‌నగర్, బేగంపేట్:	97053 47194
అమీర్‌పేట్, బల్కంపేట్:	97053 47231
రాంగోపాల్‌పేట్:	97053 47181
బన్సీలాల్‌పేట్, పద్మారావునగర్:	97053 47183
గాంధీ ఆస్పత్రి:	95055 04787



మహిళా డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్



కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో అర్హత పొందిన విద్యార్థినులు

సనత్‌నగర్: బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జెన్‌ప్యాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 194 మంది విద్యార్థినులు పాల్గొనగా 11 మంది అర్హత సాధించారు. సంవత్సరానికి రూ.1.35, 1.8 లక్షల ప్యాకేజీతో ప్రాసెస్ అసోసియేట్ హోదాకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రజనీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలను దక్కించుకోవడం శుభపరిణామం అన్నారు. ప్రస్తుతం కంపెనీలు కోరుకుంటున్న అంశాలపై విద్యార్థులకు మెలకువలు నేర్పిస్తున్నామన్నారు. కాగా జాబ్‌మేళా నిర్వహణకు కృషి చేసిన తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ శ్రీదేవి, మెంటర్లు వాజిద్, చరిష్మాలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్లు ఇన్నా, జ్యోతిలు పాల్గొన్నారు.

పకడ్బందీగా.. ప్రణాళికలతో..

ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ కొరడా

- తొలగింపునకు ట్రాఫిక్ పోలీసులతో కలిసి చర్యలు
- త్వరలో అమలుచేస్తామంటున్న అధికారులు





ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది (ఫైల్)

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపునకు జీహెచ్‌ఎంసీ అధికారులు శ్రీకారం చుట్టారు.పకడ్బందీగా కార్యక్రమం అమలుకు అధికారులు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. పలుచోట్ల ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవడంతో పాదచారులు రోడ్లపై రాకపోకలు సాగిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు అప్రమత్తయ్యారు. దీంతో ఆయా ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్ణయించి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఈ ప్రక్రియను విజయవంతంగా అమలు చేయాలని నిశ్చయించారు. ఏరియాల వారీగా జాబితాలను రూపొందించి అమలు చేయనున్నట్టు సమాచారం. ముందు జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించారు. ఇటీవల పద్మారావునగర్ పార్కు ముందు, మోండా మార్కెట్, రెజిమెంటల్ బజార్, రాణిగంజ్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించారు. మిగతావాటి తొలగింపునకు చర్యలు ముమ్మరం చేస్తున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

అద్దెలకు..

సనత్‌నగర్ నియోజకవర్గంలోని పలు ఫుట్‌పాత్‌లపై డబ్బాలు, తోపుడు బండ్లను పెట్టించి నాయకులు అద్దెలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కొన్ని ప్రాంతాల్లో రోజువారీ ..మరికొన్ని ఏరియాల్లో నెలవారీ వేలాది రూపాయల అద్దెలను వసూలు చేసుకుంటున్నారనేది బహిరంగ రహస్యం అని పలువురు పేర్కొంటున్నారు.

నడవడానికి దారి లేదు..

ఫుట్‌పాత్ ఆక్రమణలతో నడవలేకపోతున్నాం. ముఖ్యంగా ప్రధాన రహదారుల్లో ఆక్రమణలు ప్రజలకు గుదిబండగా మారుతున్నాయి. రోడ్లపై నుంచి రాకపోకలు సాగిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. –శ్రీనివాస్, బోయిగూడ

తొలగింపు తూతూమంత్రం కాకూడదు

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు తూతూమంత్రం కాకూడదు. జీహెచ్‌ఎంసీ అధికారులు కఠినంగా వ్యవహరించాలి. తొలగించిన మూడు నాలుగు రోజులకు మళ్లీ వెలుస్తున్నాయి. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

–రాజేష్, పద్మారావునగర్

ఆక్రమణలను ఉపేక్షించం

ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తాం. పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం. ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే ప్రజలు సమాచారమందించాలి. వెంటనే వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

– రాజేందర్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ

న్యూస్ బాక్స్

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

పద్మారావునగర్: మోండా డివిజన్ సాయిబాబా ఆలయం సమీపంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు రూప, హేమలతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. కనీస సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు దీపాలు, మంచినీరు వంటి సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు నాగేందర్, ఆకుల హరిక్రిష్ణ, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య, అశ్విన్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత



చెక్కులను అందజేసిన మంత్రి తలసాని, కార్పొరేటర్

అమీర్‌పేట: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటోందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.గురువారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఆయన సీఎం రిలీఫ్‌ఫండ్ రూ.2.36 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్యం పొందేందుకు ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నామన్నారు. శేరిలింగంపల్లికి చెందిన దినేష్‌సింగ్ రాజ్‌పురోహిత్‌కు రూ.2 లక్షలు, గాస్‌మండీ నివాసి వెంకటేష్‌కు రూ.36, 500 చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి, నాయకులు గులాబ్‌సింగ్, కరుణాకర్‌రెడ్డి, జోగిందర్‌సింగ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి



మొక్కలు నాటుతున్న ఈఓ అన్నపూర్ణ, సత్సంగ్ ప్రతినిధులు

సనత్‌నగర్: ప్రాణవాయువును అందించే మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన బాధ్యత అందరిపై ఉందని సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ అన్నారు. ప్రతి నెలా మొదటి గురువారం జరిగే 'మన గుడి' కార్యక్రమంలో భాగంగా దేవస్థానం హనుమాన్ కళావేదిక ప్రాంగణంలో ఆమె విష్ణు సహస్రనామ సత్సంగ్ ప్రతినిధులతో కలిసి మామిడి, కొబ్బరి, ఉసిరి మొక్కలు నాటారు. అనంతరం ఈఓ మాట్లాడుతూ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంతో పాటు పరిసరాలను ప్రశాంత వాతావరణంతో పాటు ఆహ్లాదకరంగా మార్చేందుకు మన గుడి కార్యక్రమం ద్వారా ముందుకుసాగుతున్నామన్నారు. కార్యక్రమంలో అర్చకులు రవీంద్రాచార్యులు, గోపాల్ పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

మంత్రి తలసాని శ్రీనివాస్

- బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో ప్రజాభివృద్ధి పనులకు శంకుస్థాపన



పంచశీల కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్:సమస్యలు లేని నియోజకవర్గంగా సనత్‌నగర్‌ను తీర్చిదిద్దడానికి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కె. హేమలతలక్ష్మీపతితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తలసాని మాట్లాడారు. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా సాగుతున్నామని తెలిపారు. త్వరలో చాచానెహ్రునగర్, హమాల్‌బస్తీ, అంబేడ్కర్‌నగర్ మురికివాడల్లో డబుల్ ఇళ్ల పనులు ప్రారంభిస్తామన్నారు. పద్మారావునగర్ సమగ్రాభివృద్ధికి ఓ జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమస్యలపై ప్రజలు స్పందించాలి... ముందుకు రావాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అంతకు ముందుకు మంత్రి బోయిగూడ రైల్వే బ్రిడ్జి వద్ద రూ.64లక్షలతో వేయనున్న బీటీ రోడ్డు పనులను, వెంకటాపురం కాలనీలో రూ.4.5లక్షల ఖర్చుతో మంచినీటి పైపులైన్, సాయిబాబా ఆలయం వద్ద రూ. 24లక్షల వ్యయంతో చేపడుతున్న డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్ శైలజ, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజేందర్, ట్రాన్స్‌కో ఏఈ ఉపేందర్, జలమండలి మేనేజర్ నాగరాజులతో పాటు స్థానిక నాయకులు లక్ష్మీపతి, క్రిష్ణమూర్తి, టి.వెంకటరమణ, సుధాకర్‌రెడ్డి, రాజేందర్, బాల్‌రెడ్డి, వెంకటరమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

‘గాంధీ’లో రూ. కోటితో బెడ్ లిఫ్ట్ ఏర్పాటు


గాంధీ ఆస్పత్రి

గాంధీ ఆస్పత్రి: గాంధీ ఆస్పత్రిలో బెడ్ లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు రూ.కోటి నిధులు మంజూరైనట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన 65 పడకల అత్యాధునిక ఐసీయూకు అనుసంధానంగా ఈ బెడ్ లిఫ్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆస్పత్రిలోని అత్యవసర విభాగానికి, ఐసీయూకు అనుసంధానంగా మెట్లు, ర్యాంపు, చిన్న లిఫ్ట్‌లు ఉన్నాయి. వీటి ద్వారానే ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను తరలిస్తున్నారు. లిఫ్ట్‌లలో స్ట్రెచర్లు పట్టకపోవడం, ర్యాంపు పైనుంచి తీసుకువెళ్లే క్రమంలో ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులతోపాటు సిబ్బంది ఇబ్బందులు గురవుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు అత్యవసర విభాగం నుంచి నేరుగా ఐసీయూకు బెడ్‌లిఫ్ట్ ఏర్పాటు చేయాలని భావించి ప్రతిపాదనలు రూపొందించి అనుమతి కోసం ప్రభుత్వానికి పంపించామని ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసినట్లు ఉత్తర్వులు అందాయని డాక్టర్ శ్రవణ్‌కుమార్ తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రోగి పడుకున్న బెడ్, ఇతర వైద్య పరికరాలతోపాటు సుమారు పదిమంది వైద్యులు, సిబ్బంది కలిసి ఒకేసారి ఈ బెడ్‌లిఫ్ట్‌లో ప్రయాణించవచ్చన్నారు. బెడ్‌లిఫ్ట్ ఏర్పాటు కోసం ఓపీ విభాగంలో ఉన్న లివర్ కేర్ యూనిట్‌ను నూతనంగా ఏర్పాటు చేయనున్న లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్‌కు తరలిస్తామన్నారు. రెండు నెలల్లో బెడ్‌లిఫ్ట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సూపరింటెండెంట్ తెలిపారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

కిలో రూపాయల్లో...

టమాటా	11	గుండుబీన్స్	28
నల్లవంకాయ	15	గింజ చిక్కుడు	38
పొడుగు వంకాయ	23	చిక్కుడు	19
బెండకాయ	31	గోకరకాయ	31
పచ్చిమిర్చి	31	కీరా	11
బజ్జీమిర్చి	25	దోసకాయ	20
క్యాప్సికమ్	44	బీట్‌రూట్	19
పచ్చకాకర	31	ఉల్లిగడ్డ	40
పందిరి బీర	31	ఆలుగడ్డ	16
బీర	19	చామగడ్డ	41
క్యాబేజీ	13	సొరకాయ	15
క్యారెట్	46	పొట్లకాయ	13
దొండ	13	ముల్లంగి	06

ఈ ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయి.

– సనత్‌నగర్

క్యాట్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల సత్తా


క్యాట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ సునంద

అమీర్‌పేట: క్యాట్ (నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్) పరీక్షలో ఎస్‌ఆర్‌నగర్ ఒలంపియాడ్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సునంద గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన క్యాట్ పరీక్షకు ఎస్‌ఆర్‌నగర్‌లోని స్కూలు నుండి ఉజ్వల వేదిక, జాషువా, కీర్తి, మహి, ప్రియేష్ విద్యార్థులు రెండో రౌండ్‌కు ఎన్నికయ్యారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను డీన్ రవిశంకర్, శ్రీనివాస్, ఉదయ్‌లు అభినందించారు.

సెక్యూరిటి గార్డుపై దాడి: కేసు నమోదు



అమీర్‌పేట: కాలకృత్యాలు తీర్చుకునేందుకు వచ్చిన యువకుడిని డబ్బులు అడిగినందుకు ఓ సెక్యూరిటీ గార్డును కొందరు యువకులు తీవ్రంగా కొట్టారు. ఈ సంఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. సబ్ ఇన్‌స్పెక్టర్ సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం భక్తుల వసతి సముదాయాల వద్ద ఉన్న మరుగుదొడ్ల వద్దకు నరేష్‌తో పాటు మరో 10 మంది యువకులు వచ్చారు. నరేష్ కాలకృత్యాలు తీర్చుకుని బయటకు రాగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డు కిషన్‌జా డబ్బులు అడిగాడు. నేను స్థానికుడిని నన్నే డబ్బులు అడుగుతావా అంటూ నరేష్ గార్డును కొట్టాడు.ఇతనితో పాటు యువకులు కూడా మూకుమ్మడిగా దాడి చేయడంతో కిషన్‌జాకు తీవ్ర గాయాలయ్యాయి.ఉదయం విషయాన్ని ఆలయ అధికారులకు తెలిపి వారి సాయంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు నరేష్‌తో పాటు చింటూ, అప్సర్, లోకేష్‌తో పాటు మరి కొందరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

వెంగళరావునగర్: డివిజన్‌లో ఉన్న అని పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కార్పొరేటర్ కిలారి మనోహర్ చెప్పారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. ఇందులో భాగంగా కాలనీ అసోసియేన్ నేతలు ఆయనకు పలు సమస్యలను వివరించారు.

మంత్రి తలసానిని కలిసిన ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు


మంత్రి తలసానితో కార్పొరేటర్, కనకదుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు

అమీర్‌పేట: అమీర్‌పేట కనకదుర్గాదేవి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గురువారం అమీర్‌పేట కార్పొరేటర్ నామన శేషకుమారితో కలిసి ఉదయం మంత్రి నివాసానికి వెళ్లి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి సన్మానించారు.ధర్మకర్తల మండలి సభ్యులు కుమార్,గురువయ్యచారి, రాజు, నర్సింంహగౌడ్, గులాబ్‌సింగ్ రాజ్‌పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

వాహన కాలుష్యాన్ని నియంత్రించాలి

కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

- ‘డీ–కార్బొనైజింగ్’ మిషన్ ప్రారంభం



వాహన కాలుష్యాన్ని తగ్గించే ‘డీ-కార్బొనైజింగ్’ మిషన్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

సనత్‌నగర్: ‘స్వచ్ఛ భారత్’ స్ఫూర్తితో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని సనత్‌నగర్ కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి అన్నారు. వాహన కాలుష్యాన్ని తగ్గించే ‘డీ–కార్బొనైజింగ్’ మిషన్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటికి కనిపించని వాయుకాలుష్యం ఆరోగ్యాన్ని హరిస్తుందన్నారు. వాహన వినియోగం తప్పనిసరి కావడంతో, టెక్నాలజీ ఆధారంగా వాహన కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. కాస్మో ట్రేడ్ విజన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా కార్బన్ 2 గ్రీన్ సహకారంతో డీ–కార్బొనైజింగ్ మిషన్‌ను అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామం అన్నారు. దీని ద్వారా వాహనం నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా ఇంజన్ జీవిత కాలాన్ని పెంచుతుందని ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఈ టెక్నాలజీ ద్వారా వాహనం ఇంజన్‌లో పేరుకుపోయిన కార్బన్‌ను ఎటువంటి కెమికల్స్ వాడకుండా కేవలం హైడ్రోజన్ గ్యాస్ ద్వారా తొలగిస్తుందన్నారు. దీంతో గాలిలోకి విడుదలయ్యే హానికారక పొగ, వాయు కాలుష్యం తగ్గిస్తుందన్నారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6

సికింద్రాబాద్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

సికింద్రాబాద్:	90105 01046
తార్నాక:	94919 41153
చిలకలగూడ:	95055 04787
బౌద్ధనగర్:	95021 26738
లాలాపేట:	97019 22136
ఉస్మానియా యూనివర్సిటీ:	78934 75635
అడ్డగుట్ట:	90594 03922



వ్యాయామ విద్యార్థుల ఆందోళన

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) విద్యార్థులు క్యాంపస్‌లోని వీసీ నివాసం ప్రవేశ ద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. గురువారం ఓయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన వ్యాయామ విద్య డిగ్రీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి క్యాంపస్‌కు చేరుకున్నారు. క్యాంపస్‌లోని పాలనా భవనంలో వీసీ ప్రొ.రాంచంద్రం లేకపోవడంతో నివాసం ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. సకాలంలో తరగతులు, పరీక్షలు జరగడం లేదని, దీంతో ఫలితాల్లో జాప్యం జరిగి ఉద్యోగాలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నిర్ణీత సమయంలో ప్రవేశాలు కల్పించి తరగతుల నిర్వహణ, పరీక్షలు, ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఏబీవీపీ ఓయూ అధ్యక్షుడు శ్రీశైలంగౌడ్ తదితరులు సంఘీభావం తెలిపారు.



ఓయూ వీసీ నివాసం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

గీత దాటితే వాత..

- ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా ఝుళిపిస్తున్న పోలీసులు
- తార్నాకలో రోజుకు వంద కేసులు నమోదు



వాహనదారులకు జరిమానా విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు..

తార్నాక: ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వాహనదారులపై నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. నిబంధనలకు లోబడి వాహనాలు నడపక పోవడం....లైసెన్సు, ఇతర డాక్యుమెంట్లు లేకుండా వాహనాలు నడపటం...నో పార్కింగ్‌లో వాహనాలు నిలపడం.. మైనార్టీలకు వాహనాలు ఇవ్వడం వంటి వాటిపై పోలీసులు దృష్టిసారిస్తున్నారు. నిబంధనలు పాటించకపోతే జరిమానా విధించడంతో పాటు గత ఆగస్టులో నూతనంగా అమలులోకి తెచ్చిన పాయింట్ల విధానాన్ని కూడా అమలు చేస్తున్నారు. ఒక్కో వాహనదారునికి ఏడాదికి 12 పాయింట్లు ఉండగా, ఏడాది లోపు కేటాయించిన పాయింట్లు అయిపోతే వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే జరిమానాతో పాటు కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష కూడా తప్పదంటున్నారు.

జీఓ 26 ప్రకారంగా నిబంధనలు..

వాహనదారులు సురక్షితంగా, సాధ్యమైనంత తొందరగా ఇంటికి చేరుకునేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 2017 ఏప్రిల్ 24న జీఓ 26ను విడుదల చేసింది. ఈ జీవో ప్రకారంగా ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వారికి జరిమానాలతో పాటు పాయింట్ల విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టింది. 12 పాయింట్లు పూర్తి అయితే వారి లైసెన్సు ఏడాది నుంచి మూడేళ్ల వరకు బ్లాక్‌లిస్టులో పెడతారు.

వాహన ఇన్సూరెన్స్ తప్పని సరి...

ఇప్పటి వరకు నగరంలో హెల్మెట్ ధరించని వాహనదారులకు చలాన్లు విధిస్తున్నారు. అయితే ఇప్పుడు ఇన్సూరెన్స్ కూడా తప్పక చేయించాలని, పత్రాలు లేకపోతే అపరాధ రుసుం చెల్లించక తప్పదని తెలుపుతున్నారు. ప్రతి వాహనదారుడు ఆర్‌సీ, లైసెన్సు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ చెకప్ డాక్యుమెంట్లు ఉండాలని సూచిస్తున్నారు.

రోజుకు సుమారు వంద కేసులు

నిత్యం రద్దీగా ఉండే తార్నాక ప్రాంతంలో రోజుకు వంద మంది వాహనదారులపై కేసులు నమోదు అవుతున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు. తనిఖీల్లో పట్టుబడే వాహనాల్లో చాలా వరకు 6 నుంచి 10 వరకు పెండింగు ఈ-చలానాలు ఉంటున్నాయంటున్నారు. హెల్మెట్ లేకుండా, డాక్యుమెంట్లు లేకుండా మైనార్టీలు వాహనాలు నడిపే కేసులు అధికంగా నమోదు అవుతున్నాయన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు...



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలి. అతిక్రమించిన వారికి శిక్ష తప్పదు. వాహనదారులు పెండింగులో ఉన్న ఈ-చలానా బకాయిలు చెల్లించాలి. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడంతో పాటు 40కిలో మీటర్లకు మించకుండా వేగంతో వెళ్లాలి. మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపొద్దు. మద్యం తాగి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం.

–లక్ష్మణ్‌నాయక్, ట్రాఫిక్ ఎస్ఐ, నల్లకుంట

న్యూస్ బాక్స్

8 నుంచి తెలంగాణ మాదిగ జేఏసీ నిరసన దీక్షలు

లాలాపేట: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అంశంపై ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 8, 9, 10 తేదీలలో తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు తెలంగాణ మాదిగ జేఏసీ గౌరవాధ్యక్షుడు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి రవి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, 9న ఆర్డీఓ కార్యాలయాల వద్ద, 10 నియోజకవర్గాలలో ఈ నిరసన దీక్షలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగలు ఈ దీక్షల్లో పాల్గొని కేంద్రానికి వర్గీకరణ ప్రాముఖ్యతను తెలియజేయాలని పిలుపునిచ్చారు. మాదిగ జేఏసీ నేతలు గాదె వెంకట్, వడ్డె ఎల్లన్న, యెర్రవెల్లి కృష్ణ, అంబేద్కర్ తదితరులున్నారు.

ప్రైవేటుకు దీటుగా బోధించాలి

కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి



మాట్లాడుతున్న హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి

లాలాపేట: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి అన్నారు. ఈ మేరకు గురువారం లాలాపేట ప్రభుత్వ పాఠశాల (గడి స్కూల్)లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి పాఠశాల ప్రగతిని వివరించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంఎస్ చైర్పర్సన్ లక్ష్మి, వార్డు కమిటీ సభ్యులు వంజరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రానగర్ ముంపు సమస్యకు పరిష్కారం



నాలా విస్తరణ పనులు సమీక్షిస్తున్న దృశ్యం

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ ఇంద్రానగర్‌లో ప్రతి వర్షాకాలంలో ఎదురవుతున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. గురువారం ఇంద్రానగర్‌లో రూ.1.10 కోట్లతో జరుగుతున్న నాలా విస్తరణ పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేగవంతంగా నాలా నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. పనులు పూర్తయితే మురుగు నీటి పారుదల సాఫీగా సాగి ముంపు సమస్య పునరావృతం కాదన్నారు. మంత్రి కార్యాలయ అధికారి రాయబాగి గోపాలకృష్ణ, టీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జలంధర్‌రెడ్డి, రవీంద్రసాగర్, చిట్టి పాల్గొన్నారు.

'గాంధీ'లో రూ. కోటితో బెడ్ లిఫ్ట్ ఏర్పాటు



గాంధీ ఆస్పత్రి

గాంధీఆస్పత్రి : గాంధీ ఆస్పత్రిలో బెడ్ లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు రూ.కోటి నిధులు మంజూరైనట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన 65 పడకల అత్యాధునిక ఐసీయూకు అనుసంధానంగా ఈ బెడ్ లిఫ్టును ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆస్పత్రిలోని అత్యవసర విభాగానికి, ఐసీయూకు అనుసంధానంగా మెట్లు, ర్యాంపు, చిన్న లిఫ్టులు ఉన్నాయి. వీటి ద్వారానే ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులను తరలిస్తున్నారు. లిఫ్టులో స్ట్రెచర్లు పట్టకపోవడం, ర్యాంపు పైనుంచి తీసుకువెళ్లే క్రమంలో ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులతోపాటు సిబ్బంది ఇబ్బందులు గురవుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు అత్యవసర విభాగం నుంచి నేరుగా ఐసీయూకు బెడ్‌లిఫ్ట్ ఏర్పాటు చేయాలని భావించి ప్రతిపాదనలు రూపొందించి అనుమతి కోసం ప్రభుత్వానికి పంపించామని ప్రభుత్వం రూ. కోటి మంజూరు చేసినట్టు ఉత్తర్వులు అందాయని డాక్టర్ శ్రవణ్‌కుమార్ తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రోగి పడుకున్న బెడ్, ఇతర వైద్యపరికరాలతోపాటు సుమారు పది మంది వైద్యులు, సిబ్బంది కలిసి ఒకేసారి ఈ బెడ్‌లిఫ్ట్‌లో ప్రయాణించవచ్చన్నారు. బెడ్‌లిఫ్ట్ ఏర్పాటు కోసం ఓపీ విభాగంలో ఉన్న లివర్ కేర్ యూనిట్‌ను నూతనంగా ఏర్పాటు చేయనున్న లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్‌కు తరలిస్తామన్నారు. రెండు నెలల్లో బెడ్‌లిఫ్ట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సూపరింటెండెంట్ తెలిపారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పద్మారావుగౌడ్

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి టి.పద్మారావుగౌడ్ గురువారం ఆవిష్కరించారు. సికింద్రాబాద్ గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు గంగాపురం ఆంజనేయులు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దుబ్బాక రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, హన్మంతుగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం

- నేటి నుంచి స్పెషల్ డ్రైవ్
- వీక్లీ మార్కెట్లపై ప్రత్యేక దృష్టి
- డిప్యూటీ కమిషనర్ రవికుమార్

సికింద్రాబాద్: నాసిరకం ప్లాస్టిక్ కవర్ల వాడకంపై సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ అధికారులు ఉక్కుపాదం మోపేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. శుక్రవారం నుంచి విస్తృతంగా దాడులు నిర్వహించి చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ముఖ్యంగా వీక్లీ మార్కెట్లపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యాపార, వాణిజ్య వర్గాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, పలు చర్యలు తీసుకోవడం ద్వారా నాసిరకం ప్లాస్టిక్ వాడకాలను అదుపు చేశామన్నారు. తాజాగా సర్కిల్ పరిధిలో వారాంతపు మార్కెట్ల ద్వారా సికింద్రాబాద్ ప్రాంతంలో లెక్కకు మించి నాసిరకం ప్లాస్టిక్ చేరుతున్నట్లు గుర్తించామన్నారు. సర్కిల్ పరిధిలోని కాలనీలు, బస్తీలు కలుపుకుని మొత్తంగా వందకుపైగా వీక్లీ మార్కెట్లు కొనసాగున్నాయని, వీటిలో క్వింటాళ్ల కొద్ది నాసిరకం ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. మార్కెట్‌లో కూరగాయల విక్రయాలు సాయంత్రం 5 గంటల నుంచి మొదలవుతాయని, వ్యాపారులు 3 గంటలకే నిర్దేశిత ప్రాంతాలకు చేరుకుంటారని ఆ వెంటనే దాడులు నిర్వహిస్తామని చెప్పారు. నాసిరకం ప్లాస్టిక్ కవర్లు వెంట తెచ్చుకునే వ్యాపారులకు జరిమానాలు విధిస్తామన్నారు. ఇదిలా ఉండగా కూరగాయల కొనుగోలుదారులు నాసిరకం ప్లాస్టిక్ కవర్లను స్వీకరించకూడదని కోరారు. జూట్ బ్యాగులు ఇంటి నుంచి తెచ్చుకుని కూరగాయలు కొనుగోలు చేయాలన్నారు.


జీహెచ్ఎంసీ డీసీ రవికుమార్

యువమోర్చా నగర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా శివాజీ

అడ్డగుట్ట: బీజేపీ యువమోర్చా నగర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా అడ్డగుట్టకు చెందిన శివాజీ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రాంచందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం శివాజీ మాట్లాడుతు, పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషిచేస్తానన్నారు. ప్రధాని మోడీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 04ఎస్ఈసీ20– శివాజీ

సన్మానం


నోములను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

చిలకలగూడ: నామాలగుండు కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలయ ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాశరావును గురువారం పలువురు టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు జీవీ కృష్ణ, సాయియాదవ్, అరవింద్, మధు, శోభారాణి, జగదీష్‌గౌడ్, ప్రతాప్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు బెడ్‌షీట్ల వితరణ

చిలకలగూడ: నలభై రోజుల పాటు నియమ నిష్టలతో దీక్ష చేపట్టి శబరిమల కొండకు తరలివెళ్లేందుకు సిద్ధమైన మాలధారులకు బెడ్‌షీట్లను వితరణగా అందించారు నాగులూరి నర్సింహ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు నాగులూరి సాయిబాబా. చిలకలగూడలో గురువారం జరిగిన కార్యక్రమంలో సుమారు 50 మంది స్వాములకు బెడ్‌షీట్లను అందించారు. కార్యక్రమంలో కుప్పా శ్రీనివాసగౌడ్, మారేపల్లి రవి, రవిశంకర్, మహేష్, శ్రీహరి, కృష్ణ, మమ్మీరాజ్, రామచందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

నాగులూరి యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాగులూరి సాయిబాబా గురువారం తన స్వగృహం వద్ద ఆవిష్కరించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి


మొక్కలు నాటుతున్న ఈఓ అన్నపూర్ణ, సత్సంగ్ ప్రతినిధులు

సనత్‌నగర్: ప్రాణవాయువును అందించే మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన బాధ్యత అందరిపై ఉందని సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ అన్నారు. ప్రతి నెలా మొదటి గురువారం జరిగే 'మన గుడి' కార్యక్రమంలో భాగంగా దేవస్థానం హనుమాన్ కళావేదిక ప్రాంగణంలో ఆమె విష్ణు సహస్రనామ సత్సంగ్ ప్రతినిధులతో కలిసి మామిడి, కొబ్బరి, ఉసిరి మొక్కలు నాటారు. అనంతరం ఈఓ మాట్లాడుతూ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంతో పాటు పరిసరాలను ప్రశాంత వాతావరణంతో పాటు ఆహ్లాదకరంగా మార్చేందుకు మనగుడి కార్యక్రమం ద్వారా ముందుకుసాగుతున్నామన్నారు.

మందకృష్ణ మాదిగ అరెస్ట్ దుర్మార్గం


ఓయూలో మాట్లాడుతున్న ఐక్య విద్యార్థి సంఘాల నేతలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను పదే పదే అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఓయూలో ఐక్యవిద్యార్థి సంఘాల నేతలు పేర్కొన్నారు. గురువారం ఓయూ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 24 సంవత్సరాలుగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగ శాంతియుతంగా తన కార్యాలయంలో దీక్ష చేపడితే అరెస్ట్ చేసి జైలుకు తరలించడం దారుణమన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నీరుకార్చే యత్నంలోనే సీఎం కేసీఆర్, మంత్రి కడియం చేస్తున్న కుట్రలో ఇది ఒక భాగమని ఆరోపించారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పిన బీజేపీ.. అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంత వరకు వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టలేదన్నారు. అందుకు నిరసనగా శుక్రవారం బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు పేర్కొన్నారు. మాదిగ విద్యార్థి సంఘంతో పాటు వామపక్ష, దళిత బహుజన, మైనార్టీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అరెస్ట్ అప్రజాస్వామ్యం..

మందకృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యమని ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు చనగాని దయాకర్ పేర్కొన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యమ నేతలను తరుచూ అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఢిల్లీకి అఖిల పక్షాన్ని వెంటనే పంపించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు. మందకృష్ణను వెంటనే విడుదల చేయాలన్నారు.

ఆర్ఎంపీకి ఓయూ డాక్టరేట్


చించెట్టి యాదగిరి

ఉస్మానియా యూనివర్సిటీ: రామాంతపూర్‌లో 14 సంవత్సరాలుగా ఆర్ఎంపీగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చించెట్టి యాదగిరికి ఓయూ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రొ.సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో ఆచార్య రవ్వా శ్రీహరి 'తెలుగు రచనలు–సమగ్ర పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లపూర్ మండలం సింగొట్టం గ్రామానికి చెందిన యాదగిరి గతంలో ఐదు పీజీ కోర్సులు పూర్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగం రాకపోవడంతో ఆర్ఎంపీగా రామంతపూర్‌లో స్థిరపడ్డారు. పీహెచ్‌డీ పూర్తి చేసినా విద్యా దాహం తీరక ఆయన ప్రస్తుతం తెలుగు వర్సిటీలో ఎంఏ సంస్కృతం చదవుతున్నారు. యాదగిరిని పలువురు అభినందించారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా


పంచశీల కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్: సమస్యలు లేని నియోజకవర్గంగా సనత్‌నగర్‌ను తీర్చిదిద్దడానికి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కె. హేమలతలక్ష్మీపతితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తలసాని మాట్లాడారు. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా సాగుతున్నామని తెలిపారు. త్వరలో చాచానెహ్రూనగర్, హమాల్‌బస్తీ, అంబేడ్కర్ నగర్ మురికివాడల్లో డబుల్ ఇళ్ల పనులు ప్రారంభిస్తామన్నారు. పద్మారావునగర్ సమగ్రాభివృద్ధికి ఓ జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమస్యలపై ప్రజలు స్పందించాలి...ముందుకు రావాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అంతకు ముందుకు మంత్రి బోయిగూడ రైల్వే బ్రిడ్జి వద్ద రూ.64లక్షలతో వేయనున్న బీటీ రోడ్డు పనులను, వెంకటాపురం కాలనీలో రూ.4.5లక్షల ఖర్చుతో మంచినీటి పైపులైన్, సాయిబాబా ఆలయం వద్ద రూ. 24లక్షల వ్యయంతో చేపడుతున్న డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్ శైలజ, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజేందర్, ట్రాన్స్‌కో ఏఈ ఉపేందర్, జలమండలి మేనేజర్ నాగరాజులతో పాటు స్థానిక నాయకులు లక్ష్మీపతి, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత



అమీర్‌పేట: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.గురువారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఆయన సీఎం రిలీఫ్‌ఫండ్ రూ.2.36 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్యం పొందేందుకు ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నామన్నారు. శేరిలింగంపల్లికి చెందిన దినేష్‌సింగ్ రాజ్‌పురోహిత్‌కు రూ.2 లక్షలు, గాస్‌మండీ నివాసి వెంకటేష్‌కు రూ.36,500 చెక్కుల రూపంలో అందజేశారు.

సాక్షి
హైదరాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018
6

శేరిలింగంపల్లి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

గచ్చిబౌలి:	97053 47188
రాయదుర్గం:	99511 72608
చందానగర్:	96188 98789
శేరిలింగంపల్లి:	97053 47196
మాదాపూర్:	90100 57528
ఆల్విన్‌కాలనీ:	90102 02317
భాగ్యనగర్‌కాలనీ:	90100 13692





దర్జాగా కబ్జా

భాగ్యనగర్‌కాలనీ: జయానగర్ కాలనీకి చెందిన స్థలాన్ని కొందరు కబ్జా చేసి భవనం నిర్మిస్తున్నారని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెలితే.. జయానగర్ లే అవుట్‌లోని బావి స్థలాన్ని ఖాళీగా వదిలేశారు. తరువాత బావిని పూడ్చి స్థలాన్ని కాలనీ అవసరానికి ఉపయోగించాలని నిర్ణయించారు. అయితే కొందరు ఖాళీ స్థలాన్ని ఫ్లాట్‌లుగా మార్చి విక్రయించడంతో కాలనీవాసులు అధికారులను ఆశ్రయించి ఆ స్థలంలో బోర్డులను ఏర్పాటు చేయించారు. కబ్జాదారులు బరితెగించి జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి నిర్మాణాలు చేపడుతుంటంతో మరోమారు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను నిలిపి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కాలనీవాసులు కోరారు.

జయానగర్ కాలనీకి చెందిన స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

చాకలి చెరువును పట్టించుకోరేంటి..!

- ఓవైపు గుర్రపు డెక్క మరోవైపు చెత్త
- సుందరీకరణకు స్థానికుల డిమాండ్

గుర్రపు డెక్కతో నిండిన చాకలిచెరువు



శేరిలింగంపల్లి: చాకలి చెరువు గుర్రపు డెక్కతో నిండిపోయింది. చెరువు చుట్టుపక్కల ప్రాంతాలు డంపింగ్‌యార్డును తలపిస్తున్నాయి. గుర్రపు డెక్కను తొలగించేందుకు గానీ, చెత్తను తరలించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు కనీసం చర్యలు చేపట్టడం లేదు. డోయన్స్ కాలనీ, గోపీనగర్, బాపూనగర్, నెహ్రూనగర్, ఆదర్శనగర్, సురభికాలనీ, రాజీవ్‌గృహకల్ప, రాజీవ్ స్వగృహ తదితర ప్రాంతాలకు చెందిన డ్రైనేజీ మొత్తం చెరువులో కలుస్తోంది. దుర్వాసన రావడంతో స్థానికులు అవస్థలకు గురవుతున్నారు. పరిసర ప్రాంత ప్రజలు విజృభిస్తున్న దోమలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

చెత్త కుప్పను తలపిస్తున్న చెరువు పరిసరాలు..

చాకలి చెరువు పరిసర ప్రాంతాలు డస్ట్ బిన్‌గా మారాయి. చెరువులో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర వేస్టేజీని వేయడంతో సమస్య మరీ తీవ్రంగా మారుతోంది. చెరువు వెనుక భాగంలో ఇరిగేషన్ అధికారులు ఫెన్సింగ్ వేసి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినా ఇక్కడ భవన నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేస్తున్నారు.

డ్రైనేజీలో కలవకుండా చర్యలు తీసుకోవాలి..



చాకలి చెరువులో డ్రైనేజీ కలవకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి. చెరువులోని గుర్రపు డెక్కను తొలగించి దోమల బారి నుంచి స్థానికులను కాపాడటంతో పాటు చెరువును సుందరీకరించేందుకు నిధులు కేటాయించాలి.

– తాడిబోయిన రామస్వామి యాదవ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్

గుర్రపు డెక్కను తొలగిస్తాం..



చాకలి చెరువులోని గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలను వేగవంతం చేస్తాం. ఇందుకోసం ఉన్నతాధికారుల అనుమతులు తీసుకుంటాం.

– వి.మమత, డిప్యూటీ కమిషనర్

చెరువు వెనుక భాగంలో ఉన్న నెహ్రూనగర్‌లో ఇరిగేషన్ అధికారులు వేసిన వాకింగ్ ట్రాక్‌పై భవన వ్యర్థాలతో పాటు స్థానికులు వేసిన చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు

న్యూస్ బాక్స్

7న చాత్తాద శ్రీవైష్ణవ సంఘం బంధు సమ్మేళనం

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సర్కిల్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్‌కాలనీ తులసినగర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ధనుర్మాస బంధు సమ్మేళనం ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు సంఘం నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామివారికి ఉదయం హోమం, సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఆటలు, పాటల పోటీలు, మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అతిథులకు సన్మాన కార్యక్రమం, వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు శ్రీ వైష్ణవ సంఘం ప్రతినిధులు తెలిపారు.

జన్మదిన వేడుకలు

మియాపూర్, భాగ్యనగర్‌కాలనీ: తెలంగాణ యూత్ వింగ్ ప్రెసిడెంట్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శేరిలింగంపల్లి టీఆర్ఎస్ నాయకులు బాలింగ్ గౌతమ్‌గౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేశ్‌గౌడ్, నిజాం, శివ తదితరులున్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న గౌతమ్ గౌడ్



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వైఎస్సార్ సీపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. ఆయన తన నివాసంలో గురువారం వివేకానందనగర్, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీలకు చెందిన 50 మంది లబ్ధిదారులు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎం.లక్ష్మీబాయి, వీఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, చంద్రారెడ్డి, చంద్రకాంత్, శ్రీకాంత్, అక్తర్, భాస్కర్, వెంకట్‌రావు, కార్తీక్ రావు, కాశీనాథ్, రాజేందర్, భద్రయ్య, వెంకటస్వామి, సాగర్ రాము, శంకర్, క్రాంతి, లక్ష్మీ, అనురాధ, విజయలక్ష్మి, అంజలి పాల్గొన్నారు.

విద్యుత్ లైను పనులు ప్రారంభం

శేరిలింగంపల్లి: డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పాటు త్రీఫేజ్ లైను పనులను గచ్చిబౌలి కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పనుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏఈ రవిచంద్ర, వార్డు సభ్యులు వసంతకుమార్ యాదవ్, అంజమ్మ, నరేష్, నాయకులు వీరేశంగౌడ్, కుశాచారి, యాదయ్య పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్లు సాయిబాబా, నాగేందర్‌యాదవ్

రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు

గచ్చిబౌలి: కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్‌రెడ్డిని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం. రవికుమార్, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగల నరసింహయాదవ్, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంగల రాధాకృష్ణయాదవ్, ఇజ్జత్‌నగర్ బస్తీ వాసులు రంగస్వామి, కేశవులు, బాలు నాయక్, మధనాచారి, రవిసాగర్, దాస్, వెంకటస్వామి తదితరులున్నారు.



రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, నాగేందర్‌యాదవ్



చందానగర్: మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున ఎమ్మెల్యే, కార్పొరేటర్ నవతారెడ్డి

రాయదుర్గం, చందానగర్: మౌలిక వసతుల కల్పనలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. రాయదుర్గంలో రూ.88 లక్షలతో రోడ్ల మరమ్మతు, పైప్‌లైన్ నిర్మాణ పనులు, మసీదు బండలో కళాజ్యోతి రోడ్డు నిర్మాణం, చందానగర్‌లో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, రాగం నాగేందర్‌యాదవ్, బొబ్బా నవతారెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి కేంద్రీకరించామన్నారు. రోడ్ల విస్తరణ, వైట్‌టాపింగ్ రోడ్డు, ఫ్లైఓవర్లు, స్కైవేలు, అండర్‌పాస్‌లు, టన్నెల్, కేబుల్ వంతెన, చెరువుల సుందరీకరణకు కోట్లాది రూపాయలతో పనులను చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో తాగు నీటి ఎద్దడి నివారణకు కొత్తగా 16 రిజర్వాయర్ల నిర్మాణం ప్రారంభించి, నాల్గింటిని అందుబాటులోకి తెచ్చామని, మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామన్నారు. టీఆర్ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, నరేష్, సౌజ న్య, అంజమ్మ, ఇందిర, మీనా, వసంత్‌కుమార్, వెంకటేశ్, రమేశ్‌గౌడ్, సుబ్రహ్మణ్య రాజు, సునీతారెడ్డి, వీరేశంగౌడ్, లింగంగౌడ్, దశరథ్‌గౌడ్, జానికరామారావు, శ్రీనివాసరావు, స్వరూపరెడ్డి సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి తారానగర్ సాయిబాబా దేవాలయం వద్ద పేదలకు మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతి యాదవ్ గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం భిక్షపతియాదవ్ మాట్లాడుతూ..పేదలకు చేయూతనందించేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని కోరారు. నాయకులు రాంచందర్, ఎల్లేష్, లక్ష్మారెడ్డి, కరుణాకర్‌గౌడ్, రామస్వామి, పాండు ముదిరాజ్, రమేశ్, ఆంజనేయులు, రాజు, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నిరసన వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

చందానగర్: దళితులపై దాడులకు నిరసనగా చందానగర్ గాంధీ విగ్రహం వద్ద టీమాస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మహారాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. టీమాస్ జిల్లా నాయకుడు సి.శోభన్ మాట్లాడుతూ..ప్రభుత్వం దాడులను అరికట్టడంలో విఫలమైందని, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీమాస్ నాయకులు సాంబశివ, కె.కృష్ణ, శంకర్, శ్రీనివాస్, దళిత సంఘ నాయకులు నాగరాజు, సంతోష్, హన్మంత్‌రావు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరంచిన సీఐ రాంబాబు

గచ్చిబౌలి: రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓగా ఎం. రాంబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మాదాపూర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఆయనను రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓగా బదిలీపై వచ్చారు. రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓగా ఉన్న గంగాధర్‌ను గచ్చిబౌలి ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేసిన విషయం తెలిసిందే.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



మియాపూర్: జీహెచ్‌ఎంసీ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. జేపీనగర్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఫుట్‌పాత్‌లను గురువారం టౌన్ ప్లానింగ్ అధికారి ఆధ్వర్యంలో తొలగించారు. రోడ్డును ఆక్రమించి ఫుట్‌పాత్‌లు నిర్మించడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు చెప్పారు. రోడ్డు పక్కన ఏలాంటి ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయకూడదని హెచ్చరించారు.

కార్పొరేటర్ పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్

శేరిలింగంపల్లి: డివిజన్ పరిధిలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గురువారం పాదయాత్ర చేశారు. స్థానికులు యూజీడీ, మంజీర సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా దశల వారిగా అభివృద్ధి పనులను చేస్తున్నట్లు వివరించారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏరియా మేనేజర్ సుబ్రమణ్యం, నాయకులు కృష్ణయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, ఖలీల్, సాదిక్, షకీల్, గఫూర్ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు.. డివిజన్ పరిధిలోని బహరన్ సాబ్ దర్గాలో గురువారం జరిగిన గ్యార్వీషరీఫ్ ఉత్సవాల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నాయకులు వీరేశంగౌడ్, కృష్ణయాదవ్ ఉన్నారు.

జన్మదిన వేడుకలు



చిన్నారులకు మిఠాయిలు పంచుతున్న సతీష్ యాదవ్

శేరిలింగంపల్లి: యాదవ హక్కుల పోరాట సమితి నాయకుడు, లియో కిడ్జ్ స్కూల్ డైరెక్టర్ రాగం సతీష్‌యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. హుడా ట్రేడ్ సెంటర్‌లోని లియో కిడ్జ్ స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. స్కూల్ డైరెక్టర్ రాగం సరిత, వైస్ ప్రిన్సిపాల్ కవిత ఉన్నారు.

సన్మానం

శేరిలింగంపల్లి: చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న సైదులు ఇన్స్‌పెక్టర్‌గా పదోన్నతి పొందిన నేపథ్యంలో జన చైతన్య ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించి, అంబేడ్కర్ చిత్ర పటాన్ని అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహ, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సలహాదారులు ముసలయ్య, సత్యనారాయణ ఉన్నారు.

రాయదుర్గం: మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన ఎం. రవిని హోంగార్డులు సన్మానించారు. రాయదుర్గం సర్వేనెంబర్ 83లోని మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్–2లో ఇన్‌స్పెక్టర్ రవిని హోంగార్డుల అసోసియేషన్ సైబరాబాద్ అధ్యక్షులు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో హోంగార్డులు ఆయనకు శాలువాకప్పి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అసోసియేషన్ సభ్యులు గోపాల్ గురువయ్య, సురేష్‌కుమార్, మీరా పాల్గొన్నారు.





సాక్షి ఉప్పల్

హైదరాబాద్

శుక్రవారం | జనవరి | 5 | 2018

6



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఉప్పల్:	97053 48172	నాచారం:	97054 44097
ఏఎస్‌రావునగర్:	99511 36595	కుషాయిగూడ:	98482 67088
కాప్రా:	99487 88266	మల్లాపూర్:	90100 15503
బోడుప్పల్:	97053 47203	హబ్సిగూడ:	9849460939
రామంతాపూర్:	90102 00203	మేడిపల్లి:	90100 15963

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

కుషాయిగూడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య సూచించారు. గురువారం టీఆర్ఎస్ మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కార్యకర్తల సమావేశం వార్డు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, బోదాస్ రవి, రఘు, రతన్ సూర్యప్రకాశ్, భాగ్యమ్మ, కృష్ణవేణి, అలివేలు, భారతి, శోభా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

కల్వర్టు నిర్మాణం కలేనా?

- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని నాచారం కల్వర్టు పనులు
- ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం శూన్యం
- ముచ్చటగా మూడుసార్లు టెండర్లు

మల్లాపూర్: చిన్న వర్షం వచ్చి నాచారం పటేల్ కుంట చెరువులో నీటి మట్టం పెరిగితే చాలు లోతట్టు ప్రాంతవాసులు జాగారం చేయాల్సిందే. చిన్నపాటి వర్షం కురిసినా దిగువ ప్రాంతాలనైన ఇందిరానగర్, రాఘవేంద్ర నగర్, శ్రీరామ్‌నగర్, ఎర్రకుంట కాలనీ, వీరారెడ్డినగర్, కార్తికేయనగర్ కాలనీలోని ఇళ్లలోకి చేరి సర్వస్వం కోల్పోవాల్సి వస్తోంది. గత 10 ఏళ్లుగా ఈ సమస్య నాచారం వాసులను పట్టి పీడిస్తోంది. ప్రణాళికాబద్ధం లేని ఆర్‌అండ్‌బీ, జీహెచ్ఎంసీ అధికారుల పనితీరుతో సమస్య పరిష్కారం కాలేకపోతుంది. ఇంజనీరింగ్ అధికారులు సరైన ప్రణాళిక పాటించని కారణంగా ఇప్పటికీ కల్వర్టు ఎత్తు పెంచలేదు.

చిన్నపాటి వర్షం కురిస్తే అంతే..

నాచారం కల్వర్టు నిర్మించకుంటే వచ్చే వర్షాకాలనీకై నా నాచారం వాసులకు తిప్పలు తప్పటం లేదు. చిన్నపాటి వర్షం పడితే చాలు నాలుగు నుంచి ఐదు అడుగుల వరకు వర్షం చేరి ప్రధాన రహదారి జలమయమై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. దీనితో హబ్సిగూడ నుంచి ఈసీఐఎల్ వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు.



నాలా కల్వర్టు వద్ద జలమయమైన నాచారం ప్రధాన రహదారి (ఫైల్)

అక్కడి నుంచి ఇలా వర్షపు నీరు చేరుతుంది..

మల్కాజ్‌గిరి చెరువు, సఫిల్‌గూడ చెరువు, బండ చెరువు, తార్నాక, లాలాపేట్, మౌలాలి పారిశ్రామిక వాడ నుంచి నాచారం పటేల్ కుంట చెరువులోకి వచ్చి చేరుతుంది, భారీగా వరద నీరు ఒక్కసారిగా చేరడంలో నీరు అంతా దిగువ ప్రాంతాలైన రాఘవేంద్రనగర్, ఇందిరానగర్, ఎగువ ప్రాంతాలైనా అంబేద్కర్‌నగర్, శ్రీరాంనగర్ కాలనీలోకి చేరుతుంది.

ఎన్నో వినతులు..

నాచారం కల్వర్టు ఎత్తు పెంచాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ డిప్యూటీ కమిషనర్ నుంచి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌కు ఎన్నో సార్లు వినతి పత్రాలను అందజేశారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో పలుమార్లు కల్వర్టుపై కార్పొరేటర్ తమ గళాన్ని వినిపించింది.



ధర్నా చేస్తున్న కార్పొరేటర్ శాంతి (ఫైల్)

ధర్నాతో దిగివచ్చిన అధికారులు..

నాచారం లోతట్టు ప్రాంతాలు జలమయమవ్వడంతో 2016లో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ వరదనీటి వద్ద ధర్నాకు దిగారు. అర్ధరాత్రి 12 గంటలకు దీంతో నగర మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, చీఫ్ ఇంజనీరు సురేష్, అర్‌అండ్‌బీ చీఫ్ రవీందర్‌లు నాచారం కల్వర్టు పనులకు లైన్ క్లియర్ చేశారు.

మూడుసార్లు టెండర్లు..

నాచారం కల్వర్టు నూతనంగా నిర్మించేందుకు ఇప్పటివరకు ఆర్‌అండ్‌బీ, జీహెచ్ఎంసీ అధికారులు మూడుసార్లు టెండర్లను పిలిచారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయింది. అయినప్పటికీ కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో నిధులు అలానే ఉండి మూడు టెండర్లు వృథా అయిపోయాయి. మళ్లీ త్వరలో టెండర్‌ను పిలిచే అవకాశం ఉంది.

కల్వర్టు ఎత్తు పెంచే వరకు పోరాటం..



నాచారం నాలా కల్వర్టు ఎత్తు పెంచే వరకు పోరాటం ఆగదు. కౌన్సిల్‌లో, మంత్రులకు, కమిషనర్‌కు ఎన్నో విన్నతులు చేశాం. ఏడాదిన్నర నుంచి నాచారం డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. ప్రధాన సమస్యలు కల్వర్టు, దోమల బెడదను తీరుస్తాం. నాచారం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తాం. – శాంతి సాయిజెన్ శేఖర్, కార్పొరేటర్, నాచారం

న్యూస్ బాక్స్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడిపల్లి: ప్రతాప్ సింగారం విద్యుత్ ఉపకేంద్రం మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతాప్‌సింగారం, కాచివాణిసింగారం, ముత్వెల్లిగూడ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండని ఫీర్జాదిగూడ ఏఈ రాజన్న గురువారం పేర్కొన్నారు. ఉపకేంద్రంలో ఫీడర్ల మరమ్మతులు నిర్వహిస్తున్న దృష్ట్యా ఈ అంతరాయం ఉంటుందన్నారు. డొమాస్టిక్, అగ్రికల్చర్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

విద్యా సంస్థల్లో సమస్యల పరిష్కారానికి కృషి



బోడుప్పల్: విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ కాకతీయ టెక్నో స్కూల్‌లో జరిగిన మేడిపల్లి, ఘట్‌కేసర్ మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని, వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, సభ్యులు సాయిబాబు, అంజన్‌రెడ్డి, నాగరాజు, పీఎల్ఎన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, రవీందర్‌రావు గంగరాజు, జైపాల్‌రెడ్డి, పల్లవి పాల్గొన్నారు.

శుభాకాంక్షలు

మల్లాపూర్: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను టీఆర్‌ఎస్‌కేవీ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శంకర్, లాల్ రమావత్, గిరి కిషోర్ పాల్గొన్నారు.

గ్రామీణ, గిరిజన మహిళా పూజారులను ఆదుకోవాలి



సమావేశంలో పాల్గొన్న మహిళా పూజారులు

రామంతాపూర్: గ్రామ దేవతలు ఆవహించే గిరిజన మహిళా పూజారులను ప్రభుత్వం ఆదుకొని బ్రాహ్మణ పూజారులతో సమానంగా సౌకర్యాలు కల్పించాలని జేఎంబీ గిరిజన సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, కార్యదర్శి శీలం హరిత డిమాండ్ చేశారు. గురువారం రామంతాపూర్ కామాక్షిపురంలో గిరిజన తెగకు చెందిన పురుష పూజారులు, మహిళా పూజారుల మండల స్థాయి సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో హిందూ సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగు కాకుండా కృషి చేస్తున్న గ్రామీణ, గిరిజన పూజారులకు ప్రభుత్వం గుర్తింపు పత్రాలను ఇచ్చి, నెలకు రూ.6 వేల జీవనభృతి అందిస్తూ దూప దీప నైవేద్యాలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో మహిళా పూజారులు రాధిక, లక్ష్మి, వెన్నెల, పూజా, రేణుకా, రంగమ్మ, దేవమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

ప్రతి రోజు రూ. 30 నుంచి 40 లక్షలు వసూలు చేయాలి

ఏఎస్‌రావునగర్: సర్కిల్ పరిధిలోని టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ప్రతి రోజు 30 ప్రాపర్టీస్‌ను సందర్శించి రూ. 30 నుంచి 40 లక్షలు వసూలు చేయాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ యాదగిరిరావు ఆదేశించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో రెవెన్యూ, పారిశుద్ధ్య విభాగం ఉద్యోగులు సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆస్తిపన్ను వసూలు కోసం టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లతో పాటు ఆయా ఏరియాలకు సంబంధించిన ఎస్ఎఫ్ఎ, జవాన్లతో కలిపి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సమావేశంలో యాదగిరిరావు మాట్లాడుతూ.. బాకాయిదారులు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి రోజు మార్చి 31వ తేదీలాగే భావిస్తూ పన్నుల వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో వాల్యువేషన్ అధికారులు సురేందర్‌గౌడ్, రవీందర్, సహాయ వైద్య, ఆరోగ్య అధికారిణి డాక్టర్ మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీ యాదగిరిరావు

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

మల్లాపూర్: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం నాచారానికి చెందిన ఆరుగురికి ఎమ్మెల్యే ప్రభాకర్, తహసీల్దార్ రమేష్‌కుమార్‌లు అందజేశారు. నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోతగాని గోపాల్‌గౌడ్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ. అన్వర్, హన్మంత్, బిరిధర్, చంద్రమౌళి, రాజిరెడ్డి, క్రాంతి పాల్గొన్నారు.



వీధి దీపాలను ప్రారంభించిన కార్పొరేటర్



హబ్సిగూడ: డివిజన్ పరిధిలోని లక్ష్మీకాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్ల ఆటోమెటిక్ సిస్టంను కార్పొరేటర్ భేతి స్వప్నారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..డివిజన్‌లోని అన్ని కాలనీల్లో వీధి లైట్లకు త్వరలో ఆటోమెటిక్ సిస్టంను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, ఈఈ దామోదర్‌రెడ్డి, ఏఈ వేణు, టీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శివ, ప్రదీప్‌రెడ్డి, మురళి, విఠల్ పాల్గొన్నారు.

మసీహాకు ఘనస్వాగతం



మసీహాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గ్రేస్ విమలమ్మ

కుషాయిగూడ: నెల్లూరు జిల్లా, కృష్ణపట్నంలో జరిగిన అంతర్జాతీయ రెగట్టా క్రీడా పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి గురువారం తిరిగి వచ్చిన మసీహాకు ఉప్పల్ నియోజకవర్గ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మసీహా గత నెలలో జరిగిన అంతర్జాతీయ రెగట్టా పోటీల్లో టీంరీస్ తరపున ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆమె సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గ్రేస్ విమలమ్మతో పాటుగా సిబ్బంది మసీహా, పీఈటీలను ఘనంగా సత్కరించి అభినందించారు.

ప్లాట్ వివాదంలో నలుగురిపై కేసు నమోదు

బోడుప్పల్: ఒకే ప్లాట్‌ను ఒక వ్యక్తికి అగ్రిమెంట్, మరో వ్యక్తికి జీపీఏ, అలాగే మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తితోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదు అయిన సంఘటన గురువారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..పీర్జాదిగూడ పుర పాలక సంఘం పరిధిలోని శంకర్‌నగర్ కాలనీలో నివసించే బండి జంగయ్య కుమారుడు యాదగిరిగౌడ్(54)కు స్థానికంగా సర్వే నంబరు 72,73,74, 74 పార్టులో, 56/అ లో 285 గజాల స్థలం ఉంది. యాదగిరి గౌడ్ 2016 సంవత్సరంలో స్థానికంగా ఉండే ఎస్. నాగరాజు(51)కు అగ్రిమెంట్ చేశాడు. నాగరాజు మరలా కోట్ల శంకర్ అనే వ్యక్తికి విక్రయించాడు. తొలుత అగ్రిమెంట్ చేసిన యాదగిరి గౌడ్ ఉప్పల్ భరత్‌నగర్‌కు చెందిన దేవిలాల్ జితేందర్ శర్మకు జీపీఏ ఇచ్చాడు. అదే ప్లాట్‌ను మరలా అరుణ్ శర్మకు రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ విషయం తెలుసుకున్న కోట్ల శంకర్ మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు విచారణలో ఒకే ప్లాట్‌ను ఒక వ్యక్తికి అగ్రిమెంట్, మరో వ్యక్తికి జీపీఏ, మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలింది. దీంతో ప్లాట్ యజమాని బండి యాదగిరి, క్రయ విక్రయాలు చేసిన నాగరాజు, దేవిలాల్ జితేందర్ శర్మ, అరుణ్‌శర్మపై కేసు నమోదు అయ్యింది. నాగరాజును గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా బండి యాదగిరి, జితేందర్‌శర్మ, అరుణ్‌శర్మ ప్రస్తుతం పరారీలో ఉన్నారు.

ఆర్‌ఎంపీకి ఓయూ డాక్టరేట్



చించెట్టి యాదగిరి

ఉస్మానియా యూనివర్సిటీ: రామాంతపూర్‌లో 14 సంవత్సరాలుగా ఆర్‌ఎంపీగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న చించెట్టి యాదగిరికి ఓయూ పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రొ.సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో ఆచార్య రవ్వా శ్రీహరి 'తెలుగు రచనలు–సమగ్ర పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభిం చింది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లపూర్ మం డలం సింగొట్టం గ్రామానికి చెందిన యాదగిరి గతంలో ఐదు పీజీ కోర్సులు పూర్తి చేశారు. ప్రభుత్వ ఉద్యో గం రాకపోవడంతో ఆర్‌ఎంపీగా రామంతపూర్‌లో స్థిరపడ్డారు. పీహెచ్‌డీ పూర్తి చేసినా విద్యాదాహం తీరక ఆయన ప్రస్తుతం తెలుగు వర్సిటీలో ఎం ఏ సంస్కృతం చదవుతున్నారు. యాదగిరిని పలువురు అభినందించారు.

డివిజన్‌లో స్వచ్ఛతకు ప్రాధాన్యం



మాట్లాడుతున్న కార్పొరేటర్ జ్యోత్స్న

రామంతాపూర్: డివిజన్ పరిధిలో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కార్పొరేటర్ గంధం జ్యోత్స్న అన్నారు. గురువారం వార్డు కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్ డీసీ డాక్టర్ యాదగిరిరావు, ఏఎంహెచ్‌ఓ ఉమాగౌరి, వార్డు మెంబర్లతో స్వచ్ఛతపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..డివిజన్ పరిధిలో పాత భూగర్భ డ్రైనేజీ పైపులైన్లతో తరచూ మ్యాన్‌హోల్‌లు, మురుగు పొంగి పొర్లుతున్నాయని, పదేళ్ల క్రితం జనాభాకు అనుగుణంగా నిర్మించిన ఈ భూగర్భ డ్రైనేజీలను ఆధునీకరణ చేసే వరకు సమస్య ఇలాగే ఉంటుందన్నారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చొరవ తీసుకొని రామంతాపూర్‌లో భూగర్భ డ్రైనేజీల ఆధునీకరణకు సహకరించాలని ఆమె డీసీని కోరారు. ఉప్పల్ డీసీ డాక్టర్ యాదగిరిరావు మాట్లాడుతూ.. సర్కిల్‌లో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు, ఎవరైనా స్వచ్ఛతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు. టీఆర్‌ఎస్ నేత గంధం నాగేశ్వర్‌రావు, వార్డు మెంబర్లు విజయ, జానకి తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు



ఆందోళన చేస్తున్న స్థానికులు

రామంతాపూర్: రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్ యాదయ్య హోటల్ చౌరస్తా వివేక్‌నగర్‌లో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను పెట్టవద్దంటూ టీఆర్‌ఎస్ నేతలు గురువారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓ వైపు అనుమతులు లేకుండా నిర్మించిన మూడంతస్తుల భవనంపై సెల్‌టవర్‌ను ఏర్పాటు చేయడానికి యజమాని చర్యలు తీసుకుంటున్నారని ఈ విషయం జీహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం అందించినా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. సెల్ టవర్ ఏర్పాటుచేస్తే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి జీహెచ్‌ఎంసీ ఉప్పల్ సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వార్డు మెంబర్ జానకితో పాటు టీఆర్‌ఎస్ నేతలు సుధాకర్‌రెడ్డి, స్వప్న పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం స్థల పరిశీలన



పరిశీలిస్తున్న కార్పొరేటర్, టౌన్‌ప్లానింగ్ అధికారులు

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ హెచ్‌పీ గ్యాస్ ఎదురుగా నిర్మించనున్న ఇండోర్ స్టేడియం స్థలాన్ని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ నిధుల నుంచి డివిజన్‌లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మేయర్ సుముఖత తెలిపినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా టైన్ ప్లానింగ్ సేకరించిన అంశాలను జీహెచ్‌ఎంసీ అధికారులకు నివేదించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మైఖేల్, టీపీఎస్ యమున, టీఆర్‌ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, రఘు, కృష్ణవేణి, అలివేలు పాల్గొన్నారు.

ముగ్గురికి జైలు, జరిమానా

ఉప్పల్: గత నెల 31వ తేదీన మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన వారిలో ముగ్గురికి జైలు శిక్షతో పాటు జరిమానాను 6వ స్పెషల్ ఎంఎం కోర్టు తీర్పును ఇచ్చినట్లు ట్రాఫిక్ సీఐ జంగయ్య తెలిపారు. ఈ.శంకర్ (43)కు ఒక రోజు జైలు, రూ.2000 జరిమానా, ఎం.మహిపాల్ (28)కు ఒకరోజు జైలు, రూ.2000 జరిమానా, బీ.శ్రీనివాస్ (48)కు రెండు రోజుల జైలు, రూ.3000లు జరిమానాను విధించినట్లు పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 52 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీటిలో 9 కార్లు, 42 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

47వ రోజుకు చేరిన సంగీత దీక్షలు



బోడుప్పల్: అత్తమామలు, భర్త నుంచి న్యాయం చేయాలని కోరుతూ 47 రోజులుగా దీక్షలు చేపట్టిన సంగీతకు గురువారం రాత్రి బీజేపీ రాష్ట్ర నాయకులు నానావత్ బిక్కు నాయక్, మహిళా మండలి నాయకురాళ్లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగీతకు న్యాయం జరిగే వరకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఆశ్రిత మహిళా మండలి అధ్యక్షురాలు సుజాత, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నన్నపనేని సృజన, బీజేపీ మహిళా ప్రధాన కార్యదర్శి కె.వి జయలక్ష్మి, రాధిక, సంధ్యారాణి, సువర్ణలు ఉన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అంజి



అంజికి నియామకపత్రం అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నెహ్రూనగర్‌కు చెందిన కల్వాల్ అంజి నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి, చైర్మన్ ఇంద్రయ్య, గ్యార కిరణ్‌లు అంజికి నియామకపత్రం అందజేశారు. పదవీ రావడానికి సహకరించిన కటార్ల భాస్కర్‌కు అంజి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి, పత్తి కుమార్, రాజేష్, శ్రీశైలం, నరేష్, లాలూనాయక్ ఉన్నారు.

అభినందనలు



మల్లేష్ ముదిరాజ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య

ఉప్పల్: మహాత్మ జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డును ఇటీవల ఢిల్లీలో అందుకున్న చిలుకానగర్‌కు చెందిన డీఎస్‌ఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ ముదిరాజ్‌ను బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య గురువారం ఆయనను అభినందించారు. అదే విధంగా ఈ నెల 21న మల్లేష్ ముదిరాజ్ అభినందన సభకు రావాలని ఆయనను కోరారు. ఆయనను కలిసిన వారిలో డీఎస్‌ఎస్ నాయకులు వెంకటేశ్వర్, పీజీ.సుదర్శన్, కృష్ణ, పద్మారావు ఉన్నారు.

ఇద్దరు వ్యక్తుల రిమాండ్

బోడుప్పల్: తమది కాని స్థలంలోకి ప్రవేశించి సదరు స్థల యజమానిని రాకుండా అడ్డుకుంటున్న వ్యక్తులను గురువారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం..బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని చెంగిచర్లలో సర్వే నంబరు 51లో కృష్ణారెడ్డికి స్థలం ఉంది. సదరు స్థలంలోకి కొంత మంది అక్రమంగా చొరబడి స్థల యజమానిని రాకుండా అడ్డుకుంటున్నారు. దీంతో కృష్ణారెడ్డి మేడిపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు సంతోష్, అతని భార్య పావని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో 10 మందిపై కేసు నమోదు కాగా వారు ప్రస్తుతం పరారీలో ఉన్నారు.





దోమల నివారణకు స్ప్రే

అశోక్‌నగర్ మర్రిగూడలో దోమలను నివారించేందుకు ఎంటమాలజీ సిబ్బంది దోమల స్ప్రేను పిచికారీ చేశారు. కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎంటమాలజీ సూపర్ వైజర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

– మెరుగు విష్ణు (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

రామలింగేశ్వర స్వామి సన్నిధిలో...



మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి సన్నిధిలో మల్లాపూర్‌కు చెందిన అయ్యప్ప స్వాములు గూడూరు శైలేష్‌రెడ్డి, సీతాల విజయ్, జగదీష్‌రెడ్డి, రవీందర్, వీరేష్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

– గూడూరు శైలేష్‌రెడ్డి (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



మల్లాపూర్ న్యూభవానీ నగర్ కాలనీలోని రోడ్డు మధ్యలో మ్యాన్‌హోల్ పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. దీంతో రాత్రి వేళలో అటువైపు వెళ్లేవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. జీహెచ్‌ఎంసీ అధికారులు మరమ్మతులు చేపట్టి మూతను ఏర్పాటు చేయాలి.

– అనిల్ జైన్ (మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

లూయీ బ్రెయిలీ జయంతి



కమలానగర్‌లోని ఎంవీ భవన్‌లో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లూయీ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. నాయకులు సత్యం, కె.వెంకట్, రంగారెడ్డి, నాగలక్ష్మి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

(ఎఎస్‌రావునగర్ వాట్సప్ గ్రూప్)

క్యాలెండర్ ఆవిష్కరణ



ఉప్పల్ పూసల సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పులి శ్రీనివాస్, వెంకటేశం, గుంటుపల్లి శ్రీనివాస్, భిక్షపతి, వీరేశం తదితరులు పాల్గొన్నారు. *(ఉప్పల్ వాట్సప్ గ్రూప్)*

కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు



వెంకటాద్రి టౌన్‌షిప్‌లోని గ్రీన్‌ఫీల్డ్స్ స్కూల్ విద్యార్థులు పఠాన్ చెరువులో జరిగిన ఓపెన్ ఆల్ స్టైల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ట్రోఫీని గెలుపొందినట్లు కరాటే మాస్టర్ నంద ప్రసాద్ యాదవ్ వెల్లడించారు. పోటీల్లో హర్షితారెడ్డి గోల్డ్ మెడల్, ట్రోఫీ అందుకోగా.. నవ్యశ్రీ మెడల్, అభిజిత్‌రెడ్డి సిల్వర్ మెడల్, తేజస్విని బ్రాస్ మెడల్ గెలుపొందగా, వారిని పాఠశాల నిర్వాహకులు పీవీఎల్‌ఎన్‌రెడ్డి గురువారం అభినందించారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

సాయిబాబా ఆలయంలో అన్నదానం



మల్లాపూర్ గ్రీన్‌హిల్స్ కాలనీలో సాయిదత్త మందిరంలో గురువారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్, నెమలి రవి, వీరస్వామియాదవ్, గోవర్ధన్ రెడ్డి, ఎస్.వీరస్వామి, ప్రభాకర్‌రెడ్డి, అనిల్ జైన్, శ్రీనివాస్, పీఆర్.నాగరాజు, శ్రావణ్, అనిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

స్వైర విహారం చేస్తున్న పందులు



బ్రహ్మపురి కాలనీలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. స్థానిక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీవాసులు రోగాలబారిన పడే అవకాశం ఉంది. మున్సిపల్ సిబ్బంది స్వైరవిహారం చేస్తున్న పందులను పట్టుకెళ్లాలి.

– భేతాల మల్లేష్ (మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

డెంగీని అరికడదాం

ప్రజల ఆరోగ్యానికి దోమలు ప్రధాన శత్రువు, దోమల నియంత్రణ మన అందరి బాధ్యత, దోమలను లార్వా దశలోనే చంపేయాలి. వారానికి ఒక్కరోజు ఫ్రైడేను డ్రైడేగా తప్పక పాటించాలి. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వకుండా జాగ్రత్త పడాలి. దోమల నియంత్రణలో అందరూ భాగస్వాములు అవుదాం అంటూ పోస్టర్‌ను ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్నారు.

శుభాకాంక్షలు

చర్లపల్లి మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులంతా గురువారం గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందర్‌గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు తూళ్ల వీరేందర్‌గౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాం. వెంకట్‌రెడ్డి, వెంకటస్వామి, నర్సింగరావు, నాదం, నరసింహ, రమేశ్ ఉన్నారు.

– రాంచందర్‌గౌడ్ (చర్లపల్లి డివిజన్ వాట్సప్ గ్రూప్)

కృతజ్ఞతలు

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీకి చెందిన రఘునాథ్‌రెడ్డిని ఏరియా కమిటీ సభ్యుడిగా నియమించిన కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారిలో టీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్, రఘు, రాజు పెరిక, శ్రీవాణి తదితరులు ఉన్నారు.

– రాజు పెరిక (మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ వాట్సప్ గ్రూప్)

కలెక్టర్ ఎంవీరెడ్డి శుభాకాంక్షలు



మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డిని కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి కలిశారు. డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నాయకులు పజ్జూరి మణిపాల్‌రెడ్డి ఉన్నారు. *(ఎఎస్‌రావునగర్ వాట్సప్ గ్రూప్)*

శబరిమలకు స్వాములు



చెంగిచర్లకు చెందిన అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు బయలుదేరారు. వారిలో శేఖర్‌గుప్తా, రవి, దుర్గాప్రసాద్, కుమార్, రాజు తదితరులున్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

శుభాకాంక్షలు



మల్లాపూర్‌కు చెందిన కాప్రా సర్కిల్ మున్సిపల్ కార్మిక విభాగం అధ్యక్షుడు జి.కుర్మన్న సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)